ప్రతిపక్షం

www.prathipaksham.in

శనివారం 31.01.2026 | Published From Hyderabad | సంపుటి: 18 సంచిక: 311 పేజీలు:12 | ₹5

@prathipaksham | prathipaksham tv telugu



ముంబైపై గుజరాత్ తొలి విజయం 12



ప్రాజెక్టుకు అనుమతే ఇవ్వలేదంటూ కేంద్ర జల్ శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ తమకు లేఖ రాస్తే, పథకం ప్రకారమే పోలవరం- నల్లమలసాగర్‌కు తామ సహకరిస్తున్నామని మాజీ మంత్రి హరీష్ రావు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని మంత్రి ఉత్తమ్ మండిపడ్డారు. నదీ జలాల్లో రాష్ట్ర ప్రయోజనాలను పూర్తిగా పరిరక్షించేలా శుక్రవారం నాటి సమావేశంలో రాష్ట్ర అధికారుల వాదనలు ఉన్నాయని స్పష్టం చేశారు.

చుక్క నీటిని వదులుకోం!

సీడబ్ల్యూసీ భేటీలో 'పోలవరం- నల్లమలసాగర్'ను వ్యతిరేకించాం

- ఈ ప్రాజెక్టుకు అనుమతే ఇవ్వలేదంటూ కేంద్ర జల్ శక్తి మంత్రి లేఖ
- అయినా తాము సహకరిస్తున్నామని హరీష్ మాట్లాడుతున్నారు
- నీటిపారుదల రంగాన్ని నాశనం చేసిన వారే విమర్శించడం విడ్డూరం
- రాయలసీమను రత్నాలసీమ చేస్తామని చెప్పిందే కేసీఆర్
- ఇప్పుడు తాము కుమ్మక్కు అయినట్లుగా మాట్లాడుతున్నారు
- ప్రాజెక్టులను పూర్తి చేయలేదు.. ఒక్క ఎకరాకు నీరివ్వలేదు
- కట్టిన ఒక్కగానొక్క ప్రాజెక్టు కూలిపోయింది
- రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

ప్రతిపక్షం స్టేట్‌బ్యూరో

హైదరాబాద్, జనవరి 30: కృష్ణాగోదావరి నదుల జలాల్లో ఒక్క చుక్క నీటిని కూడా వదులుకునేందుకు తాము సిద్ధంగా లేమని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. సీడబ్ల్యూసీ భేటీలో పోలవరం, నల్లమలసాగర్ ప్రాజెక్టును వ్యతిరేకించామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. నల్లమల సాగర్ ప్రాజెక్టు ఎజెండాలో ఇంక్లూడ్ చేసేందుకు ఒప్పుకోబోమని, అంతర్రాష్ట్ర ప్రాజెక్టులపై మాత్రం తాము చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని, వీటిని ఎజెండాలో పెట్టాలని కేంద్రానికి ఏపీ ప్రతినిధుల ముందే మన రాష్ట్ర అధికారులు చెప్పారని

...:: మిగతా 2లో

కేసీఆర్‌కు మరోసారి సిట్ నోటీసులు

మాజీ ముఖ్యమంత్రి విజ్ఞప్తి తిరస్కరణ



- న్యాయనిపుణులతో సిట్‌అధికారుల సమావేశం
- హైదరాబాద్‌లోనే విచారించాలని నిర్ణయం

ప్రతిపక్షం స్టేట్‌బ్యూరో

హైదరాబాద్, జనవరి 30: ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సిట్ అధికారులు శుక్రవారం మరోసారి ఆయనకు నోటీసులు ఇచ్చారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కాకుండా హైదరాబాద్‌లోనే కేసీఆర్‌ను విచారించాలని నిర్ణయించారు. మున్సిపల్ ఎన్నికలు అభ్యర్థులను ఖరారు చేసే పనిలో బిజీగా ఉన్నానని కేసీఆర్‌లేఖ రాయడంతో శుక్రవారం విచారణను వాయిదా వేసిన అధికారులు నందినగర్‌లోని నివాసంలో శుక్రవారం నోటీసులను అంటించి వెళ్లారు. ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు నందినగర్‌నివాసంలో విచారణకు అందుబాటులో ఉండాలని తెలిపారు. కాగా, గురువారం సిట్ అధికారులు కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చిన సంగతి తెలిసిందే. నందినగర్‌లోని కేసీఆర్ నివాసానికి సిట్ అధికారులు వెళ్లి నోటీసులు అందజేశారు. శుక్రవారం మధ్యాహ్నం 3:00 గంటలకు విచారణకు అందుబాటులో ఉండాలని నోటీసులో స్పష్టం చేశారు. ఈ నోటీసులపై స్పందించిన కేసీఆర్.. శుక్రవారం విచారణకు హాజరు కాలేనని సిట్ అధికారులకు గురువారం లేఖ రాశారు. మున్సిపల్ ఎన్నికల కారణంగా విచారణను వాయిదా వేయాలని కోరారు. మరో రోజు విచారణకు పిలిస్తే తప్పకుండా హాజరవుతానని, విచారణ కోసం వేరే తేదీ నిర్ణయించాలని సిట్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. కేసీఆర్‌ను ఎక్కడ విచారించాలనే దానిపై సిట్ అధికారులు ఈ రోజు సమావేశం నిర్వహించి, న్యాయ నిపుణులతో చర్చించారు. ఈ నేపథ్యంలోనే కేసీఆర్‌ను ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కాకుండా హైదరాబాద్‌లోనే విచారించాలని నిర్ణయించారు.

రంగంలోకి కేంద్ర జలశక్తి శాఖ


- జల వివాదంపై సీడబ్ల్యూసీ కీలక సమావేశం
- ఇరు రాష్ట్రాల మధ్య నీటి నిర్వహణ అంశాలపై చర్చ
- తదుపరి చర్చల కోసం అజెండా అందజేయండి: సీడబ్ల్యూసీ చైర్మన్

...:: 2లో

ఢిల్లీ కేంద్రంగా రాష్ట్రానికి జల ద్రోహం

- నల్లమల సాగర్ పేరుతో 200 టీఎంసీల నీటి దోపిడీకి కుట్ర
- జల ద్రోహంలో కత్తి చంద్రబాబుది, పొడిచేది రేవంత్ రెడ్డి
- ఢిల్లీ సమావేశాన్ని తక్షణం బహిష్కరించాలి
- మాజీ మంత్రి హరీశ్ రావు ఫైర్

...:: 2లో



దానం 'అనర్హత'పై స్పీకర్‌విచారణ



- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హాజరు
- ఎన్నికల దృష్ట్యా హాజరుకాలేను: ఏలేటి
- ఫిబ్రవరి 18కు సమయమిచ్చిన సభాపతి


...:: 2లో



అజిత్ పవార్ స్థానంపై ఎన్‌సీపీ కసరత్తు

అజిత్ పవార్ విమాన ప్రమాదంలో మరణించడంతో ఆయన చేతిలోని పదవుల విషయమై నేషనల్ కాంగ్రెస్ పార్టీ నేతలు ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్‌ను ఆయన నివాసమైన 'వర్ష' బంగ్లాలో శుక్రవారంనాడు కలుసుకున్నారు.

11



మోదీ సర్కార్‌పై ఖర్గే ఫైర్

ఎంజీనరేగా'ను చంపేశారు. ఇప్పుడు ఆర్‌టీఐ వంతు వచ్చిందా?' అంటూ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మోదీ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఆర్థిక సర్వే నివేదికలో ఆర్‌టీఐ చట్టాన్ని పునఃపరిశీలించాలని సూచించిన నేపథ్యంలో ఆయన ఎక్స్ వేదికగా ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.

11



సరిహద్దుల్లో పాక్ డ్రోన్లు..

జమ్మూకశ్మీర్‌లోని కేరన్ సెక్టార్ జోధా మకాన్-బీరందోరి ప్రాంతంలోని నియంత్రణ రేఖ వెంబడి శుక్రవారం 15 డ్రోన్లు సంచరించినట్టు గుర్తించారు. ఆర్మీ బలగాలు వెంటనే స్పందించినట్టు అధికారులు తెలిపారు.

11



జయరామ్‌ను విచారించిన సిట్..!

శబరిమల ఆలయంలో బంగారం తాపడాల అదృశ్యం కేసులో ప్రముఖ నటుడు జయరామ్ ను సిట్ విచారించినట్లు తెలుస్తోంది. చెన్నైలోని ఆయన నివాసంలో ఈ విచారణ జరిగినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి.

11



త్వరలో విద్యార్థులకు ఉచితంగా అల్పాహారం

- కామన్ స్కూల్ ఉంటేనే సమాజం ఉమ్మడి కుటుంబంగా ఎదుగుతుంది
- దేశంలో భూసంస్కరణలకు ఆధ్యుడు బూర్గుల రామకృష్ణారావు
- ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ విద్య ఉండాలని పట్టు పట్టిన నేత వైయస్
- రంగారెడ్డి జిల్లా మొగిలిగిద్ద సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

ప్రతిపక్షం, షాద్‌నగర్

జనవరి 30: ఆర్థిక పరిస్థితి అనుకూలిస్తే ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా అల్పాహారం ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి తో పాటు యావత్ కేబినెట్ ఆలోచన చేస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా మొగిలిగిద్ద గ్రామంలో ఉన్నత పాఠశాల 150 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ సీఎం ముఖ్య అతిథిగా

...:: మిగతా 2లో



ముగిసిన నామినేషన్ల పర్వం

- చివరి రోజు భారీగా నామినేషన్లు దాఖలు
- 116 మున్సిపాలిటీలకు, 7 కార్పొరేషన్లు, 2996 వార్డులకు ఎన్నికలు

...:: వివరాలు 5లో



మహా 'జన' జాతర

భక్తుల రద్దీతో కిక్కిరిసిన మేడారం

ప్రతిపక్షం ప్రతినిధి, హనుమకొండ (మేడారం)

జనవరి 30: మేడారం భక్తజన సంద్రంగా మారింది. సమ్మక్క తల్లి గద్దెపై చేరడంతో శుక్రవారం తెల్లవారు జాము నుంచే లక్షలాది మంది భక్తులు తల్లుల దర్శనం కోసం క్యూలైన్లలో బారులు తీరారు. జాతర ప్రాంగణమంతా 'ఇసుకేస్తే రాలనంత' జనంతో కిటకిటలాడింది. గంటల తరబడి వేచి ఉన్నా అలసటను మరిచి భక్తులు సమ్మక్క-సారక్క గద్దెలపైకి వెళ్తూ అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల రద్దీతో మేడారం పరిసర ప్రాంతాలన్నీ కిక్కిరిసిపోయాయి. భక్తుల భద్రత, సౌకర్యాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

మేడారంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

రాష్ట్రగవర్నర్‌జిష్ణుదేవ్‌వర్మకుటుంబసమేతంగామేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతరను సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మవార్లకు తులాభారం నిర్వహించి, నిలువెత్తు బంగారాన్ని మొక్కులుగా సమర్పించారు. మంత్రి సీతక్క గవర్నర్‌కు మేడారం మహాజాతర విశేషాలను వివరించారు. అనంతరం గవర్నర్‌కు శాలువా కప్పి, బంగారాన్ని బహుమతిగా అందజేశారు.

వనదేవతలను దర్శించుకున్న హైడ్రా కమిషనర్

ములుగు జిల్లా మేడారం మహాజాతరకు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ కుటుంబ సమేతంగా వచ్చారు. సమ్మక్క సారలమ్మ వన దేవతలను దర్శించుకుని మొక్కులు సమర్పించారు. రాష్ట్ర ప్రజలకు శాంతి, సౌభాగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని దేవతలను ప్రార్థించినట్లు తెలిపారు. మేడారం జాతర విశిష్టతను గుర్తుచేస్తూ, ఈ పవిత్ర ఉత్సవంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. మేడారం జాతర గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మికతకు

...:: మిగతా 6లో

సమ్మక్క-సారలమ్మల స్ఫూర్తితో

తెలంగాణ ప్రజల కోసం పోరాటం

- రాష్ట్రం ఏర్పడి 12 యేళ్లు గడిచినా ప్రజలకు న్యాయం జరగలేదు
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్/ మేడారం, జనవరి 30: సమ్మక్క-సారలమ్మల స్ఫూర్తితో తెలంగాణ ప్రజల కోసం పోరాటం చేస్తామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. మేడారం సమ్మక్క-సారలమ్మలను దర్శించుకున్న అనంతరం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రజలు సుభిక్షంగా ఉండాలని సమ్మక్క, సారలమ్మలను ప్రార్థించినట్లు తెలిపారు. కాకతీయుల వంటి రాజులతో పోరాడిన వనదేవతలు సమ్మక్క, సారలమ్మలు అని, తమ జాతి కోసం నిలబడి యుద్ధం చేసిన వీరవనితలుగా ఆమె కొనియాడారు. గోవింద రాజు, పడిగిద్ద రాజుల వంశానికి చెందిన

...:: మిగతా 2లో



ప్రతిపక్షం
Prathipaksham.in
2
హైదరాబాద్
శనివారం
31.01.2026
@prathipaksham
prathipakshamtvtelugu

రాష్ట్రీయం

రంగంలోకి కేంద్ర జలశక్తి శాఖ

- జల వివాదంపై సీడబ్ల్యూసీ కీలక సమావేశం
- ఇరు రాష్ట్రాల మధ్య నీటి నిర్వహణ అంశాలపై చర్చ
- తదుపరి చర్చల కోసం అజెండా అందజేయండి: సీడబ్ల్యూసీ చైర్మన్

ప్రతిపక్షం నేషనల్‌బ్యూరో, న్యూఢిల్లీ, జనవరి 30: ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య నదీ జలాల నిర్వహణ, వినియోగం విషయంలో కొనసాగుతున్న వివాదాల పరిష్కారానికి కేంద్ర జలశక్తి శాఖ రంగంలోకి దిగింది. జల వివాదాలపై ఏర్పాటు చేసిన కమిటీ తొలి సమావేశం శుక్రవారం ఢిల్లీలో జరిగింది. సీడబ్ల్యూసీ చైర్మన్ అనుపమ్ ప్రసాద్ అధ్యక్షతన ఈ సమావేశం ఏర్పాటు అయ్యింది. జనవరి 2న కేంద్ర జలశక్తి శాఖ ఏర్పాటు చేసిన ఈ కమిటీ ఇరు రాష్ట్రాల మధ్య నీటి నిర్వహణకు సంబంధించిన కీలక అంశాలపై చర్చించినట్లు సమాచారం. కమిటీ తదుపరి చర్చల కోసం జల వివాదాలకు సంబంధించిన అజెండా అందజేయాలని కమిటీ సభ్యులను సీడబ్ల్యూసీ చైర్మన్ కోరారు. ఈ సమావేశానికి ఏపీ, తెలంగాణ జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, జలవనరుల శాఖ సలహాదారులు, ఇంజనీర్ ఇన్ చీఫ్‌లు, జలవనరుల శాఖ అధికారులు, కేఆర్ఎంబీ, జీఆర్ఎంబీ చైర్మన్లు, ఎన్‌డబ్ల్యూడీఏ చీఫ్ ఇంజనీర్ హాజరయ్యారు.ఏపీ నుంచి జలవనరుల శాఖ అడ్వైజర్ వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహమూర్తి పలువురు అధికారులు హాజరయ్యారు. అలాగే తెలంగాణ నుంచి ఆదిత్యనాథ్, ఇరిగేషన్ శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జ, ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ అంజద్ హుస్సేన్, కేంద్ర రాష్ట్ర సమన్వయ అధికారి గౌరవ్ ఉప్పల్ హాజరయ్యారు.

ఢిల్లీ కేంద్రంగా రాష్ట్రానికి జల ద్రోహం

- నల్లమల సాగర్ పేరుతో 200 టీఎంసీల నీటి దోపిడీకి కుట్ర
- జల ద్రోహంలో కత్తి చంద్రబాబుది.. పొడిచేది రేవంత్ రెడ్డి
- ఢిల్లీ సమావేశాన్ని తక్షణం బహిష్కరించాలి
- మాజీ మంత్రి హరీశ్ రావు ఫైర్

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో, హైదరాబాద్, జనవరి 30: దేశ రాజధాని ఢిల్లీ కేంద్రంగా తెలంగాణకు జల ద్రోహం జరుగుతోందని మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో విమర్శించారు. నల్లమల సాగర్ ప్రాజెక్టు పేరుతో గోదావరి నుంచి 200 టీఎంసీల నీటిని ఏపీకి తరలించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సహకరిస్తోందని ఆయన ఆరోపించారు. ఢిల్లీ ఇరిగేషన్ మీటింగ్ తెలంగాణ నీటి చరిత్రలో బ్లాక్ డేగా మిగిలే ప్రమాదం ఉందని బీఆర్ఎస్ నేత హరీశ్ రావు హెచ్చరించారు. నల్లమల సాగర్ పేరుతో తెలంగాణ నీటి హక్కులను కాలరాసే కుట్ర జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. జల ద్రోహంలో కత్తి చంద్రబాబుది అయితే పొడిచేది రేవంత్ రెడ్డేనని మాజీ మంత్రి హరీశ్ రావు ఘాటుగా వ్యాఖ్యానించారు. తెలంగాణ భవన్‌లో హరీష్ రావు మీడియాతో మాట్లాడుతూ నల్లమల సాగర్ విషయంలో రేవంత్ ప్రభుత్వం పద్ధతి ప్రకారం ఏపీకి సహకరిస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. దేశ రాజధాని ఢిల్లీ కేంద్రంగా తెలంగాణకు జరుగుతున్న జల ద్రోహాన్ని ప్రజలకు వివరించేందుకే ఈ ప్రెస్ మీట్ నిర్వహించాల్సి వచ్చిందని తెలిపారు. రాజకీయాల కంటే తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలే తమకు ముఖ్యమని స్పష్టం చేశారు. ఒకవేళ నల్లమల సాగర్ విషయంలో తప్పు జరిగితే ఈ రోజు తెలంగాణ నీటి చరిత్రలో బ్లాక్ డేగా మిగిలిపోతుందని హెచ్చరించారు. గోదావరి జలాల అక్రమ తరలింపుపై బీఆర్ఎస్ మొదటి నుంచే అప్రమత్తం చేస్తూ వస్తోందని గుర్తు చేశారు. నల్లమల సాగర్, బనకచర్ల పేర్లు మారినా ఏపీ జల దోపిడీ మాత్రం ఆగలేదని ఆరోపించారు. "జల ద్రోహంలో కత్తి చంద్రబాబుది అయితే, పొడిచేది రేవంత్ రెడ్డి" అని ఘాటుగా వ్యాఖ్యానించారు. సమైక్య పాలనలో నీటి వాటాల్లో అన్యాయం చేసిన కాంగ్రెస్, ఇప్పుడు మరో చారిత్రక ద్రోహానికి పాల్పడుతోందన్నారు. ఢిల్లీ ఇరిగేషన్ మీటింగ్‌లో రేవంత్ ప్రభుత్వం తెలంగాణకు మరణ శాసనం రాయబోతోందని తీవ్ర ఆరోపణలు చేశారు. నల్లమల సాగర్ విషయంలో రేవంత్ ప్రభుత్వం పద్ధతి ప్రకారం ఏపీకి సహకరిస్తోందని, ప్లాన్డ్‌గా చంద్రబాబుకు గురుదక్షిణ చెల్లిస్తోందని విమర్శించారు. ఎజెండాలో లేదంటూనే బనకచర్లపై చర్చ జరపడం, సంతకం చేయబోమంటూనే సంతకం చేసి తెలంగాణ జల హక్కులను కాలరాయడం, కమిటీ వేసి ఏపీ జల దోపిడీకి రెడ్ కార్పెట్ వేయడం వంటి చర్యలను హరీశ్ రావు ప్రస్తావించారు. టెండర్ చివరి తేదీ తర్వాత సుప్రీంకోర్టుకు వెళ్లి నల్లమల సాగర్‌కు పరోక్షంగా అంగీకారం తెలిపారన్నారు. డిసెంబర్ 30న తాను లేఖ రాసిన వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం మీటింగ్ నోటీసు విడుదల చేసిందని, అందులో నల్లమల సాగర్ డీపీఆర్ ప్రక్రియ కొనసాగుతుందని స్పష్టంగా పేర్కొందని తెలిపారు. అయితే తెలంగాణ ప్రభుత్వం పెట్టిన రెండు షరతులకు కేంద్రం లేదా ఏపీ హామీ ఇచ్చాయా? అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రాజెక్టులను గతంలో తీవ్రంగా వ్యతిరేకించిన ఆదిత్యనాథ్ దాస్‌ను ఈరోజు మీటింగ్‌కు పంపడం తెలంగాణకు ద్రోహం చేయడమేనా? అని నిలదీశారు. తెలంగాణ సోయి ఉన్న ఒక్క ఇంజినీర్ కూడా దొరకలేదా? అని ప్రశ్నించారు. కేసీఆర్ పాలనలో గోదావరిలో 400 టీఎంసీలకు అనుమతులు తెచ్చామని, 10 డీపీఆర్‌లలో 7 ప్రాజెక్టులకు క్లియరెన్స్ సాధించామని గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ పాలనలో రెండేళ్లుగా ఒక్క డీపీఆర్ కూడా పంపలేదని, ఉన్న డీపీఆర్‌లను కూడా వెనక్కి తెచ్చుకున్నారని విమర్శించారు. కాళేశ్వరం, మిషన్ కాకతీయ ద్వారా 32 లక్షల ఎకరాల ఆయకట్టు సాధించామని, తెలంగాణ అద్భుతమైన ప్రగతి సాధించిందని ఎకనామిక్ సర్వే రిపోర్టే చెబుతోందన్నారు. ఏపీ ఒత్తిడితో కేంద్రం నిర్వహిస్తున్న ఢిల్లీ సమావేశాన్ని తక్షణం బహిష్కరించాలని, ప్రభుత్వం పెట్టిన షరతులపై వచ్చిన సమాధానాలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ నీటి హక్కుల కోసం బిఆర్ఎస్ మరో పోరాటానికి సిద్ధమని స్పష్టం చేశారు.

దానం 'అనర్హత'పై స్పీకర్‌విచారణ

ప్రతిపక్షం స్టేట్‌బ్యూరో, హైదరాబాద్, జనవరి 30 : ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విచారణను ప్రారంభించారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై బీఆర్ఎస్ పార్టీ నేతలు దాఖలు చేసిన అనర్హత పిటిషన్‌పై సభాపతి విచారణ చేపట్టారు. కౌశిక్ రెడ్డి, ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఇతరులు వేసిన అనర్హత పిటిషన్లపై విచారణ కొనసాగుతోంది. సాక్ష్యాలు నమోదు చేసేందుకు పిటిషనర్లకు విచారణకు పిలిచారు. దీనికి బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి గైర్హాజరయ్యారు. మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా హాజరుకాలేనని ఆయన స్పీకర్‌కు సమాచారమిచ్చారు. ఫిబ్రవరి 20 తర్వాత వ్యక్తిగతంగా హాజరవుతానని తెలిపారు. ఏలేటి అభ్యర్థనను పరిగణనలోకి తీసుకుని సభాపతి ఫిబ్రవరి 18కు సమయం ఇచ్చారు. పిటిషనర్ల వాదనలు విని సాక్ష్యాలను స్పీకర్ నమోదు చేయనున్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో స్పీకర్ ఈ విచారణను చేపట్టారు. పెండింగ్‌లో ఉన్న 3 అనర్హత పిటిషన్లకు సంబంధించి గతంలోనే సుప్రీంకోర్టు వివరణ కోరింది. వెంటనే విచారణ జరిపి రెండు వారాల్లో నివేదిక ఇవ్వాలని స్పీకర్ ప్రసాద్‌కుమార్‌ను ఆదేశించిన విషయం తెలిసిందే. ఖైరతాబాద్ శాసనసభ్యుడు దానం నాగేందర్ అనర్హత పిటిషన్‌కు సంబంధించి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేపట్టిన విచారణకు ఇవాళ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హాజరయ్యారు. పురపాలక ఎన్నికల హడావుడి ఉన్నప్పటికీ తాను హాజరైనట్లుగా ఆయన తెలిపారు. విచారణ అనంతరం మీడియాతో మాట్లాడుతూ దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలని సభాపతిని కోరామన్నారు. ఖైరతాబాద్ నియోజకవర్గానికి ఉప ఎన్నిక జరగాలని విన్నవించామని కౌశిక్ రెడ్డి అన్నారు. బీజేపీ, కాంగ్రెస్ ఒక్కటేనని వారి మధ్య మ్యాచ్ ఫిక్సింగ్ ఉందని అన్నారు. ప్రజాప్రతినిధినైన తనపై వీణవంకలో పోలీసులు ప్రవర్తించిన తీరుపై స్పీకర్‌కు ఫిర్యాదు చేశానని కౌశిక్ రెడ్డి తెలిపారు. ఫిర్యాదుపై సభాపతి సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధి అయిన తనను పోలీసులు అధికారులు ఇబ్బంది పెట్టారని కౌశిక్ రెడ్డి ఆరోపించారు.

ఎమ్మెల్యే కౌశిక్ బహిరంగ క్షమాపణ చెప్పాలి

- ఆరోపణలను తీవ్రంగా పరిగణిస్తాం
- ఐపీఎస్‌ల సంఘం ఫైర్
- క్షమాపణలు చెప్పిన కౌశిక్ రెడ్డి



ప్రతిపక్షం స్టేట్‌బ్యూరో, హైదరాబాద్, జనవరి 30 : ఐపీఎస్ అధికారిపై బీఆర్ఎస్ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ ఐపీఎస్ అధికారుల అసోసియేషన్ పేర్కొంది. మతం పేరుతో ఆరోపణలు చేయడం దారుణమని చెప్పుకొచ్చింది. కరీంనగర్ సీపీ గౌశ్ ఆలంపై కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. విధుల్లో నిబద్ధతతో పనిచేస్తున్న అధికారిపై వ్యక్తిగత దాడి చేశారని అసోసియేషన్ మండిపడింది. మత మార్పిడుల ఆరోపణలకు ఎలాంటి ఆధారాలూ లేవని తెలంగాణ ఐపీఎస్ అధికారుల అసోసియేషన్ స్పష్టం చేసింది. ఈ ఘటన సివిల్ సర్వీస్ అధికారుల మనోబలాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని తెలిపింది. ఎమ్మెల్యే ప్రవర్తనపై తక్షణ విచారణకు డిమాండ్ చేసింది. ఎమ్మెల్యే నుంచి బహిరంగ క్షమాపణ కోరింది. ప్రస్తుతం పనిచేస్తున్న అధికారి మతమార్పిడికి ప్రయత్నిస్తున్నారని తప్పుడు ఆరోపణలు చేస్తూ.. అతని మతం గురించి చేసిన ఆరోపణలతో తీవ్రంగా కలత చెందుతున్నామని పేర్కొంది. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని అసోసియేషన్ డిమాండ్ చేసింది.

పోలీసులకు కౌశిక్ రెడ్డి క్షమాపణలు

తెలంగాణ ఐపీఎస్ అధికారుల సంఘానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి క్షమాపణలు చెప్పారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'ఎవరినీ ఉద్దేశపూర్వకంగా అన్న మాటలు కాదు.. మనోభావాలు దెబ్బతింటే క్షమాపణలు చెబుతున్నాను. సీఎం రేవంత్ రెడ్డి ప్రోద్బలంతో నాపై, నా కుటుంబంపై రాజకీయ కక్షకు తెగబడ్డారు. పోలీసులు, అధికారులు అంటే నాకు ఎంతో గౌరవం ఉంది. కానీ కొందరు.. మేము సమ్మక్క జాతరకు వెళ్తున్న క్రమంలో అడ్డుకొని, తీవ్ర ఒత్తిడికి గురి చేశారు. ఆ ఫ్రస్టేషన్, ఒత్తిడిలో తెలియకుండా నోరు జారాను. అంతే తప్ప ఉద్దేశ్య పూర్వకంగా అన్న మాటలు కావు. నా మాటలతో ఎవరివైనా మనోభావాలు దెబ్బతింటే వారికి నా క్షమాపణలు తెలియజేస్తున్నాను. ఈ విషయంలో కొందరు పని కట్టుకొని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఈ వివాదాన్ని ఇంతటితో ముగించాలని అందరిని వేడుకుంటున్నాను.' అని అభ్యర్థిస్తూ కౌశిక్ రెడ్డి వీడియో విడుదల చేశారు.

చుక్క నీటిని వదులుకోం!

మొదటిపేజీ తరువాయి

వెల్లడించారు. ఈ ప్రాజెక్టుకు అనుమతే ఇవ్వలేదంటూ కేంద్ర జల్ శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ తమకు లేఖ రాస్తే, పథకం ప్రకారమే పోలవరం నల్లమలసాగర్‌కు తాము సహకరిస్తున్నామని మాజీ మంత్రి హరీష్ రావు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని మంత్రి మండిపడ్డారు. నదీ జలాల్లో రాష్ట్ర ప్రయోజనాలను పూర్తిగా పరిరక్షించేలా శుక్రవారం నాటి సమావేశంలో రాష్ట్ర అధికారుల వాదనలు ఉన్నాయని స్పష్టం చేశారు. పోలవరం బనకచర్ల లేదా నల్లమలసాగర్కు అనుమతులు ఇవ్వలేదని సమావేశంలో స్పష్టం చేసినట్లు ఆయన తెలిపారు. నీటిపారుదల రంగాన్ని సర్వనాశనం చేసిన వారే విమర్శించడం విడ్డూరమని మంత్రి ఆరోపించారు. హరీష్ రావు ఆరోపణల నేపథ్యంలో శుక్రవారం మంత్రి ఉత్తమ్ మీడియాతో జూమ్ సమావేశంలో పాల్గొని పలు అంశాలపై మాట్లాడారు. పోలవరం నల్లమలసాగర్ పరిష్కారం కోసమే సమావేశం నిర్వహిస్తున్నారన్న హరీష్ రావు వ్యాఖ్యలు అర్థంపర్థం లేనివని ఆయన తెలుసుకుని మాట్లాడితే బాగుంటుందని అన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాతే కృష్ణానదిలో 811 టీఎంసీల్లో 70శాతం వాటా తెలంగాణకు, 30శాతం వాటా ఏపీకి కేటాయించాలని కేఆర్ఎంబీ ముందు ప్రస్తావించామని... అదే విధంగా పోరాటం చేస్తున్నామని తెలిపారు. గోదావరి జలాలను రాయలసీమకు తీసుకుపోయి రాయలసీమను రత్నాలసీమ చేస్తామని చెప్పిందే కేసీఆర్ అని అందుకు తగ్గట్లుగా అప్పటి నగరి ఎమ్మెల్యే రోజా ఇంట్లో ప్రకటన చేశారని గుర్తుచేశారు. ఇప్పుడేదో గోదావరి జలాలు తీసుకుపోతుంటే తాము కుమ్మక్కు అయినట్లుగా తప్పుగా మాట్లాడుతున్నారని అన్నారు. బనకకచర్ల, నల్లమల సాగర్ ప్రాజెక్టులపై అన్ని వేదికలపైనా తాము తీవ్రంగా వ్యతిరేకించామని తెలిపారు. కేంద్ర జల్ శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ కు ఈ మేరకు తాను, సీఎం రేవంత్ రెడ్డి రెండు మూడు సార్లు కలిసి ఈ ప్రాజెక్టులపై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశామని తెలిపారు. సీడబ్ల్యూసీ, పోలవరం ప్రాజెక్టు అథారిటీ, జీఆర్ఎంబీకి తాము ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. సుప్రీంకోర్టులో సైతం రిట్ పిటిషన్ దాఖలు చేశామని... ఇప్పుడు ఒరిజనల్ సూట్ వేసినట్లు వెల్లడించారు. సీడబ్ల్యూసీ నుంచి నల్లమలసాగర్ విషయంలో ఏపీ ఇచ్చిన డీపీఆర్ కు అనుమతి ఇవ్వలేదని గత నెల తమకు లేఖ అందిందన్నారు. గత నెలలోనే సీఆర్ పాటిల్ సైతం తమకు లేఖ రాసినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఏపీ ప్రిలిమినరీ రిపోర్ట్, ప్రీ ఫీజబిలిటి రిపోర్టులపై కేంద్ర ఏజెన్సీలు, ఇతర రాష్ట్రాలకు పంపించామని, దేనికీ అనుమతి ఇవ్వలేదని, డీపీఆర్ కు, ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వలేదని కేంద్రం స్పష్టం చేసిందన్నారు. అయినా ప్రతీసారి ప్రజలను అబద్ధాలతో అయోమయానికి గురి చేస్తున్నారని ప్రతిపక్షాలపై మండిపడ్డారు.

కట్టిన ఒక్కగానొక్క ప్రాజెక్టు కూలిపోయింది

నీటిపారుదల రంగంపై ఖర్చు చేసి కట్టిన ఒక్కగానొక్క ప్రాజెక్టు కూలిపోయిందని మంత్రి అన్నారు. పాలమూరు రంగారెడ్డి, సీతారామ ప్రాజెక్టు, దేవాదుల, సహా అనేక ప్రాజెక్టులను కనీసం పూర్తి చేయలేదని ఒక్క ఎకరాకు నీరివ్వలేదన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులను పెండింగ్ ప్రాజెక్టులుగా పెట్టి ఇరిగేషన్ శాఖను సర్వనాశనం చేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో అన్ని ప్రాజెక్టులను సర్వనాశనం చేశారని, నియాకమాలు, పదోన్నతులు లేకుండా నాశనం చేశారని, ఇప్పుడు అన్ని క్రమపద్ధతిలో చేపడుతున్నామని తెలిపారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆదిత్యనాథ్ దాస్ గురించి మాట్లాడటం తగదని, ఉమ్మడి ఏపీలో తెలంగాణ ప్రాజెక్టులను చూసింది ఆయనేనని, తెలంగాణ హక్కులను కాపాడేందుకే ఆయనను సలహాదారుగా నియమించుకున్నామని పేర్కొన్నారు.

త్వరలో విద్యార్థులకు ఉచితంగా అల్పాహారం

మొదటిపేజీ తరువాయి



హాజరై ప్రసంగించారు. సీఎం రేవంత్ రెడ్డి నియోజకవర్గంలో అల్పాహార పథకం పైలెట్ ప్రాజెక్టు కింద ఇప్పటికే ప్రారంభించామని వివరించారు. మా సంకల్పం గొప్పది ఆర్థిక పరిస్థితులు అనుకూలిస్తే, అన్ని వనరులు సమకూరితే తప్పకుండా ప్రభుత్వ పాఠశాలలో అల్పాహారం పథకం ప్రవేశ పెడతామని తెలిపారు. ఎదిగే వయసులో పిల్లలకు సరైన ఆహారం లేక పరిపూర్ణంగా ఎదగలేకపోతున్నారనే ఆలోచనతో ప్రభుత్వం ఈ ఈ దిశగా ఆలోచన చేస్తుందని తెలిపారు. కామన్ స్కూల్ విధానం ఉంటేనే సమాజం ఉమ్మడి కుటుంబం గా ఎదుగుతుంది చిన్ననాటి నుంచే అందరం కలిసిపోయాం అనే భావన కులం, మతం, ధనిక , పేద తేడా లేదన్న నిర్మాణాత్మక ఆలోచన సమాజంలో పెరుగుతుందనే ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తుందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా మొట్టమొదటిసారి ఒక్కో పాఠశాలను 25 ఎకరాలు విస్తీర్ణంలో 200 కోట్ల బడ్జెట్ తో రాష్ట్రవ్యాప్తంగా 100 నియోజకవర్గాల్లో 20వేల కోట్లు వెచ్చిస్తూ ఒకేసారి నిర్మాణాలు ప్రారంభించామని వివరించారు. తెలంగాణ రాష్ట్రం ప్రపంచంతో పోటీ పడాలంటే గొప్ప మానవ వనరులు ఉండాలి, మానవ వనరులకు సానపడితేనే రాష్ట్రం ఆర్థికంగా బలపడుతుంది అందుకు కావలసింది ఉచితంగా అందరికీ విద్య, వైద్యం ప్రజా ప్రభుత్వం ప్రధానంగా ఈ రెండు అంశాలపైనే దృష్టి సారించి ముందుకు పోతుందని అన్నారు. ఈ ఆలోచనలో భాగంగానే పాఠశాల నిర్వాహకులు పిలవగానే గత సంవత్సరం జనవరి మాసంలో సీఎం రేవంత్ రెడ్డి మొగిలిగిద్ద పాఠశాలకు వచ్చి పది కోట్లు కేటాయించారని వివరించారు. ఆ నిధులతో పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు.

ఐటీఐలను అనాథలుగా వదిలేసిన గత పాలకులు

గత పాలకులు ఐటీఐలను అనాథలుగా వదిలేస్తే మారిన కాలానికి అనుగుణంగా వాటిలో శిక్షణ ఇవ్వాలని, ఆధునిక యంత్ర పరికరాలను తీసుకువచ్చి ప్రస్తుతం మార్కెట్లో ఉన్న పారిశ్రామికవేత్తలను తీసుకువచ్చి ఉపాధి పొందేందుకు అవసరమైన సిలబస్ను రూపొందించామని, రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లోని ఐటిఐలను అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్లుగా మారుస్తున్నామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే 15 రోజుల వ్యవధిలోనే అధికారులతో నివేదిక తెప్పించుకొని డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచామని తెలిపారు. హైదరాబాద్ చుట్టూ ఆధునిక ఆసుపత్రుల నిర్మాణం జరుగుతుంది, జిల్లా కేంద్రాల్లోని ప్రభుత్వ ఆసుపత్రులను ఆధునికరించామని వివరించారు. రాష్ట్రంలోని మహిళలందరికీ నాణ్యమైన చీరలు ఇంటింటికి వెళ్లి బొట్టు పెట్టి పంపిణీ చేస్తున్నాం వారిని మహాలక్ష్ములుగా గౌరవిస్తున్నామని తెలిపారు.

కోటీశ్వరులుగా మహిళలు...

మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు వడ్డీ లేని రుణాలు అందజేస్తున్నాం. మొదటి సంవత్సరం 20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామంటే అంతా నవ్వారు కానీ మేం పట్టుదలతో మొదటి ఏడాది 26 వేల కోట్ల వడ్డీ లేని రుణాలకు సంబంధించిన చెక్కులను మహిళా సంఘాలకు పంపిణీ చేసి ఇది సాధ్యమని నిరూపించినట్లు వివరించారు. హైదరాబాద్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాలు ఈ తరానికి తెలిసి ఉండకపోవచ్చు ఈ దేశంలో భూ సంస్కరణలకు ఆద్యుడు బూర్గుల రామకృష్ణారావు అని వివరించారు. దివంగత ముఖ్యమంత్రులు బూర్గుల రామకృష్ణారావు, మర్రి చెన్నారెడ్డి తో పాటు ఉత్తరప్రదేశ్ మాజీ గవర్నర్ సత్యనారాయణ రెడ్డి, ప్రముఖ ప్రొఫెసర్ హరగోపాల్ వంటి అనేకమంది ప్రముఖులను మొగిలిగిద్ద ప్రభుత్వ పాఠశాల దేశానికి సమాజానికి అందించిందని తెలిపారు. రాజు దైవంశ సంభూతుడు అన్న భావన ఒకవైపు, భూమికోసం భుక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాటం మరోవైపు కొనసాగుతున్న రాష్ట్రంలో గ్రంథాలయ ఉద్యమాలు నడిపించి నిజాం వ్యతిరేక పోరాటం చేసిన గొప్ప నాయకుడు బూర్గుల రామకృష్ణారావు అని తెలిపారు. బూర్గుల మొదట న్యాయవాద వృత్తిని చేపట్టిన తన జీవితం ప్రజల కోసం ఉపయోగపడాలని రాజకీయాల్లోకి వచ్చారని డిప్యూటీ సీఎం తెలిపారు. హైదరాబాద్ ముఖ్యమంత్రిగా 1950 -54 మధ్యకాలంలో కౌలు గారి చట్టం తీసుకువచ్చి సాగు చేసుకునే వారికి భూమిపై హక్కులు కల్పించి దేశంలో భూసంస్కరణలకు బూర్గుల ఆధ్వర్యంలో నిలిచారని తెలిపారు. జాగిరి దారి వ్యవస్థ, వెట్టి చాకిరి నుంచి విముక్తి కల్పించారని తెలిపారు. దేశంలో 1970లో తీసుకువచ్చిన భూ సంస్కరణల చట్టానికి బూర్గుల బాధ్యుడిగా నిలిచారని తెలిపారు. సాయుధ పోరాటం వంటి సమస్యలకు ప్రజాస్వామ్య పద్ధతిలో పరిష్కారం చూపిన మహానేత బూర్గుల అని వివరించారు. 150 సంవత్సరాల చరిత్ర కలిగిన మొగిలిగిద్ద పాఠశాల గొప్పది ఈ పాఠశాలలో 1952 వరకు ఉర్దూ మీడియంలో కొనసాగగా, ఆ తరువాత తెలుగు మీడియాను ప్రవేశపెట్టారని వివరించారు. 2008లో దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం ఉండాలని పట్టుబట్టి ప్రవేశపెట్టారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు వివరించారు. ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టడంపై ఆరోజు శాసనమండలిలో చర్చ జరుగుతుండగా నాటి సీఎం వైఎస్ ఆనాడు ఎమ్మెల్సీగా ఉన్న తన వైపు చూసి మాట్లాడవలసిందిగా సూచించారని గుర్తు చేశారు. బిడ్డలు చదువుకుంటే ఉద్యోగాలు, ఉపాధి సాధిస్తారని తల్లిదండ్రులు కూలి నాలి చేసి పంపుతున్నారు తీరా ఉద్యోగం రాకపోతే వారు కూలీలుగా మారిపోతున్నారు ప్రపంచీకరణ నేపథ్యంలో ఇంగ్లీష్ తప్పనిసరి అయింది, ప్రపంచం కు గ్రామంగా మారింది, ఇంగ్లీష్ ప్రపంచ భాష అది నేర్చుకుంటేనే ఉపాధి భవిష్యత్తు ఉంటుందని ఆనాడు సభలో తన అనుభవాలను వివరించిన విషయాన్ని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు.

మొగిలిగిద్ద పాఠశాల చరిత్ర అద్భుతం

రవాణా శాఖ మంత్రి మంత్రి పొన్నం ప్రభాకర్



ప్రతిపక్షం, షాద్‌నగర్, జనవరి 30: మొగిలిగిద్ద పాఠశాల చరిత్ర అద్భుతం. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు మొదలుకొని, ఆచార్య హరగోపాల్ దాకా ఎంతోమంది మేధావులను ఈ భూమికి ఇచ్చింది. ఈ దేశ గౌరవాన్ని ఇనుమడింపజేసింది. ఈ పాఠశాలకు రావడం నా అదృష్టం.. అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఫరూక్ నగర్ మండలం మొగలిగిద్ద గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల 150వ వార్షికోత్సవంలో ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కతో పాటు ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ్మక్క సారక్క జాతర వెళ్లే పని ఉన్నప్పటికీ ఆచార్య హరగోపాల్ పిలుపుమేరకు ఇక్కడికి వచ్చానని అన్నారు. ప్రభుత్వానికి అయినా, సంస్థలకు అయినా ఒక చరిత్ర కొలమానం అవుతుందని, ఆ చరిత్ర మీదనే వర్తమానం, భవిష్యత్తు ఆధారపడి ఉంటాయని పేర్కొన్నారు. అలాంటి ఒక చరిత్ర కలిగిన ఈ పాఠశాల ఎంతోమంది విద్యార్థులకు ప్రాణం పోసిందన్నారు. ఈ గ్రామంలో కూడా తుర్రెబాజ్ ఖాన్ లాంటి పోరాటయోధుల చరిత్ర ఎండి ఉందని అన్నారు. విద్యాలయాలను అందించి గ్రామ గ్రామాన విద్యను వ్యాపింప చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని, ఆనాటి పండిట్ నెహ్రూ ఏర్పాటు చేసిన పంచవర్ష ప్రణాళిక ద్వారానే విద్యారంగానికి మేలు జరిగిందని పేర్కొన్నారు. అయితే ఈరోజు అన్ని అర్హతలు ఉన్న ఉపాధ్యాయులతో కొనసాగుతున్న ప్రభుత్వ పాఠశాలలను వదిలేసి, పైపై మెరుగులు కనిపించే ప్రైవేటు పాఠశాలల మీద తల్లిదండ్రులు ఆధారపడడం, ఉచిత చదువులు వదిలి అధిక ఫీజుల కోసం అప్పులు చేయడం బాధాకరమని అన్నారు. అందుకే ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలల స్థాయికి తీసుకువచ్చి అందరూ ఇక్కడే చదివేలా ప్రభుత్వం కృషి చేస్తుందని వెల్లడించారు. హరగోపాల్ లాంటి మేధావులు కులం వల్లనో, ఆస్తుల వలన గొప్పవాళ్లు కాలేదని, కేవలం తమకున్న విజ్ఞానం కారణంగా వ్యక్తులుగా కాకుండా ఒక సంస్థలుగా పని చేశారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ జిల్లా నియోజకవర్గ అధికారులు పాల్గొన్నారు. కాగా, రంగారెడ్డి జిల్లా మొగిలిగిద్ద ప్రభుత్వ పాఠశాల 150 వసంతాల కార్యక్రమానికి హాజరైన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ అకస్మాత్తుగా స్థానికంగా ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల వసతిగృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో, వసతి గృహంలో ఉన్న సౌకర్యాల గురించి విద్యార్థినీలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినీలతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.



సమ్మక్క–సారలమ్మల స్ఫూర్తితో

తెలంగాణ ప్రజల కోసం పోరాటం

మొదటిపేజీ తరువాయి

గొప్ప సైనికులు సమ్మక్క, సారలమ్మలని పేర్కొన్నారు. వారి స్ఫూర్తితోనే తెలంగాణ ప్రజల హక్కుల కోసం తాము పోరాటం కొనసాగిస్తామని కవిత స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ నీళ్లు, నిధులు, నియామకాల విషయంలో ప్రజలకు పూర్తి న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సామాజిక న్యాయం ఇంకా అందరికీ దక్కలేదన్నారు. ఈ పరిస్థితి మారేలా తెలంగాణ జాగృతి తరఫున తమ వంతు కృషి చేస్తామని కవిత తెలిపారు.



తమిళనాడు ఎన్నికల్లో టీవీకే తప్పకుండా గెలుస్తుంది. నన్ను కింగ్ మేకర్ అనడం నాకు ఇష్టముండదు. కింగ్ మేకర్ అంటే మెయిన్ డ్రైవర్ కాదు.. సపోర్టర్. నేను గెలుస్తా. అలాంటప్పుడు కింగ్ మేకర్ ఎందుకవుతా? మా సభలకు వస్తున్న క్రౌడ్‌ను చూడట్లేదా'. కరూర్ తొక్కిసలాట తనను ఇప్పటికీ వెంటాడుతోంది. తన సినిమాలకు అడ్డంకులు వస్తాయని ముందే ఊహించా.

- టీవీకే చీఫ్ విజయ్

సీఎం రేవంత్‌రెడ్డి కొత్త రికార్డ్

- హార్వర్డ్ వర్సిటీలో లీడర్‌షిప్ కోర్సు పూర్తిచేసిన తొలి సీఎంగా రికార్డు
- కెన్నెడీ స్కూల్ నుంచి సర్టిఫికెట్ అందుకున్న సీఎం



ప్రతిపక్షం స్టేట్‌బ్యూరో, హైదరాబాద్, జనవరి 30: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమెరికాలోని ప్రఖ్యాత హార్వర్డ్ యూనివర్సిటీలోని 'కెనెడీ స్కూల్ ఆఫ్ గవర్నమెంట్'లో లీడర్‌షిప్ కోర్సును విజయవంతంగా పూర్తి చేశారు. హార్వర్డ్ కెన్నెడీ స్కూల్ నుంచి కోర్సు సర్టిఫికెట్ అందుకున్నారు. జనవరి 25 నుంచి 30 వరకు 'లీడర్‌షిప్ ఫర్ ది ట్వంటీ ఫస్ట్ సెంచరీ' పేరిట నిర్వహించిన తరగతులకు ఆయన హాజరయ్యారు. ఈ విషయాన్ని రేవంత్ రెడ్డి సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో పంచుకున్నారు. 20 దేశాల నుంచి వచ్చిన 60 మంది విద్యార్థులతో కలిసి తరగతులకు హాజరైనట్లు టీచర్స్, తోటి విద్యార్థుల నుంచి ఎంతో నేర్చుకున్నట్లుగా ఆయన పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి ముఖ్యమంత్రి కార్యాలయం తన సోషల్‌మీడియా ఎక్స్‌లో ఓ పోస్టు చేసింది. హార్వర్డ్ కెన్నడీ స్కూల్లో జరిగిన 21వ శతాబ్దంలో నాయకత్వం అనే ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు 62 మంది పాల్గొన్న వారు కోర్సును విజయవంతంగా పూర్తి చేయడంతో ముగిసిందని పేర్కొంది. కోర్సు పూర్తయిన అనంతరం పాల్గొన్న వారికి హార్వర్డ్‌ప్రొఫెసర్లు సర్టిఫికెట్లను ప్రదానం చేశారని తన పోస్టులో పేర్కొంది. హార్వర్డ్ విశ్వవిద్యాలయ సందర్శన సందర్భంగా అక్కడ చదువుతున్న విద్యార్థులతో రేవంత్ రెడ్డి ముచ్చటించారని తెలిపింది.



జాతిపితకు నివాళి

మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ భవన్‌లో ఆ మహనీయుని చిత్రపటానికి టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో హార్కర్ వేణుగోపాల్, హనుమంతు రావుతో పాటు పలువురు సీనియర్ నాయకులు పాల్గొని గాంధీజీ సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా వారు మహాత్మా గాంధీ బోధించిన అహింస, సత్యం, సమానత్వ విలువలు నేటి సమాజానికి మరింత అవసరమని పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ప్రతి రాజకీయ కార్యకర్త బాధ్యత అని వారు స్పష్టం చేశారు.

- ప్రతిపక్షం, హైదరాబాద్



మహాత్ముడికి గవర్నర్, సీఎం రేవంత్ నివాళి

ప్రతిపక్షం స్టేట్‌బ్యూరో, హైదరాబాద్, జనవరి 30: జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహాత్ముని త్యాగాలను, ఆశయాలను స్మరించుకున్నారు. సోషల్ మీడియా ఎక్స్ ఖాతాలో బాపు దేశానికి చేసిన సేవల్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తుతించగా, హైదరాబాద్ లంగర్ హౌస్ లోని బాపూ ఘాట్ వద్ద గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.'అహింసనే ఆయుధంగా స్వాతంత్ర్య సంగ్రామాన్ని జయించి.. ప్రపంచానికి సరికొత్త పోరాట పంథాను పరిచయం చేసిన వ్యక్తి మహాత్ముడు. 'కంటికి కన్ను అనే సూత్రం ప్రపంచాన్ని గుడ్డిది చేస్తుంది' అని నమ్మిన మహాత్మా గాంధీ, ద్వేషాన్ని ప్రేమతో జయించ వచ్చని నిరూపించారుజాతిపిత గాంధీజీ వర్ధంతి సందర్భంగా.. ఆ మహనీయునికి ఘన నివాళి అర్పిస్తున్నాను' అని సీఎం రేవంత్ రెడ్డి సోషల్ మీడియా 'ఎక్స్' ఖాతాలో వెల్లడించారు.

టీజీ ఈఏపీసెట్ షెడ్యూల్ విడుదల

- ఫిబ్రవరి 14న నోటిఫికేషన్

ప్రతిపక్షం స్టేట్‌బ్యూరో, హైదరాబాద్, జనవరి 30: తెలంగాణ ఈఏపీసెట్ 2026 షెడ్యూల్‌ను ఉన్నత విద్యా మండలి శుక్రవారం ప్రకటించింది. ఫిబ్రవరి 14న నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు తెలిపింది. ఫిబ్రవరి 19 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు ఈ దరఖాస్తుల స్వీకరణ చేస్తామని వివరించింది. మే 4, 5వ తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలు నిర్వహిస్తామని పేర్కొంది. ఇక మే 9 నుంచి జూన్ 11వ తేదీ వరకు ఇంజినీరింగ్ విభాగంలో పరీక్ష నిర్వహిస్తామని ప్రభుత్వం వెల్లడించింది.



కౌశిక్ రెడ్డి ఆరోపణలు నిరాధామైనవి

- హైదరాబాద్ కాంగ్రెస్ అధ్యక్షుడు సైఫుల్లా, టీపీసీసీ అధికార ప్రతినిధి నిజాముద్దీన్

ప్రతిపక్షం, స్టేట్‌బ్యూరో, హైదరాబాద్, జనవరి 30: విధుల్లో ఉన్న ఐపీఎస్ అధికారిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ ఖలీద్ సైఫుల్లా, టీపీసీసీ అధికార ప్రతినిధి సయ్యద్ నిజాముద్దీన్ తీవ్రంగా ఖండించారు. ఆ ఆరోపణలు నిరాధానమైనవని, బాధ్యతారాహిత్యంగా ఉన్నాయని, సివిల్ సర్వీసుల గౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని వారు పేర్కొన్నారు. శుక్రవారం విడుదల చేసిన మీడియా ప్రకటనలో, ప్రజా శాంతి పరిరక్షణ కోసం విధులు నిర్వహిస్తున్న అధికారిపై ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం అత్యంత విచారకరమని అన్నారు. అధికారిక పోలీస్ వ్యవహారాల్లో మతపరమైన సంకేతాలు చేర్చడం పూర్తిగా అంగీకారయోగ్యం కాదని, ఇది లౌకికత్వం, సమానత్వం అనే రాజ్యాంగ సూత్రాలకు విరుద్ధమని స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ విషయం కోర్టుకు చేరిందని తెలిపారు. కౌశిక్ రెడ్డి కుటుంబ సభ్యులే న్యాయస్థానాన్ని ఆశ్రయించి, గత ఐదు దశాబ్దాలుగా జాతర శాంతియుతంగా జరుగుతోందని, ఈ ఏడాది స్వర్ణోత్సవం అని పేర్కొన్నారని చెప్పారు. నిజాయితీగా పనిచేసే అధికారుల పక్షాన కాంగ్రెస్ పార్టీ నిలుస్తుందని, రాజకీయ కారణాలతో అధికారులను బెదిరించే, అపకీర్తిపాలు చేసే లేదా మనోధైర్యం దెబ్బతీసే ప్రయత్నాలను సహించబోమని తెలిపారు. ప్రజాప్రతినిధులు మరింత బాధ్యతతో వ్యవహరించి ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని సూచించారు.ఐపీఎస్ అధికారి మరియు పోలీస్ విభాగానికి కౌశిక్ రెడ్డి వెంటనే, షరతులు లేని బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజాజీవితంలో ఉన్న ప్రతి ఒక్కరికీ బాధ్యత మరియు రాజ్యాంగ క్రమశిక్షణ సమానంగా వర్తించాలని స్పష్టం చేశారు.



ఫైర్ సేఫ్టీపై రెండో రోజూ హైడ్రా తనిఖీలు

- జీహెచ్ఎంసీతో పాటు ఇతర విభాగాలతో సంయుక్తంగా చర్యలు
- 6 ఫర్నీచర్‌షాపులను సీజ్ చేసిన అధికారులు

ప్రతిపక్షం స్టేట్‌బ్యూరో, హైదరాబాద్, జనవరి 30: అగ్ని ప్రమాదాల నేపథ్యంలో ఫైర్ సేఫ్టీపై రెండో రోజూ శుక్రవారం కూడా తనిఖీలు కొనసాగాయి. జీహెచ్ఎంసీ, హైడ్రా, ఫైర్, విద్యుత్ అధికారులు సంయుక్తంగా తనిఖీలు చేశారు. ఫైర్ నిబంధనలను పట్టించుకోకుండా షాపులు నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకున్నారు. సెల్లార్లను గోదాములుగా మార్చడాన్ని అధికారులు సీరియస్‌గా పరిగణిస్తున్నారు. కెమికల్, పెయింట్ డబ్బాలు నిలువ ఉంచడం, ఫర్నీచర్ తయారీ సామగ్రితో పరిసరాలు నిండి ఉండడాన్ని అధికారులు గమనించారు. భవన అనుమతులు, ఫైర్ ధ్రువీకరణ పత్రాలు(ఫైర్ ఎన్‌వోసీలు) లేకపోవడాన్ని పలు భవనాల్లో గుర్తించారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు మానవ ప్రమేయం లేకుండా.. ఆటోమేటిక్‌గా పని చేసే వాటర్ స్ప్రింక్లర్లు, స్మోక్ డిటెక్టర్లు లేకపోవడం.. ఫైర్ ఎక్స్టింగ్విషర్లు కానరాని పరిస్థితుల నేపథ్యంలో నగరంలోని వేర్వేరు ప్రాంతాల్లో ఉన్న 6 షాపులను అధికారులు సీజ్ చేశారు. షాపులుంటున్న భవనాలను గోదాములుగా మార్చరాదని చెబుతూ వస్తోంది. గోదాములు వేరే చోట పెట్టుకుని.. షాపుల్లో ఫర్నీచర్ ప్రదర్శన, అమ్మకాలు మాత్రమే ఉండేలా చూడాలని హైడ్రా చెబుతూ వస్తోంది.

ఆరు ఫర్నీచర్ షాపులను సీజ్ చేసిన అధికారులు

గచ్చిబౌలిలోని లుకింగ్ గుడ్ ఫర్నీచర్ షాప్ బిల్డింగ్ ను అధికారులు సీజ్ చేసిన అధికారులు. సెల్లార్లల్లో అగ్నిప్రమాదానికి ఆస్కారం ఉండే నిలువలు ఉంచినట్టు నిర్ధారించారు. పెయింట్ డబ్బులు, పరుపులు, బ్యాటరీలు, పెద్ద మొత్తంలో నిలువ ఉంచినట్టు గుర్తించారు. అనుమతి లేని భవనం తోడు ఫైర్ అనుమతులు కూడా లేని పరిస్థితి. సెల్లార్ల ర్యాంపులు మూసేసి స్టాక్ తో నింపినట్టు గుర్తించి చర్యలు తీసుకున్నారు. ఇదే పరిస్థితి కొంపల్లి క్రాస్ రోడ్స్ లోని అను ఫర్నిచర్ షో రూంలో కూడా నెలకొంది. కూకట్ పల్లితో పాటు అత్తాపూర్‌లోని పీవీ నరసింహారావు ఎక్స్‌ప్రెస్ వేలో ఉన్న రాయల్ ఓక్ ఫర్నీచర్ షాపులు కూడా నిలువలు ప్రమాదకరంగా సెల్లార్లలో నింపేయడంతో అధికారులు సీజ్ చేశారు. ఉప్పల్ నాగోల్‌లోని బంటియా ఫర్నీచర్ షోరూం, నాచారంలోని అను ఫర్నీచర్ షోరూంను సీజ్ చేసి బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఈ షాపుల పరిసరాలు ఫైర్ సేఫ్టీ లేని ప్రాంతంగా పేర్కొంటూ బోర్డులు పెట్టారు.

'రైజింగ్ 2047' లక్ష్యాలను సాధించాలి

- ఉన్నతస్థాయి సమావేశంలో సీఎస్ రామకృష్ణారావు



ప్రతిపక్షం స్టేట్‌బ్యూరో, హైదరాబాద్, జనవరి 30: 'తెలంగాణ రైజింగ్ 2047' లక్ష్యాల సాధన దిశగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు మూడు రోజులుగా వివిధ శాఖల పనితీరుపై సమీక్షలు నిర్వహించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు వ్యవసాయం, సహకార, పశుసంవర్ధక, డెయిరీ, మత్స్య, అటవీ, పర్యావరణం, పౌర సరఫరాలు, కార్మిక, ఉపాధి, శిక్షణ, సాధారణ పరిపాలన శాఖలపై ఉన్నతాధికారులతో డా.బి.ఆర్.అంబేద్కర్ సచివాలయంలో సమీక్షించారు. రైతు సంక్షేమం, విత్తనాలు-ఎరువుల సరఫరా, డిజిటల్ క్రాప్ సర్వే, సహకార సంఘాల బలోపేతం, పశువైద్య సేవల విస్తరణ, డెయిరీ ఉత్పత్తి పెంపు, మత్స్యకారుల సంక్షేమం, అటవీ పరిరక్షణ, పర్యావరణ భద్రత, పౌర సరఫరాల వ్యవస్థ పటిష్టతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. ఉపాధి కల్పనకు నైపుణ్యాభివృద్ధి శిక్షణలను పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా అమలు చేయాలని, యువతకు దేశ, విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. అన్ని ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలయ్యేలా నిరంతర పర్యవేక్షణ ఉండాలని సి.ఎస్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు దాన కిషోర్, బిఎండి ఎక్కా, అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, పిసిసిఎఫ్ సువర్ణ, వ్యవసాయశాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, పశుసంవర్ధక శాఖ కార్యదర్శి ఇలంబర్తి, వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపి, మత్స్యశాఖ కమిషనర్ నిఖిల, హార్టీకల్చర్ డైరెక్టర్ యాస్మిన్ బాషా, పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, సాధారణ పరిపాలన శాఖ కార్యదర్శి, ఇ.శ్రీధర్, డైరెక్టర్ సెన్సెస్ భారతీ హోళికెరి, ఐటి శాఖ ప్రత్యేక కార్యదర్శి భవేష్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు.

'సిగాచి' బాధితులకు పరిహారం ఎప్పుడిస్తారు?

- స్పష్టత ఇవ్వండి.. రాష్ట్ర ప్రభుత్వంపై హైకోర్టు అసహనం



ప్రతిపక్షం, స్టేట్ బ్యూరో, హైదరాబాద్, జనవరి 30: సిగాచి ప్రమాద బాధితులకు పరిహారం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తీరుపై తెలంగాణ హైకోర్టు మరోసారి అసహనం వ్యక్తంచేసింది. గత ఏడాది సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచి ఫార్మా కంపెనీలో పేలుడు సంభవించిన ఘటనలో 56 మంది దుర్మరణం పాలయ్యారు. మరో 8 మంది ఆచూకీ లభ్యం కాలేదు. ఇంకో 28 మంది క్షతగాత్రులయ్యారు. సిగాచి ఫార్మా కంపెనీ ప్రమాదంలో మృతి చెందిన 56 మందికి, ఆచూకీ లభించని 8 మందికి, 28 మంది క్షతగాత్రులకు పరిహారం అందించడంతో పాటు, దర్యాప్తు కోసం ప్రత్యేక సిట్ ఏర్పాటు చేయాలని బాబురావు అనే వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ విచారిస్తూ, పరిహారం ఎంత ఇస్తామని చెప్పారు, ఎంత ఇస్తున్నారు, ఎప్పుడు ఇస్తారు అంటూ మండిపడ్డ హైకోర్టు న్యాయమూర్తి పరిహారం పంపిణీకి సంబంధించిన అంశాలపై కంపెనీ వివరణ ఇవ్వాలని, దానికి సంబంధించిన వివరాలను తెలియజేయాలంటూ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు కంపెనీ ప్రకటించిన పరిహారంతో పాటు, చట్టప్రకారం అందాల్సిన పరిహారం వివరాలను సమర్పించాలని ఈపీఎఫ్ హైదరాబాద్ రీజినల్ కమిషనర్, ఈఎస్ఐ డైరెక్టర్, రాష్ట్ర ఔషధ నియంత్రణ మండళ్లను సుమోటో ప్రతివాదులుగా చేర్చి నోటీసులు జారీ చేసిన హైకోర్టు చీఫ్ జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ నోటీసులు ఇచ్చారు.



టీసాట్ డిజిటల్ కంటెంట్ సద్వినియోగం చేసుకోవాలి

- సోషల్ మీడియా ప్లాట్ ఫాం ద్వారా టీ-సాట్ కంటెంట్
- గ్రామీణ ప్రాంత యువతకు ఎంతో ప్రయోజనం
- ఎడ్ సెట్ పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి శ్రీధర్ బాబు

ప్రతిపక్షం స్టేట్‌బ్యూరో, హైదరాబాద్, జనవరి 30: టీసాట్ నెట్వర్క్ ఛానళ్లు ప్రసారం చేసే ఎడ్ సెట్ ప్రసారాల షెడ్యూల్ పోస్టర్‌ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆవిష్కరించారు. సచివాలయంలోని తన ఛాంబర్లో శుక్రవారం టీసాట్ సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డితో కలిసి ప్రసారాల వివరాలు తెలిపే షెడ్యూల్ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడుతూ ఎడ్‌సెట్ లో ఉన్నతమైన ర్యాంకులు సాధించేందుకు టీసాట్ అందించే డిజిటల్ కంటెంట్ ను సద్వినియోగం చేసుకోవాలని, తద్వారా బీఈడీ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్యకు ప్రత్యేక ప్రధాన్యత నిస్తుందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. టీసాట్ కంటెంట్ సోషల్ మీడియా ఫ్లాట్ ఫాం ద్వార అందుబాటులో ఉంటుందని, తద్వారా గ్రామీణ ప్రాంత యువతకు ఎంతో ప్రయోజనం చేకూర్చుతుందన్నారు. తెలంగాణా ప్రభుత్వం నిర్వహించే ప్రతి పోటీ పరీక్షకు టిసాట్ అందించే డిజిటల్ కంటెంట్ ను సద్వినియోగం చేసుకోవాలని, మే నెలలో జరిగే ఎడ్ సెట్ పరీక్ష కోసం అభ్యర్థులను సిద్ధం చేసేందుకు ఫిబ్రవరి రెండవ తేది నుండి మే 11వ తేది వరకూ రోజుకు నాలుగు గంటల పాటు 392 ఎపిసోడ్స్ ప్రసారం చేస్తున్నామన్నారు మంత్రి శ్రీధర్ బాబు .బయాలజీ, ఫిజికల్ సైన్స్, మాథమేటిక్స్, సోషల్ స్టడీస్, ఇంగ్లీష్, తెలుగు సబ్జెక్టులతో 98 రోజుల పాటు టిసాట్ విద్య, నిపుణ ఛానళ్లతో పాటు టిసాట్ యాప్, యూట్యుబ్ లో ప్రసారాలు కొనసాగుతాయి. పోటీ పరీక్షలకు డిజిటల్ కంటెంట్ అందించేందుకు కృషి చేస్తున్న సీఈవో వేణుగోపాల్ రెడ్డిని మంత్రి శ్రీధర్ బాబు అభినందించారు.పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో టిసాట్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ ఎండీ సాధిక్ పాల్గొన్నారు.



'ఉపాధి' చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి

- గ్రామీణ ఉపాధి హామి పరిరక్షణ ఉద్యమం ఐక్య వేదిక

ప్రతిపక్షం, సికింద్రాబాద్, జనవరి 30: జాతీయ గ్రామీణ ఉపాధి హామి చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని, వీబీజీ రామ్ జీ చట్టాన్ని రద్దు చేయాలని గ్రామీణ ఉపాధి హామి పరిరక్షణ ఉద్యమం ఐక్య వేదిక అధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. గాంధీ పేరును తొలగించడాన్ని వ్యతిరేకిస్తూ నిరసన వ్యక్తం చేశారు. నరేగ బచావో దేశ వ్యాప్త పిలుపులో భాగంగా గాంధీ వర్ధంతి సందర్భంగా సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రి ముందు వున్న గాంధీ విగ్రహం ముందు శుక్రవారం ధర్నా నిర్వహించారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాగయ్య మాట్లాడుతూ వామపక్షాల ఒత్తిడి తీసుకవచ్చిన ఎంజీనేరుగా ను రద్దు చేసి బీజేపీ పేదల పొట్టకొడుతుందన్నారు. దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ కూలీలకు పని హక్కులను కల్పించిన మహాత్మ గాంధీ జాతీయ గాంధీ చట్టాన్ని రద్దు చేసి విబి గ్రామ్ జి పేరుతో కేంద్ర ప్రభుత్వం పని హక్కులను హరించరన్నారు.రైతాంగ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రైతాంగం ఐక్య పోరాటం చేసి రద్దు చెసుకున్నారన్నారు రైతుల స్ఫూర్తితో కూలీలు పోరాటం చేసి ఉపాధి హామి పని హక్కులను పరిరక్షించుకోవాలన్నారు.తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.వెంకట్రాములు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 33 కోట్ల కూలీల హక్కులను కాలరాస్తున్న బీజేపీకి వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. ఫిబ్రవరి 2న ఇందిర పార్కు వద్ద నిర్వహించే చలో హైదరాబాదు కు కూలీలు తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్,తెలంగాణ గిరిజన సంఘం నేతలు ఆర్.శ్రీ రాము నాయక్, ధర్మనాయక్,వృత్తి దారుల సంఘం నేతలు ఆశన్న , డీవైఎఫ్ఐ నాయకులు ఆశన్న, డీబీఎఫ్ నాయకులు పులి కల్పన, ఉమ, శారద, బన్నమ్మ రైతు స్వరాజ్య వేదిక నాయకులు హర్ష,నాయకులు ప్రసాద్, పద్మ, కృష్ణ, రాజేష్, నవిన్ తదితరులు పాల్గొన్నారు.



ట్రంప్ ప్రభుత్వం తన బెదిరింపులను ఆపితే చర్చలకు సిద్ధం. ఇరాన్ యుద్ధానికి ఎంత సిద్ధంగా ఉందో, చర్చలకూ అంతే సంసిద్ధంగా ఉంది. అయితే తమ మిస్సైల్ కార్యక్రమంపై మాత్రం రాజీ పడబోం. అమెరికా సైనిక చర్యలకు దిగితే అది ఇరు పక్షాల మధ్య యుద్ధంగా మిగిలిపోదు. మిడిల్ ఈస్ట్ అంతటా ఉద్రిక్తతలకు దారితీస్తుంది.

- ఇరాన్ విదేశాంగ మంత్రి అరాగ్చీ

ఓపెన్ వాయిస్

పశ్చిమాసియాలో అలజడి

పశ్చిమాసియాలో యుద్ధమేఘాలు కమ్ముకుంటున్నాయి. వెనెజువెలా అధ్యక్షుడిని కిడ్నాప్ చేసిన తర్వాత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ యుద్ధ కాంక్షతో రగిలిపోతున్నాడు. ఇప్పటికే ఆర్థిక సంక్షోభంతో రగిలిపోతున్న ఇరాన్‌పై యుద్ధానికి సిద్ధమవుతున్నాడు. ఇప్పటికే ఇరాన్‌కు పలుమార్లు వార్నింగ్ ఇచ్చాడు. ఇక ఇప్పుడు వార్‌కు రెడీ అవుతున్నాడు. ఆయుధాలు మోహరిస్తున్నాడు. ఇప్పటికే పాకిస్తాన్ బలగాలను ఇరాక్ సరిహద్దుకు తరలించాడు. అమెరికా యుద్ధ విమానాలను రెడీ చేశాడు. తాజాగా అమెరికాకు చెందిన అబ్రహం లింకన్ వాహక నౌక ఇటీవల ఇక్కడికి చేరింది. దీనితో పాటు యూఎస్ఎస్ ఫ్రాంక్ ఈ. పీటర్సన్ జూనియర్, యూఎస్ఎస్ స్ప్రూయాన్స్ డెస్ట్రాయర్లు, యూఎస్ఎస్ మిషెల్ మార్ఫీ కూడా ఇరాన్‌కు తరలించాడు. పశ్చిమసియాలో మొన్నటిదాకా ఇజ్రాయిల్, పాలస్తీనా దేశాల మధ్య దాడులు కొనసాగేవి. ఈ రెండు దేశాల మధ్యలోకి ఇరాక్, సిరియా కూడా వచ్చాయి. దీంతో దాడులు మరింత పెరిగిపోయాయి. ఇప్పుడు అక్కడ పరిస్థితులు నెమ్మదిగా మారిపోతున్న వేళ.. పశ్చిమసియాలో మరోసారి యుద్ధ వాతావరణం ఏర్పడింది. అమెరికాకు చెందిన యుద్ధ విమాన వాహన నౌక యుఎస్ఎస్ అబ్రహం లింకన్ పశ్చిమసియాకు చేరుకోవడం కలకలాన్ని కలిగిస్తోంది. దీంతో ఇరాన్ పై అమెరికా దాడులు చేసే అవకాశం ఉందని ప్రచారం మొదలైంది. అబ్రహం లింకన్ యుద్ధ విమాన వాహక నౌక మాత్రమే కాకుండా, యూఎస్ఎస్ ఫ్రాంక్ ఈ పీటర్సన్ జూనియర్, యూఎస్ఎస్ స్ప్రూయాన్స్ డెస్ట్రాయర్లు, యూఎస్ఎస్ మిషెల్ మార్ఫీ వంటి యుద్ధ విమాన వాహక నౌకలు ఇరాన్ సరిహద్దుల్లోకి వెళ్లినట్టు వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే అమెరికాకు చెందిన సెంట్రల్ కమాండ్ ఈ యుద్ధ విమాన వాహక నౌకలు అక్కడికి వచ్చాయని తెలిపింది. ఈ విమానాలు ఇరాన్ సరిహద్దుల్లోని అరేబియా సముద్రంలో ల్యాండ్ అవ్వలేదు. హిందూ సముద్రంలో అవి దిగడం అనేక అనుమానాలకు తావిస్తోంది. ట్రంప్ చేసిన వ్యాఖ్యల తర్వాత అమెరికా సైన్యం భారీగా ఇరాన్ దిశగా వెళ్లడం రకరకాల సంకేతాలు ఇస్తుంది. ట్రంప్ ఆదేశాలు ఇచ్చిన మరుక్షణంలోనే ఇరాన్ మీద అమెరికా దాడి చేసే అవకాశాలు తెలుస్తోంది. మరోవైపు అమెరికాతో ఇరాన్ చర్చలు జరిపే అవకాశం ఉందని అంతర్జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. చర్చలు ముందుకు సాగితే పరిణామాలు వేగంగా మారిపోతాయని అంతర్జాతీయ విశ్లేషకులు చెబుతున్నారు. యూఎస్ సెంట్రల్ కమాండ్ దీనిని నిర్ధారించింది. ప్రాంత స్థిరత్వం, భద్రతా కారణాల దృష్ట్యా ఈ చర్యలు తీసుకున్నామని తెలిపింది. ఈ నౌబల బృందం ఆరబియా సముద్రం సరిహద్దుల్లో మాత్రమే కాక, హిందూ మహా సముద్రంలో కూడా వెళ్లేందుకు సిద్ధమవుతోంది.. ఆందోళనలకు మద్దతుగా నిలబడిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రభుత్వం ఏమైనా కఠిన చర్యలు తీసుకుంటే జోక్యం చేసుకుంటామని హెచ్చరించారు. దీని ఫలితంగా భారీ సైనిక బలగాలను రెడీ చేస్తున్నామని ప్రకటించారు. ఇది రెండు దేశాల మధ్య ఉద్రిక్తాలను మరింత పెంచింది. ఒకవైపు యుద్ధ విమానాలు, నౌకలను మోహరిస్తున్న అమెరికా.. మరోవైపు ఇరాన్ చర్చలకు ముందుకు వస్తే తాము సిద్ధమని అమెరికా అధికారి తెలిపారు. వెనెజువెలాపై సైలెంట్ ఆపరేషన్ సక్సెస్ అయిన తర్వాత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ యుద్ధ కాంక్షతో రగిలిపోతున్నాడు. ఈ క్రమంలో ఇరాన్‌లో ఆర్థిక సంక్షోభంతో ప్రజలు నిరసనలు తెలుపుతున్నారు. దీనిని ఆసరాగా చేసుకుని ఇరాన్‌పై యుద్ధానికి సిద్ధమవుతున్నాడు. ఖమేనీ ప్రభుత్వాని మార్చడమే లక్ష్యంగా పెట్టుకున్నాడు, ఈమేరకు హెచ్చరికల మీద హెచ్చరికలు చేస్తున్నాడు. దీంతో నిరసనకారులు కూడా అమెరికావైపు ఆశగా చూస్తున్నారు. గతంలో ఒకసారి దాడి చేసిన అమెరికా ఈసారి పూర్తిస్థాయి యుద్ధానికి సిద్ధమవుతోంది. అమెరికా అబ్రహం లింకన్ యుద్ధ నౌకను ఇరాన్ దిశగా పంపుతోంది. శుక్రవారానికి సిద్ధంగా ఉండాలని ఇరాన్ నౌకలను అడ్డుకోవాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఇజ్రాయెల్ దళాలు కూడా అలర్ట్‌లో ఉన్నాయి. దీంతో అమెరికా ఇరాన్ డోమ్ యాక్టివేట్ చేసి, ఎయిర్ స్ట్రైక్‌లకు సిద్ధపడుతోంది. అమెరికాతో కలిసి దాడికి ఇజ్రాయెల్ కూడా రెడీ అయింది. భూమిపై నుంచి దాడులు చేయకుండా ఎయిర్ స్ట్రైక్‌లు చేయాలని అమెరికా భావిస్తోంది. భూతల దాడులు చేస్తే ఐఆర్‌జీసీ అడ్డుకుంటుంది. అమెరికా సైనికులను చంపే ప్రమాదం ఉంది. అందుకే అమెరికా ఐఆర్‌జీసీని తీవ్రవాద సంస్థగా ప్రకటించింది. ప్రపంచ దేశాలతోనూ ప్రకటింపజేసి ఇరాన్‌పై దౌత్యపరమైన ఒత్తిడి పెంచింది. తాజా పరిణామాల నేపథ్యంలో చైనా సంచలన ప్రకటన చేసింది. ఇరాన్‌పై యుద్ధం చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కొనాల్సి ఉంటుందని హెచ్చరించింది. పాలస్తీన, గత ఇరాన్ దాడుల సమయంలో ఇలాంటి స్టేట్‌మెంట్‌లు జారీ చేసింది. అయినప్పటికీ, ఇరాన్‌కు సరైన మద్దతు ఇవ్వకుండా బెదిరింపులకు మాత్రమే దిగుతోంది. ఈ టెన్షన్ చమురు ధరలు, గ్లోబల్ ట్రేడ్‌ను ప్రభావితం చేస్తాయి. చైనా హెచ్చరిక అమెరికా వ్యూహాలను ప్రశ్నిస్తూ, మధ్యప్రాచ్య స్థిరత్వానికి సవాల్‌గా మారింది. దౌత్య ప్రయత్నాలు ఫలిస్తాయా అనేది ఆసక్తికరం. టెహ్రాన్‌కు చర్చలు సాగించేందుకు అవసరమైన అడుగులు ఇప్పటికే తెలుసని చెప్పారు. మొత్తంగా పశ్చిమాసియాలో మళ్లీ అలజడి మొదలైంది.

ప్రతిపక్షం
హైదరాబాద్
శనివారం
31.01.2026

'సమసమాజ స్వాప్నిక వేగుచుక్క' గద్దర్

నేడు గద్దర్ భౌతికంగా లేకున్ననూ ఆయన తన పాటల ద్వారా ప్రతినిత్యం పల్లవిస్తూనే ఉన్నారు. 'బతుకే ఒక పోరాటం' అని నినదించి సమసమాజ స్థాపన కోసం అనునిత్యం ఉద్యమించిన గద్దర్ అశేష జనం గుండె చప్పళ్లలో ప్రతిధ్వనిస్తూ 'సమసమాజ స్వాప్నిక వేగుచుక్క'గా తరతరాలు ప్రభవిస్తూనే ఉంటారు



జె.జె.సి.పి. బాబూరావు
94933 19690

గద్దర్ అనే మారుపేరుతో ప్రాచుర్యం పొందిన 'గుమ్మడి విఠల్ రావు' అనే ఒక సామాన్యమైన మానవుడు మెదక్ జిల్లా తూప్రాన్ గ్రామంలోని అంటరాని దళిత కుటుంబంలో గుమ్మడి లచ్చుమమ్మ, గుమ్మడి శేషయ్య అనే దంపతులకు 1948, జనవరి 31 నాడు జన్మించారు. విఠల్ ఆరోయేట వచ్చే వరకు మట్టి వాసనలు గుబాలించే పల్లె పదాలు మరియు జానపద పాటలు బాగా పాడే తల్లి లచ్చుమమ్మని చూసి జానపద బాణీలను బాగా అనుకరించారు. అంబేద్కర్ ప్రబోధించిన ఆత్మగౌరవ, సామాజిక మరియు న్యాయ పోరాటాలతో తండ్రి శేషయ్య తీవ్రంగా ప్రభావితులైన తీరు విఠల్ ని ఎంతగానో ఆకర్షింపజేసింది. విఠల్ పాఠశాల జీవితం 'బతుకే ఒక పోరాటం' అనే విధంగా సాగింది. తూప్రాన్ తాలుకాలో హెచ్.ఎస్.సి పాసైన తొలి దళిత విద్యార్థిగా విఠల్ పేరు పొందారు. తర్వాత సైఫాబాద్ లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో పియుసి (ఎంపిసి) లో 77 శాతం మార్కులతో డిస్టింక్షన్ ని సాధించారు. 1968 లో ఉస్మానియా ఇంజినీరింగ్ కాలేజ్ లో సీటు సాధించి సరికొత్త చరిత్రని సృష్టించారు. అయితే ఆర్థికపరమైన సమస్యల కారణంగా ఆయన ఆ ఇంజనీరింగ్ కోర్స్ ని మధ్యలోనే వదిలేసి ప్రభుత్వ క్షేత్ర ప్రచార శాఖలో కుటుంబ నియంత్రణ బుర్రకథలు చెప్పారు. అలా ప్రభుత్వం 75 రూపాయలు ఇస్తే బుర్రకథ దళ సభ్యులందరూ సమానంగా పంచుకునేవారు. వందలాది సార్లు చెప్పిన అంబేద్కర్ బుర్రకథ, అల్లూరి సీతారామరాజు బుర్రకథలు ఆయన భావాలకు దారి చూపాయి. ఈ క్రమంలోనే విఠల్ కి 'ఆర్ట్స్ లవర్స్' అనే ప్రగతిశీల సాంస్కృతిక సంస్థ వ్యవస్థాపకులు బి.నరసింగరావు కళా సాన్నిహిత్యం లభించడంతో ఆయన 1970 లో ఆ ఆర్ట్ లవర్స్ సంస్థలో చేరారు. ఆ ఆర్ట్ లవర్స్ లో ఒక సందర్భంలో వచ్చిన కళ ఎవరి కోసం? అనే చర్చ ఫలితంగా 'కళ ప్రజల కోసం' అనే అంతిమ సమాధానం విఠల్ ని ఎంతగానో ప్రభావితం చేసింది. 'ప్రజలను జాగృతం చేసే కళకు అంకితమవ్వాలి' అని నిర్దేశించుకున్న విఠల్ తన పాటల బాణీలను ప్రజల కోసం రూపొందించాడు. క్రమంగా గుమ్మడి విఠల్ 'గద్దర్'గా పరిణామం చెందారు. నక్సల్బరీ, శ్రీకాకుళ పోరాటాలు నిర్వహిస్తున్న సమసమాజ పోరాటాలు, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జరుగుతున్న అభ్యుదయ ఉద్యమాలు, ప్రత్యేక తెలంగాణ ఉద్యమ చైతన్యం, చైనాలో జరుగుతున్న సాంస్కృతిక విప్లవం చైతన్యం, జాతీయంగాను, అంతర్జాతీయంగాను సోషలిస్ట్ శిబిరాలు ఏర్పడడం మొదలైన సంఘటనలు అన్ని గద్దర్ ని విప్లవోద్యమం వైపు పయనింపజేయడానికి దోహదపడ్డాయి. నక్సల్బరీ, శ్రీకాకుళం పోరాటాలు లవర్స్ సంస్థని క్రమంగా 'జనానాట్యమండలి'గా రూపొందించాయి. అలా జనానాట్యమండలి వెలుగులో గద్దర్ అంబేద్కరిజం నుండి క్రమంగా 'మార్క్సిజం లెనినిజం మావో ఆలోచనా విధానం' దిశగా పరివర్తన చెందారు. అలా గద్దర్ 1973 నుండి పాటలు రాస్తూ జననాట్యమండలికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. గద్దర్ 1975 లో సికింద్రాబాద్ లోని వెస్ట్ మారేడుపల్లిలో గల కెనరా బ్యాంక్ లో ఉద్యోగంలో చేరి 1992 లో అప్పటి పీపుల్స్ వార్ పార్టీ నిర్ణయం మేరకు ఆ ఉద్యోగానికి రాజీనామా చేసి పూర్తికాలపు జనానాట్యమండలి సభ్యుడిగా కొనసాగారు. 198589 వరకు పూర్తిగా ఆట పాట మాట బంద్ కావడంతో జననాట్యమండలి బహిరంగంగా పనిచేయని విషమ పరిస్థితులు తలెత్తడంతో గద్దర్ అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. 1990, ఫిబ్రవరి 18 వ తేదీన హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల



సమావేశంతో గద్దర్ తిరిగి బహిరంగ జీవితంలోకి ప్రవేశించారు. 1995 లో పీపుల్స్ వార్ పార్టీ గద్దర్ ని పార్టీ నుండి బహిష్కరించింది. కాని తర్వాతి క్రమంలోపార్టీ ముందుకు పోవడంలో గొప్ప పాత్ర వహించి అవగాహనను సవరించుకొని తాను ఆలోచనా విధానాన్ని మార్చుకున్నానని ఆయన పేర్కొనడంతో పీపుల్స్ వార్ పార్టీ ఆయనను తిరిగి పార్టీలోకి చేర్చుకోవడం గమనార్హం. 1995 లో ప్రత్యేక తెలంగాణ ఉద్యమం ఊపందుకోవడంతో గద్దర్ తెలంగాణ రాష్ట్ర సాధన ఆవశ్యకతను తెలియజేస్తూ పాలకుల దోపిడీ, దౌర్జన్యాలను, అణచివేతలు మరియు తెలంగాణ వనరులు మొదలైన వాటి గురించి పాటలు రాసి పాడారు. అన్ని మార్క్సిస్ట్ లెనినిస్ట్ పార్టీలు తెలంగాణను వ్యతిరేకించినప్పుడు ఒకే ఒక్క పీపుల్స్ వారి పార్టీ తెలంగాణను సమర్థించినప్పుడు ఆయన ఆ పీపుల్స్ వార్ పార్టీ వాయిస్ ద్వారా ప్రత్యేక తెలంగాణ తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లారు. మృతదేహాల స్వాధీన కమిటీ కన్వీనర్ గద్దర్ బాధ్యతలు నిర్వహిస్తున్న క్రమంలో ఒక దశలో 'పాడెపై పడుకొని మృతదేహాలను అప్పగించేదాకా కదిలేది లేదు' అని పేర్కొనడం గమనార్హం. 'ఎన్ కౌంటర్ లు అన్నీ రాజకీయ హత్య'లే అనే స్థాయికి గద్దర్ నినాదాన్ని ముందుకు తీసుకెళ్లారు. అమరవీరుల బంధుమిత్రుల కమిటీ లేని కాలంలో గద్దర్ అమరవీరుల కుటుంబాలకు వెన్నుదన్నుగా నిలిచారు. న్యాయవాదులు కోర్టులలో పోరాటం చేస్తే గద్దర్ బూటకపు ఎన్ కౌంటర్ లకు వ్యతిరేకంగా ఉద్యమించి విజయం సాధించారు. 1997, ఏప్రిల్ 6 వ తేదీ నాడు అగంతకులు గద్దర్ పై కాల్పులు జరపడంతో ఆయన తృటిలో తప్పించుకొని మృత్యువుని జయించి తనపై జరిగిన దాడికి ఏమాత్రం వెనుకంజ వేయకుండా విప్లవోద్యమంలో మరింతగా మమేకమై ముందుకు సాగారు. 1998 లో అఖిల భారత విప్లవ సాంస్కృతిక సమాఖ్య ప్రధాన కార్యదర్శిగా గద్దర్ ఎన్నుకోబడ్డారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, నక్సలైట్ పార్టీల మధ్య జరిగిన శాంతి చర్చలలో గద్దర్ తనవంతు పాత్రని నిర్వహించారు. 2004 చివరి నుండి గద్దర్ తెలంగాణ సాంస్కృతిక ఉద్యమంలో మమేకమై 'ధూమ్ ధామ్'కి గైడెన్స్ అందించారు. 2007 లో గద్దర్ గౌరవ అధ్యక్షులుగా 'తెలంగాణ సాంస్కృతిక సమాఖ్య' ఆవిర్భవించింది. 2007, ఫిబ్రవరి 2 నాడు గద్దర్ హైదరాబాద్ లోని అసెంబ్లీ అమరవీరుల స్మారక స్థూపం నుండి 'శాంతియాత్ర'ని ప్రారంభించి రాజకీయ నాయకుల శాంతి యాత్రల కన్నా భిన్నంగా అన్ని వర్గాల ప్రజలను ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఒకే వేదిక మీదికి తీసుకురావడంలో ఆయన సఫలీకృతం అయ్యారు. కుల పోరాటం వర్గ పోరాటంలో భాగం అని విశ్వసించి మార్క్సిస్ట్ లెనినిస్ట్ మావో సిద్ధాంతాల తాత్విక దృక్కోణాలతో పురోగమించిన గద్దర్ తాను చైర్మన్ గాను 2010, అక్టోబర్ 9 నాడు హైదరాబాద్ లో 'తెలంగాణ ప్రజా ఫ్రంట్' ఆవిర్భవించింది. ఆ తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఆవిర్భావం నాడే 'ఉద్యమాలు కాదు. ఎన్నికలు కూడా ఉండాలి' అని పేర్కొంటూ ఒక విప్లవ పార్టీ ఫ్రంట్ ని చీల్చాలి అని కుట్ర చేసిననూ గద్దర్ వాటన్నింటినీ సమర్థవంతంగా ఎదుర్కొని ముందుకు సాగారు. 'ఉద్యమాల ద్వారానే తెలంగాణ వస్తుంది' అనే గీటురాయికి ఆయన నాయకత్వం వహించి మొత్తం నక్సలైట్ ఉద్యమంలో తిరిగిన దానికంటే ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కొన్ని లక్షల కిలోమీటర్లు తిరిగి ప్రదర్శనలు ఇచ్చి ప్రజలను చైతన్యవంతులను చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక గద్దర్ సామాజిక తెలంగాణ సాధన కోసం ఉద్యమించారు. కాలక్రమంలో ఆయన ప్రజాస్వామ్య బాటలో అడుగులు వేసి ఓటు హక్కుని నమోదు చేసుకున్నారు. ఆయన రాజకీయ పార్టీ స్థాపనలో భాగంగా రిజిస్ట్రేషన్ కోసం ఎన్నికల కమీషన్ కి దరఖాస్తుని సమర్పించారు. తదనాంతర కాలంలో ఆయన ఆరోగ్య సమస్యలతో ఆసుపత్రిలో చేరి 2023 ఆగస్టు 6 నాడు అమరుడు కావడం విషాదకరం. ఆయన మరణం సాహిత్య, సాంస్కృతిక రంగాలకు మరియు పీడిత ప్రజానీకానికి తీరని లోటుని కలిగిస్తూనే ఉంది. నేడు గద్దర్ భౌతికంగా లేకున్ననూ ఆయన తన పాటల ద్వారా ప్రతినిత్యం పల్లవిస్తూనే ఉన్నారు. 'బతుకే ఒక పోరాటం' అని నినదించి సమసమాజ స్థాపన కోసం అనునిత్యం ఉద్యమించిన గద్దర్ అశేషజనం గుండె చప్పుళ్లలో ప్రతిధ్వనిస్తూ 'సమసమాజ స్వాప్నిక వేగుచుక్క'గా తరతరాలు ప్రభవిస్తూనే ఉంటారు.

(జనవరి 31 గద్దర్ 78 వ జయంతి సందర్భంగా)

(వ్యాస రచయిత రీసెర్చ్ స్కాలర్)

మ్యాప్ తయారీకి 1580 మైళ్లు నడిచిన పండిట్




యేచన్ చంద్ర శేఖర్
8885050822

చరిత్రలో ఇప్పటికీ మిగిలి ఉన్న అత్యంత పురాతన మ్యాప్స్ లేదా పటాలకు ఉదాహరణగా క్రీపూ 25,000 సంవత్సరాల నాటి గుహ చిత్రాలు మరియు చెక్కడాలను పేర్కొనవచ్చు. బ్రిటిష్ ఇండియా వలసవాద కాలంలో ఆసియా ఖండపు అన్వేషణ చరిత్ర రంగంలో కొంత పరిశోధన జరిగగా ఇతరులతో పోలిస్తే నేటికీ భారతీయ అన్వేషకుల పేర్లు అంతగా వెలుగుచూడలేదు. అదే కాలానికి చెందిన పండిట్ నైన్ సింగ్ రావత్ భారతదేశపు గొప్ప 19వ శతాబ్దపు అన్వేషకులలో (ఎక్స్ ప్లోరర్) ఒకరిగా మరియు హిమాలయాలు, టిబెట్‌లోని విశాలమైన, నిషేధిత ప్రాంతాలను బ్రిటిష్ సర్వే ఆఫ్ ఇండియా కోసం మ్యాపింగ్ చేసిన ఒక మార్గదర్శక "మ్యాప్ మ్యాన్"గా ప్రసిద్ధి చెందారు. టిబెటన్ సన్యాసి వేషంలో, ఆయన కేవలం కాలి నడకన తన కాలి అడుగులను లెక్కించడం ద్వారా నలభై రెండు వేల మైళ్లకు పైగా ప్రమాదకరమైన భూభాగాన్ని కొలవడం మనకు ఆశ్చర్యం కలిగిస్తుంది. ఆయన టిబెట్ స్వయంప్రతిపత్తి ప్రాంత రాజధాని ప్రాంతమైన లాసా యొక్క మొదటి కచ్చితమైన ప్రదేశాన్ని లెక్కించడంతో పాటు బ్రహ్మపుత్ర నదిని సర్వే చేశారు. "గ్రేట్ గేమ్"లో (మధ్య ఆసియాలోని ప్రాంతాలను రష్యా ఆక్రమిస్తే, బ్రిటిష్ ఇండియా భద్రతకు ముప్పు కలిగిస్తుందని భయపడిన బ్రిటిష్‌గూఢచర్యం, మ్యాపింగ్, సర్వేయింగ్, రహస్య కార్యకలాపాల నిర్వహణ) భాగంగా, టిబెట్ మరియు మధ్య ఆసియాను మ్యాప్ చేసిన మొదటి స్థానిక సర్వేయర్లలో ఆయన ఒకరు. బ్రిటిష్ వారు వీరిని 'పండిట్లు' అని పిలిచేవారు.

మానవ పెడోమీటర్

పెడోమీటర్ అనేది నడుము బెల్ట్ మీద ధరించే పేజర్‌పరిమాణ చిన్న పరికరం. ఇది అది ధరించిన వ్యక్తి యొక్క శారీరక కదలికల ఆధారంగా సదరు వ్యక్తి తీసుకునే అడుగుల సంఖ్యను నమోదు చేస్తుంది. అయితే నైన్ సింగ్ రావత్ మాత్రం అలాంటి పరికరం ఏదీ ధరించకుండానే దూరాన్ని ఖచ్చితంగా కొలవడానికి, తన ప్రతి అడుగు సరిగ్గా 31.5 అంగుళాలు ఉండేలా నిర్ధారించడానికి కఠినమైన శిక్షణ పొందాడు. అలాగే ప్రతి 100 అడుగులను గుర్తించేందుకు రోసరీని (పూసలతో కూడిన జపమాల) ఉపయోగించి ఒక్కో పూసను 100 అడుగులుగా గణించేవాడు. అక్షాంశ రేఖాంశాలను (లాంగిట్యూడ్ మరియు ల్యటిట్యూడ్) గణించేందుకు, ఎత్తును నిర్ధారించడానికి తరచుగా సెక్స్టంట్‌ను మోసుకెళ్ళడంతో పాటు టిబెటన్ అధికారులు తనను ఒక బ్రిటిష్ ఇండియా సర్వేయర్‌గా గుర్తించకుండా ఉండేందుకు అతను తన దిక్సూచి (కంపాస్), థర్మామీటర్ మరియు సెక్స్టంట్‌ను బౌద్ధ ప్రార్థన చక్రంలో దాచిపెట్టుకుని నడక సాగించేవాడు. ప్రామాణిక కొలతలతో సాటిలేని విధంగా ఆయన కాలినడకన 1,200 మైళ్ళకు పైగా దూరాన్ని మ్యాప్ చేశారు. టిబెట్‌లో ఇంత విస్తృతమైన పరిశోధనలు చేపట్టిన మొదటి భారతీయ అన్వేషకులలో ఒకరిగా గుర్తింపు పొందిన రావత్, ప్రమాదకరమైన భూభాగం మరియు అనూహ్య వాతావరణం వంటి భయంకరమైన సవాళ్లను ఎదుర్కొన్నాడు. అతని వివరణాత్మక పరిశీలనలు మరియు ఖచ్చితమైన గమనికలు గతంలో సాధించలేని ఆసియా భౌగోళికం గురించి లోతైన అవగాహనను అందించాయి.



ప్రత్యర్థుల సహకారం

అతను బ్రిటిష్ సర్వేయర్ల కోసం ('పండిట్'గా) పనిచేసినప్పటికీ, అతని కొలతలు పూర్తి ఖచ్చితత్వంతో ఉండేవి. అతని పట్ల అంతగా సానుకూల దృక్పథం లేని సహచరులు సైతం అతని పనిని హర్షించడం గమనార్హం. జీవించి ఉన్న మరే ఇతర వ్యక్తి కూడా ఆసియా పటానికి పండిట్ నైన్ సింగ్ రావత్ అందించినంత విలువైన సమాచారాన్ని జోడించలేరని స్కాటిష్ భౌగోళిక శాస్త్రవేత్త కల్నల్ హెన్రీ యూల్ కితాబు ఇవ్వడం ఆయన ప్రామాణికతను తెలియచేస్తుంది. లాసాలోని కాశ్మీరీ వ్యాపారులు అతని నిజమైన గుర్తింపును కనుగొన్నప్పటికీ, వారు అతని గురించి అధికారులకు నివేదించలేదు. అంతేకాదు, అతను డబ్బు అవసరం కోసం తన గడియారాన్ని తాకట్టు పెట్టవలసి వచ్చిన సందర్భంలో సైతం అతనికి సహాయం చేశారు.

గుర్తింపు:

ప్రామాణిక కొలతలతో సాటిలేని విధంగా కాలినడకన 1,200 మైళ్ళకు పైగా దూరాన్ని మ్యాప్ చేసిన పండిట్ నైన్ సింగ్ రావత్, 1868లో రాయల్ జియోగ్రాఫికల్ సొసైటీ నుండి ప్రతిష్టాత్మకమైన బంగారు పతకాన్ని అందుకున్న మొట్ట మొదటి భారతీయుడు. గ్రేట్ ట్రిగనోమెట్రిక్ సర్వేకు ఆయన చేసిన గణనీయమైన సేవలకు గుర్తుగా భారత ప్రభుత్వం 2004లో ఆయన పేర ఒక తపాలా బిళ్ళను విడుదల చేసింది. ఆసియా ఖండం మ్యాప్‌కు సంబంధించి అత్యంత విలువైన మరియు కచ్చితమైన వివరాలను అందించినప్పటికీ చరిత్రలో మరుగున పడిన వీరుడిగా ఆయనను తరచుగా పేర్కొంటారు. అతను కేవలం సగటు అర్హత కలిగిన స్థానిక ఉద్యోగుల సమూహంలో ఒక సాధారణ వ్యక్తి కాదు. అతని సునిశిత పరిశీలనలు ఆసియా పటానికి విలువైన సమాచారాన్ని జోడించడంతో పాటు ప్రామాణికమైన ప్రయాణ గ్రంథ రూపకల్పనకు తోడ్పాటునందించింది. నిర్దేశించని హిమాలయ మరియు టిబెటన్ ప్రాంతాలను మ్యాప్ చేయడం, కీలకమైన భౌగోళిక సమాచారాన్ని అందించడం ద్వారా ఆయన ఆధునిక భారతదేశానికి గణనీయంగా సహాయం చేశాడు. వ్యాపారిగా మారువేషంలో, దూరాలను కొలవడానికి, లాసాను మ్యాప్ చేయడానికి మరియు త్సాంగ్పో నదిని గుర్తించడానికి అతను రహస్య సర్వే పద్ధతులను ఉపయోగించాడు. ఇది ఆధునిక ప్రాంతీయ మ్యాపింగ్ మరియు సరిహద్దు అవగాహనకు ప్రాతిపదికగా నిలుస్తుంది. భారతదేశం మరియు టిబెట్ మధ్య వేల కిలోమీటర్ల వాణిజ్య మార్గాలను రావత్ ఖచ్చితమైన కార్టోగ్రఫీతో మ్యాప్ చేశాడని, అందులో వ్యత్యాసం కేవలం 0.4 శాతం మాత్రమే ఉన్నట్లు ఆ తరువాత చేపట్టిన అధ్యయనాలలో తేలింది. ఇది ప్రస్తుత భౌగోళిక సర్వేలకు సహాయపడింది. ఆయన లాసా యొక్క ఖచ్చితమైన స్థానాన్ని, ఎత్తును నిర్ణయించదాంతో పాటు ప్రాంతీయ అవగాహనకు అవసరమైన బ్రహ్మపుత్ర నది మూలాన్ని సర్వే చేశారు.

వ్యక్తిగతం:

అక్టోబర్ 21, 1830న బ్రిటిష్ ఇండియాలోని మిలాం గ్రామం (ప్రస్తుతం ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని ఇండోనేపాల్ సరిహద్దు జిల్లా అయిన పితోరాగఢ్‌లోని జోహార్ ప్రాంతం) జన్మించిన పండిట్ నైన్ సింగ్ రావత్ ఫిబ్రవరి 1, 1882లో తన 51 ఏళ్ళ వయసులో ఉత్తరప్రదేశ్ లోని మొరాదాబాద్ లో మరణించారు.

(వ్యాస రచయిత మాజీ రాష్ట్ర కార్యదర్శి
ది భారత్ స్కౌట్స్ & గైడ్స్, తెలంగాణ)

నిజాయితీకి నిలువెత్తు సాక్ష్యం ఫజుల్ జీ



రౌతు రమేశ్ కుమార్
8074110474

హుస్నాబాద్ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన జర్నలిస్టు ఫజుల్ రెహమాన్ జీ. సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్ మండలం అంతకపేట అనే మారుమూల గ్రామంలో ఒక సాధారణ కుటుంబంలో జన్మించిన ఫజుల్ రెహమాన్ జీ జీవితం అసాధారణం. నాలుగు దశాబ్దాల పాటు జర్నలిజాన్ని తన జీవిత లక్ష్యంగా మలుచుకుని, విలేకరి స్థాయి నుంచి ఎడిటర్ స్థాయి వరకు ఎదిగిన ఆయన ప్రయాణం అనేకమందికి స్ఫూర్తిదాయకం. సాదాసీదా వ్యక్తిత్వం, నిర్మలమైన మనసు, అపారమైన సామాజిక స్పృహ - ఇవే రెహమాన్ జీని ప్రత్యేకంగా నిలిపాయి. హుస్నాబాద్ ప్రాంత ప్రజల కష్టనష్టాలు, బాధలు, అన్యాయాలు ఆయన కలానికి అంశాలయ్యాయి. అధికారంలో ఎవరు ఉన్నా, ప్రతిపక్షంలో ఎవరు ఉన్నా భయపడకుండా నిజాన్ని నిర్భయంగా రాయడం ఆయన జర్నలిజానికి చిరునామాగా నిలిచింది. సమాన్య ప్రజల గొంతుకగా మారిన జర్నలిస్టుగా, పీడిత వర్గాల సమస్యలను నిస్సంకోచంగా వెలుగులోకి తీసుకువచ్చిన ఆయన, ప్రజల హృదయాల్లో అపూర్వమైన ఆదరాభిమానాలు సంపాదించారు. వార్త రాయడం మాత్రమే కాకుండా, సమాజాన్ని చైతన్యవంతం చేయడమే తన పాత్రగా భావించిన జర్నలిస్టు ఆయన. ప్రాంత అభివృద్ధికి పరోక్షంగా అయినా సేవ చేయాలన్న సంకల్పంతో "స్ఫూర్తి" అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించి, హుస్నాబాద్ అభివృద్ధికి తనవంతు పాత్ర పోషించారు. చిన్నా-పెద్దా తేడా లేకుండా చిరునవ్వుతో పలకరిస్తూ, ప్రతి ఒక్కరిలోనూ ఆత్మీయతను నింపే స్వభావం ఆయనను ప్రజలకు మరింత చేరువ చేసింది. అనారోగ్య కారణాలతో ఫజుల్ రెహమాన్ జీ అకాలంగా కన్నుమూయడం హుస్నాబాద్ ప్రాంతానికి తీరని లోటు. "ఆయన ఇక లేరు" అనే వాస్తవాన్ని ప్రజలు ఇప్పటికీ జీర్ణించుకోలేకపోతున్నారు. ఆయన స్థాపించి, నడిపిన ప్రతిపక్షం దినపత్రిక - ఆయన ఆశయాలకు అనుగుణంగా అధికార-ప్రతిపక్ష భేదం లేకుండా ప్రజాపక్ష పాత్రను కొనసాగించడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అవుతుంది. ఫజుల్ రెహమాన్ జీ అంతిమయాత్రలో సహచరులు, అభిమానులు, రక్తసంబంధీకులు, అధికార-ప్రతిపక్ష నాయకులు, జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఆ దృశ్యం ఆయన ప్రజల్లో సంపాదించుకున్న గౌరవానికి సాక్ష్యంగా నిలిచింది. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు, రచయిత, ప్రతిపక్షం నెట్‌వర్క్ ఇంచార్జ్ మైసా రెడ్డి గారు నాతో మాట్లాడుతూ "రెహమాన్ జీ ఇక లేరు అన్న విషయం ఎంతో బాధ కలిగించింది. ఆయన సజీవంగా ఉన్నప్పుడు కలవలేకపోయినందుకు మనసు భారంగా ఉంది.



ఆయన దేహాన్ని హనుమకొండలోని లస్కర్ సింగారం తీసుకొచ్చారని తెలిసి, నా మిత్రులతో కలిసి శ్రద్ధాంజలి ఘటించాను. ఆయన కుమారులను కలిసి ఓదార్చిన ఆ క్షణాలు జీవితాంతం మరువలేనివి" అని తన మనోవేదనను పంచుకున్నారు. సామాన్య ప్రజల కష్టనష్టాలను తన కళ్లతో చూసి, తన మనసుతో అనుభవించి, తన కలంతో సమాజానికి అర్పించిన జర్నలిస్టు ఫజుల్ రెహమాన్ జీ. ఆయన జీవితం ప్రతి జర్నలిస్టుకు ఒక పాఠం, ఒక మార్గదర్శకం, ఒక దీపస్తంభం. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే.. ఆయన నడిచిన బాటలో నడవడమే మన మందరం ఆయనకు అర్పించే అత్యున్నత నివాళి.

(వ్యాసకర్త, దళిత బహుజన ఫ్రంట్
తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు)

రచయితలకు మనవి

ప్రతిపక్షం ఎడిట్ పేజీ 'ఓపెన్ వాయిస్'కు, సాహిత్య పేజీ 'బహుళ'కు తమ రచనలు పంపగోరువారు ఈ కింది చిరునామాకు పంపించగలరు. వీలును బట్టి ప్రచురించగలము. పుస్తక సమీక్షలు మా చిరునామాకు పోస్టు ద్వారా గాని, కొరియర్ ద్వారా గాని రెండు పుస్తకములు తప్పక పంపించగలరు.

రచనలు పంపాల్సిన చిరునామా

ppbahula@gmail.com
9010223917

ADRESS
Editor,
Prathipaksham,
Telugu Daily
8-1-284/OU/521/7/9,
OU Colony,
Shaikpet,
Hyderabad,
Telangana
500008



ప్రాంతీయం





ముగిసిన నామినేషన్ల పర్వం

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో, హైదరాబాద్, జనవరి 30: తెలంగాణ మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. చివరి రోజు భారీగా నామినేషన్లు దాఖలయ్యాయి. మున్సిపల్ వార్డులు, కార్పొరేషన్ల డివిజన్లకు సంబంధించిన అభ్యర్థులు పోటాపోటీగా ర్యాలీలు తీస్తూ నామినేషన్లు దాఖలు చేశారు. కొన్ని మున్సిపాలిటీల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులను ఖరారు చేయడంతో అలకలు, బుజ్జగింపులు కనిపించాయి. రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలకు, 7 కార్పొరేషన్లకు ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం 2వేల 996 వార్డుల్లో 8వేల 203 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయనున్నారు. ఎన్నికల కోసం 16వేల 31 వేల బ్యాలెట్ బాక్సులను సిద్ధం చేయబోతున్నారు. మొత్తం 52 లక్షల 43 వేల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోబోతున్నారు. రేపు నామినేషన్ల పరిశీలన ఉంటుంది. ఫిబ్రవరి 3వ తేదీన తుది అభ్యర్థుల జాబితా విడుదల చేయబోతున్నారు. అలాగే ఫిబ్రవరి 11న పోలింగ్, ఫిబ్రవరి 13న కౌంటింగ్ నిర్వహిస్తారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగనుంది.మూడు రోజుల పాటు (జనవరి 28, 29, 30 తేదీలలో) నామినేషన్ల స్వీకరణ జరిగింది. మొదటి రోజు 7,080 మంది అభ్యర్థులు 7,403 నామినేషన్లు దాఖలు చేశారు. రెండో రోజు 7వేల 980 మంది అభ్యర్థులు 8వేల 326 నామినేషన్లు దాఖలు చేశారు. చివరి రోజు కూడా పెద్ద ఎత్తున నామినేషన్లు దాఖలయ్యాయి. అన్ని ప్రధాన రాజకీయ పార్టీలతో (కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ) పాటు లెఫ్ట్ పార్టీల అభ్యర్థులు, ఇండిపెండెంట్ అభ్యర్థులు కూడా పెద్ద ఎత్తున నామినేషన్లు వేశారు. రేపు స్క్రూట్నీ ఉంటుంది. రిజెక్ట్ అయిన అప్లికేషన్లకు సంబంధించి ఫిబ్రవరి 1వ తేదీన అపీల్ కి వెళ్లొచ్చు. 2వ తేదీన అప్పీల్ కి సంబంధించి డిస్పోజల్ ఉంటుంది. 3వ తేదీన ఫైనల్ లిస్ట్ ప్రకటిస్తారు. పోటీలో ఉన్న వారి జాబితా అనౌన్స్ చేస్తారు. 9వ తేదీ సాయంత్రం వరకు ప్రచారం చేసుకోవచ్చు.



గిరిజన విద్యార్థుల ఉత్తీర్ణతే లక్ష్యం

- **గుండాల మండలంలో ఐటిడిఏ పీఓ బి.రాహుల్ తనిఖీలు**

ప్రతిపక్షం, గుండాల, జనవరి 30: గుండాల మండలంలోని ఈఎంఆర్ఎస్,గురుకుల కళాశాల, గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాల, బాలుర వసతి గృహం, మామకన్నులోని ఆశ్రమ పాఠశాలలను ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ శుక్రవారం సందర్శించారు.విద్యార్థులకు అందుతున్న వసతి సౌకర్యాలు, భోజన ఏర్పాట్లు, చదువుకు సంబంధించిన అంశాలపై విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, ఈఎంఆర్ఎస్, వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు చదువుతో పాటు మెరుగైన వసతి సౌకర్యాలు, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ తెలిపారు. అదేవిధంగా పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులను ఇండ్లకు పంపకూడదని,ఉపాధ్యాయులు సెలవులు పెట్టకుండా రాత్రి స్టడీ అవర్స్ నిర్వహిస్తూ సబ్జెక్టుల్లో వెనుకబడిన పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. విద్యార్థులు సందేహాలను వెంటనే ఉపాధ్యాయుల ద్వారా నివృత్తి చేసుకోవాలని, ఉద్దీపకం వర్క్‌బుక్ నిర్వహణ సక్రమంగా జరగాలని, డ్రాప్అవుట్ పిల్లలు ఉంటే వెంటనే తిరిగి తీసుకురావాలని సూచించారు. ప్రతిరోజూ మెనూ ప్రకారం భోజనం అందిస్తూ ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని తెలిపారు.ఇంటర్మీడియట్ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని కెరీర్ గైడెన్స్‌కు అనుగుణంగా సిద్ధమవ్వాలని, పదవ తరగతి ఉత్తీర్ణతే భవిష్యత్తుకు కీలకమని, ప్రత్యేక తరగతుల ద్వారా భయాన్ని తొలగించి మంచి మార్కులతో ఉత్తీర్ణులయ్యేలా చూడాలని అన్నారు. అలాగే నీట్, ఎంసెట్, ఐఐటీ, ట్రిపుల్ ఐటీ తదితర పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని, క్రీడల్లో ఆసక్తి ఉన్నవారు శిక్షణ పొందుతూ రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చూపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్‌సీఓ గురుకులం అరుణకుమారి ,హెచ్ఎంలు, వార్డెన్లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం

ప్రతిపక్షం, మొయినాబాద్, జనవరి 30: మండలంలోని యెన్కెపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2008 బ్యాచ్‌కు చెందిన విద్యార్థుల ఆత్మీయ సమావేశం అజిత్ నగర్‌లోని ఫామ్ హౌస్‌లో ఘనంగా జరిగింది. ఈ బ్యాచ్‌కు ప్రత్యేకత ఏమిటంటే, యెన్కెపల్లి పాఠశాలలో మొట్టమొదటిగా 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థుల బ్యాచ్ ఇదే కావడం విశేషం. ఎన్నో సంవత్సరాల విరామం తరువాత మళ్లీ ఒకే చోట కలుసుకున్న విద్యార్థులు పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా సమయం గడిపారు. ఈ సమావేశంలో పాఠశాల రోజుల స్నేహాలు, ఉపాధ్యాయుల జ్ఞాపకాలు, బాల్యకాల అనుభవాలు ప్రధాన చర్చాంశాలుగా నిలిచాయి. చదువు పూర్తయిన తరువాత ప్రతి ఒక్కరూ వేర్వేరు వృత్తులు, కుటుంబ బాధ్యతలతో బిజీగా ఉన్నప్పటికీ, స్నేహబంధం మాత్రం ఇప్పటికీ అలాగే కొనసాగుతుందనే భావన ఈ సమావేశంలో స్పష్టంగా కనిపించింది. ఈ సమావేశంలో శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, విజయ్, శ్రీకాంత్, కుమ్మరి ప్రవీణ్, మహేష్, నరేష్, మల్లేష్ గౌడ్, రమేష్ యాదవ్‌తో పాటు మొయినాబాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరేందర్ కావ్య గౌడ్ పాల్గొన్నారు. అలాగే మాధవి, మాధురి, రజిత, వినోద, మంజుల, కల్పన, పార్వతి, దివ్య శ్రీ, సరిత, మౌనిక, శివలీల తదితరులు హాజరై సమావేశాన్ని మరింత ఉత్సాహంగా మార్చారు. భవిష్యత్తులోనూ ఇలాంటి సమావేశాలు కొనసాగించాలని, అవసరమైతే సమాజ సేవా కార్యక్రమాలు కూడా చేపట్టాలని పలువురు అభిప్రాయపడ్డారు. స్నేహం, అనుబంధం, మధుర జ్ఞాపకాలతో నిండిన ఈ సమావేశం అందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయింది.



ఉచిత పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

- **సర్పంచ్ రాజేందర్ రెడ్డి**

ప్రతిపక్షం, మొయినాబాద్, జనవరి 30 : ఉచిత పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని నజీబ్ నగర్ గ్రామంలో పశు గణాభివృద్ధి సంస్థ, వైద్య, పశుసంవర్ధక సంస్థ శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో ఎదకు వచ్చిన పాడి పశువులకు కృత్రిమ గర్భాదారణ చేయడం, ఎదకు రాని పశువులకు చికిత్స చేయడం, గర్భకోశ వ్యాధులకు చికిత్స అందించడం, లేగదూడలు, దుడ్డెలకు నివారణ మందులు త్రాగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ... పశు వైద్య శిబిరాన్ని గ్రామ రైతులు అందరూ వినియోగించుకోవాల్సింగా కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నరేష్ యాదవ్, వార్డు సభ్యులు శివ,పశువైద్య అధికారిణి డా. అహ్మద్, అప్డూపూర్ పశువైద్యాధికారిణి డా. దేవిరెడ్డి, పశుగణాబివృద్ధి సంస్థ డా. శ్రీఖర్ రెడ్డి, గోపాల మిత్ర సూపర్ వైజర్ వెంకటేష్, గోపాల మిత్రులు శ్రీను, బాలకృష్ణ, యాదయ్య, పశువైద్య సిబ్బంది, గ్రామస్తులు రవి, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



శ్లోక పాఠశాలలో మహాత్మా గాంధీకి ఘన నివాళులు

ప్రతిపక్షం, కుకునూరు, జనవరి 30: కుక్కునూరులోని శ్లోక ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా శ్లోక స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం శ్లోక స్కూల్ కరస్పాండెంట్లు మాదినేని శ్రీను, పిచ్చుక మనోజ్ కుమార్ మాట్లాడుతూ, గాంధీజీ చేసిన త్యాగాలు, దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన పోషించిన కీలక పాత్రను విద్యార్థులకు వివరించారు. గాంధీజీ అహింస, సత్యం అనే ఆయుధాలతో బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించారని తెలిపారు. ఆయన చూపిన అహింసా మార్గం ప్రపంచ దేశాలకు మార్గదర్శకంగా నిలిచిందన్నారు. సత్యాగ్రహం,స్వదేశీ భావన, సర్వోదయ సిద్ధాంతం వంటి విలువలు నేటి యువత తప్పక అనుసరించాల్సిన ఆదర్శాలని పేర్కొన్నారు.అలాగే గాంధీజీ జీవితంలో క్రమశిక్షణ, సరళ జీవనం, దేశభక్తి ముఖ్యమని, విద్యార్థులు చదువుతో పాటు నైతిక విలువలను పెంపొందించుకోవాలని సూచించారు. గాంధీజీ ఆశయాలను ఆచరణలో పెట్టినప్పుడే ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని గాంధీజీ ఆదర్శాలను అనుసరిస్తామని ప్రతిజ్ఞ చేశారు.



మేళ్ల చెరువులో హైడ్రా ఫెన్సింగ్

- **ఎఫ్‌టీఎల్ పరిధిలో మట్టి పోయడంపై చర్యలు**
- **వ్యవసాయ పనులకు ఆటంకం లేకుండూ కంచె నిర్మాణం**

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో, హైదరాబాద్, జనవరి 30: సంగారెడ్డి జిల్లా రామచంద్రాపూరం మండలం తెల్లాపూర్ పరిధిలోని మేళ్ల చెరువులో మట్టి పోయకుండా హైడ్రా చర్యలు తీసుకుంది. 108 ఎకరాల ఉన్న చెరువులో మట్టి పోయడంతో నీటి నిలువలు పూర్తి స్థాయిలో తగ్గిపోయాని.. చెరువులోకి వరద నీరు రాకుండా ఇన్‌లెట్లకు ఎక్కడికక్కడ ఆటంకాలు ఏర్పాటు చేశారని హైడ్రా ప్రజావాణిలో ఆ పరిసర ప్రాంత నివాసితులు ఫిర్యాదు చేశారు. ఇదే విషయమై మెదక్ ఎంపీ ఎం. రఘునందన్ రావు కూడా హైడ్రా కమిషనర్‌కు లిఖితపూర్వక వినతి అందజేశారు. ఈ ఫిర్యాదుల నేపథ్యంలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ క్షేత్రస్థాయి పరిశీలనకు ఆదేశించారు. సంబంధిత శాఖలతో కలిసి నిర్వహించిన క్షేత్ర స్థాయి పరిశీలనలో మట్టితో పాటు.. బండరాళ్లు నింపినట్టు వెల్లడైంది. 108 ఎకరాల వరకూ ఉండాల్సిన చెరువు సగానికిపైగా మట్టితో నిండిపోయినట్టు హైడ్రా పరిశీలనలో వెల్లడైంది. చెరువు ఎఫ్టీఎల్ పరిధిలో ఉన్న భూమిలో పంటలు పండించుకోవాలి తప్ప, భూమి స్వరూపాన్ని మార్చ రాదన్న నిబంధనలు పట్టని విధంగా మట్టిని నింపడాన్ని హైడ్రా సీరియస్‌గా పరిగణించింది. చెరువులోకి వరద నీరు రాకుండా ఎత్తు పెంచడంతో పాటు.. అడ్డుగోడలు నిర్మించడాన్ని తీవ్రమైన విషయంగా భావించింది. ఈ మేరకు శుక్రవారం ఉదయం అడ్డుగోడలను తొలగించింది. చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలోకి వచ్చిన దాదాపు 40 ఎకరాల మేర మట్టి పోయడానికి వీలు లేకుండా వెనువెంటనే ఫెన్సింగ్ వేసింది. మధ్యాహ్నం లోగా ఈ పనులను పూర్తి చేసింది. ఇదే సమయంలో అక్కడ వ్యవసాయ పనులకు ఎలాంటి ఆటంకం లేకుండా దారి చూపుతూ చర్యలు తీసుకుంది. కేవలం మట్టి పోయడానికి వీలు లేకుండా ఏర్పాట్లు చేసింది. మట్టి నింపిన వారిపై కేసులు పెట్టాలని హైడ్రా నిర్ణయించింది.



18వ వార్డు కౌన్సిలర్ గా అరుణ రామకృష్ణగౌడ్ నామినేషన్

ప్రతిపక్షం, మొయినాబాద్, జనవరి 30 : మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని 18వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా చేవూరి అరుణ రామకృష్ణగౌడ్ శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మున్సిపల్ ఎన్నికల్లో 18వ వార్డునకు పోటీ చేస్తున్నానని అరుణ రామకృష్ణగౌడ్ ప్రకటించారు. వార్డులో ప్రజల సమస్యలన్నీ పరిష్కరిస్తానని తెలిపారు.తనకు మీ అమూల్యమైన ఓట్లువేసి తనను కౌన్సిలర్ గా గెలిపించాలని కోరారు.



నామినేషన్ కేంద్రాన్ని సందర్శించిన ఎస్పీ రోహిత్ రాజు

ప్రతిపక్షం, కొత్తగూడెం, జనవరి 30: మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కొత్తగూడెం మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన నామినేషన్ల ప్రక్రియను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రాల వద్ద విధులలో ఉన్న పోలీసు అధికారులు,సిబ్బందికి పలు సూచనలు చేశారు.నామినేషన్ కేంద్రాల పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని,అభ్యర్థులు ,వారి అనుచరులు ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించేలా చూడాలని ఎస్పీ ఆదేశించారు.గుంపులు గుంపులుగా రావడం,నినాదాలు చేయడం, ర్యాలీలు నిర్వహించడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు.సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేపడతామని తెలియజేశారు.సీసీటీవీ కెమెరాల పర్యవేక్షణ,మెటల్ డిటెక్టర్లు,బారికేడ్లు,ట్రాఫిక్ నియంత్రణ వంటి భద్రతా చర్యలను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ ఎన్నికల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు.జిల్లాలో శాంతియుత,స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు పోలీస్ శాఖ పూర్తిగా కట్టుబడి ఉందని జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా తెలిపారు.



సీపీఐ ఎంఎల్ ప్రజా పంథా పార్టీలో రెండు కుటుంబాల చేరిక

ప్రతిపక్షం, గుండాల, జనవరి 30: గుండాల మండలం కాచనపల్లిలో సీపీఐ ఎంఎల్ ప్రజా పంథా పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులైన యానగంటి రమేష్, పూసం నాగరాజు కుటుంబాలు శుక్రవారం ప్రజా పంథా పార్టీలో చేరడం జరిగింది. ఇల్లందు డివిజన్ కార్యదర్శి ఈసం శంకరన్న నూతన సభ్యులకు పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఈసం చంద్రన్న మాట్లాడుతూ. భూమి కోసం,భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం పోరాడుతూ అమరవీరులు చేసిన త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు.గిరిజన,గిరిజనేతర ప్రజలకు విద్య, వైద్యం, తాగునీరు, సాగునీరు వంటి మౌలిక వసతులు, రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు అందాలని అమరవీరులు కోరుకున్నారని తెలిపారు. ఆ అమరవీరులు చూపిన మార్గంలోనే సీపీఐ ఎంఎల్ ప్రజా పంథా పార్టీ ప్రజా పోరాటాలను కొనసాగిస్తోందని, ఆ సిద్ధాంతాల వెలుగులో ముందుకు నడిచినప్పుడే అమరవీరులకు నిజమైన నివాళి అర్పించినట్టవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేఎస్ జిల్లా అధ్యక్షులు బుర్ర ఎంకన్న, మండల నాయకులు బోర్ర ఎంకన్న, యనగంటి గణేష్, పూణేం మంగయ్య, వుకే గౌరయ్య తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన నామినేషన్ల పర్వం

- **మొయినాబాద్ మున్సిపల్ లో మొత్తం 26 వార్డులకు 101 నామినేషన్లు.**
- **మున్సిపల్ కమీషనర్ జాకీర్ అహ్మద్**

ప్రతిపక్షం,మొయినాబాద్, జనవరి 30 : మొయినాబాద్ మున్సిపల్ ఎన్నికల నామినేషన్లకు మూడవ రోజు 66 నామినేషన్లు వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు దాఖలు చేశారు. మూడు రోజుల్లో మొత్తం 101 నామినేషన్లు దాఖలైయ్యాయి. బీజేపీ 25, సిపిఐ1, కాంగ్రెస్ 35, బీఆర్ఎస్ 25, ఏఐఎఫ్.బి1,స్వతంత్ర అభ్యర్థిగా 14 నామినేష్లు దాఖలు అయ్యాయని మున్సిపల్ కమీషనర్ జాకీర్ అహ్మద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ నరేందర్, ఆర్వో జమీల్ తదితరులున్నారు.



నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

పురపాలక కేంద్రంలోని ఎంఆర్సీహెచ్ పాఠశాలలో నిర్వహిస్తున్న నామినేషన్ కేంద్రాన్ని కలెక్టర్ సి. నారాయణరెడ్డి ఎన్నికల పరిశీలకుడు మయత్ మిత్తల్, చేవెళ్ల ఇంచార్జీ ఆర్డీవో వెంకట్ రెడ్డిలతో కలిసి శుక్రవారం పరిశీలించారు. నామినేష్లను స్వీకరిస్తున్న ఆర్వోలకు పలు సూచనలు చేశారు. అనంతరం అభ్యర్థులతో మాట్లాడి సేవలపై ఆరా తీశారు. వారి వెంట మొయినాబాద్ తహసీల్దార్ గౌతమ్ కుమార్, కమీషనర్ జాకీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

“



దేవుడి లడ్డూపై వైసీపీ డ్రామా మొదలుపెట్టింది. టీడీపీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలి. 2024లో చంద్రబాబు సీఎం కాగానే నెయ్యి శాంపిల్స్ తీసుకోవాలని ఆదేశించారు. కేంద్ర ఆధ్వర్యంలోని సంస్థ ద్వారా టెస్ట్ చేయగా జంతు కొవ్వు కలిసిందని, వెజిటబుల్ ఆయిల్ ఉందని తేలింది. మొన్నటి ఛార్జ్‌షీట్ పేజీ నెం.35లో సీబీఐ చాలా స్పష్టంగా చెప్పింది.
- ఏపీ మంత్రి నారా లోకేశ్

ప్రాంతీయం



ఏటూరునాగారం ఏఎస్పీ అత్యుత్సాహం

వనదేవతల దర్శనానికి వచ్చిన భక్తులపై ఏటూరునాగారం ఏఎస్పీ మనన్ భట్ వ్యవహరించిన తీరు వివాదాస్పదంగా మారింది. క్యూలైన్లలో తోపులాట చోటుచేసుకున్న సమయంలో భక్తులను నియంత్రించే క్రమంలో ఆయన అత్యంత కఠినంగా వ్యవహరించినట్లు తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అమ్మవార్ల దర్శనం కోసం గంటల తరబడి క్యూలైన్లలో నిలబడి వేచిచూసిన తమపై పోలీసులు ఈ విధంగా ప్రవర్తించడం సరికాదని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భక్తుల భద్రత పేరుతో అనవసరమైన కఠినత్వం ప్రదర్శించడం వల్ల భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయని వారు ఆరోపించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసు అధికారులు సంయమనం పాటించాలని, భక్తుల పట్ల మానవీయంగా వ్యవహరించాలని పలువురు భక్తులు, ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు.



కేజీ చికెన్ రూ.350, మటన్ రూ.1500!

సమ్మక్క-సారలమ్మ మహాజాతర సందర్భంగా చికెన్, మటన్ ధరలు భక్తులకు చుక్కలు చూపిస్తున్నాయి. బయటి ప్రాంతాల్లో కేజీ మటన్ ధర రూ.900 ఉండగా, జాతర ప్రాంతంలో మాత్రం కేజీ మటన్‌ను రూ.1500 వరకు విక్రయిస్తున్నారు. కిలో లైవ్ కోడి రూ.170కి లభిస్తుండగా, జాతరలో అదే కోడిని రూ.350కు అమ్ముతున్నారు. సాధారణంగా రూ.100కే దొరికే మద్యం సీసా ధరలు కూడా జాతరలో భారీగా పెరిగాయని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే సమయంలో తోటల నీడలో విశ్రాంతి తీసుకునేందుకు ఒక్కో చెట్టుకు రూ.1000 నుంచి రూ.2000 వరకు వసూలు చేస్తున్నారని భక్తులు ఆరోపిస్తున్నారు. ధరల నియంత్రణ పూర్తిగా లేకపోవడంతో అధికారులు వెంటనే జోక్యం చేసుకుని చర్యలు తీసుకోవాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.



తాడ్వాయి-మేడారం మార్గంలో మూడు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్

మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతరలో భక్తుల రద్దీ తారస్థాయికి చేరింది. సమ్మక్క, సారలమ్మ గద్దెలపైకి రావడంతో లక్షలాది మంది భక్తులు తల్లి దర్శనానికి తరలివస్తున్నారు. ఈ నేపథ్యంలో తాడువాయి-మేడారం మధ్యాహ్నం మూడు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. భక్తులు ఇష్టారాజ్యంగా వాహనాలు నిలపడం, రాకపోకలు అధికంగా ఉండటంతో ఈ పరిస్థితి నెలకొన్నట్లు తెలుస్తోంది. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు పోలీసులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. భక్తులు సహకరించి వాహనాలను నిర్దేశిత ప్రాంతాల్లోనే నిలపాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.



రోడ్లపైనే భక్తుల నిలిపివేత

మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరలో భక్తుల రద్దీ కట్టలు తెంచుకుంది. సాధారణ క్యూ లైన్లు పూర్తిగా కిక్కిరిసిపోవడంతో తొక్కిసలాట జరగకుండా పోలీసులు అప్రమత్తమయ్యారు. ప్రధాన రహదారి నుంచి క్యూ లైన్లలోకి వెళ్లే భక్తులను తాత్కాలికంగా రోడ్లపైనే నిలిపివేస్తూ నియంత్రణ చర్యలు చేపట్టారు. లోపలి క్యూ లైన్లు ముందుకు కదిలిన తర్వాతే విడుదలవారీగా భక్తులను దర్శనానికి అనుమతిస్తున్నారు. భక్తుల భద్రత దృష్ట్యా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు పోలీసులు తెలిపారు. మరోవైపు వీఐపీ క్యూ లైన్లు కూడా పూర్తిగా నిండిపోవడంతో పలువురు ప్రముఖులు సైతం రహదారులపైనే వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది.

జాతరలో దొంగల హల్‌చల్

మేడారం మహాజాతరకు వచ్చిన భక్తులు దొంగల బారిన పడుతున్నారు. భక్తుల వద్ద ఉన్న మొబైల్ ఫోన్లు, బంగారు చైన్లు, వెండి పట్టీలు, నగదును దొంగలు క్షణాల్లో కొట్టేస్తున్నారు. జాతర ప్రాంగణంలో ముఖ్యంగా మేడారం గద్దెలకు సమీపంలోని రెండో గేటు వద్ద దొంగల కదలికలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఈ క్రమంలో రెండో గేటు వద్ద ఓ వృద్ధుడు ఫోన్ దొంగతనం చేస్తుండగా భక్తులు అతడిని పట్టుకొని పోలీసులకు అప్పగించారు. అతడి వద్ద రెండు మొబైల్ ఫోన్లు, చార్జర్ స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఇదే విధంగా జంపన్న భాగవత ప్రాంతంలో రూ.10,000 నగదు, బంగారు చైన్ దొంగతనం జరిగిందని బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. జాతరలో దొంగల ముఠా తిరుగుతోందన్న సమాచారం నేపథ్యంలో



పోలీసులు అప్రమత్తమయ్యారు. భక్తులు రద్దీ ప్రాంతాల్లో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, విలువైన వస్తువులను సురక్షితంగా ఉంచుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు.



మహా 'జన' జాతర

మొదటిపేజీ తరువాయి

ప్రతీకగా నిలుస్తూ.. ప్రజల మధ్య ఐక్యతను చాటిచెబుతుందన్నారు.

అధికారుల నిర్లక్ష్యం.. నడిరోడ్డుపై మంత్రి

మహాజాతరలో అధికార యంత్రాంగం వైఫల్యం స్పష్టంగా బయటపడింది. సరైన ముందస్తు ప్రణాళికలు లేకపోవడంతో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అధికారుల నిర్లక్ష్యానికి భారీ మూల్యం చెల్లించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. సమ్మక్క రాకతో జనప్రవాహం ఒక్కసారిగా పెరగడంతో మంత్రి సుమారు గంటకు పైగా జనాల మధ్య ఇరుక్కుపోయారు. వాహనం కదిలేందుకు కూడా దారి లేకపోవడంతో మంత్రి స్వయంగా కాలినడకన ముందుకు సాగాల్సి వచ్చింది. ఇదే సమయంలో అంబులెన్స్‌లు సైతం ట్రాఫిక్‌లో ఇరుక్కుపోవడం తీవ్ర విమర్శలకు దారి తీసింది.

రోడ్లపైనే భక్తుల నిలిపివేత

జాతరలో భక్తుల రద్దీ కట్టలు తెంచుకుంది. సాధారణ క్యూ లైన్లు పూర్తిగా కిక్కిరిసిపోవడంతో తొక్కిసలాట జరగకుండా పోలీసులు అప్రమత్తమయ్యారు. ప్రధాన రహదారి నుంచి క్యూ లైన్లలోకి వెళ్లే భక్తులను తాత్కాలికంగా రోడ్లపైనే నిలిపివేస్తూ నియంత్రణ చర్యలు చేపట్టారు. లోపలి క్యూ లైన్లు ముందుకు కదిలిన తర్వాతే విడుదలవారీగా భక్తులను దర్శనానికి అనుమతిస్తున్నారు. భక్తుల భద్రత దృష్ట్యా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు పోలీసులు తెలిపారు. మరోవైపు విఐపీ క్యూ లైన్లు కూడా పూర్తిగా నిండిపోవడంతో పలువురు ప్రముఖులు సైతం రహదారులపైనే వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది.

















కాలుష్యం మన జీవితంలో అంతర్భాగమైంది. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కొంతమేర పాల్యూషన్‌ను భరించక తప్పని పరిస్థితి ఏర్పడింది. పూర్తిస్థాయిలో నివారించలేకున్నా నియంత్రించే ప్రయత్నం చేయాలి. పారిశ్రామికవాడల్లో ప్రత్యేక శ్రద్ధపెట్టాలి. పరిశ్రమలు 33% గ్రీన్ బెల్ట్ రూల్ పాటించాలి.

- పరిశ్రమల యాజమాన్యాలతో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్



ప్రాంతీయం

నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా ఇంచార్జి కలెక్టర్

ప్రతిపక్షం ప్రతినిధి, కామారెడ్డి, జనవరి 30:



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ వార్డు ఎన్నికల నిర్వహణకు ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని శుక్రవారం ఇంచార్జి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి సందర్శించి పరిశీలించారు.జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల్లో గత బుధవారం నుంచి మూడు రోజులుగా నామినేషన్ల స్వీకరణ జరుగుతున్నదని తెలిపారు. ఈ ప్రక్రియను ఎన్నికల కమిషన్ జారీ చేసిన నిబంధనల ప్రకారం సజావుగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. నామినేషన్ల ఉపసంహరణ తేదీ 31వ తేదీ కాగా, తదుపరి ఫిబ్రవరి 11న జరిగే పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఇప్పటి వరకు అందిన నామినేషన్ల సంఖ్య, నియమించిన ఆపరేటర్ల వివరాలు, అభ్యర్థుల సంఖ్య, FST, SST బృందాల ఏర్పాటు, శిక్షణ తరగతుల నిర్వహణ, వెబ్ కాస్టింగ్ సదుపాయం, ప్రింటింగ్ ప్రెస్ వివరాలు, బ్యాలెట్ బాక్సుల సరఫరా తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారుమున్సిపల్ ఎన్నికలు ప్రశాంత వాతావరణం లో జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్, అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్, RDO వీణ,మున్సిపల్ కమిషనర్ రాజేందర్, తహసీల్దార్ జనార్ధన్ ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల అధికారులకు శిక్షణ

మున్సిపల్ ఎన్నికల నిర్వహణను సజావుగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు గాను జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో PO లు, APO లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణకు సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్ అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్ హాజరై అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్నికల విధుల్లో ఉన్న ప్రతి అధికారి ఎన్నికల నిబంధనలను పూర్తిగా అవగాహన చేసుకుని బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియలో పారదర్శకత, క్రమశిక్షణ తప్పనిసరిగా పాటించాలని, ఎలాంటి నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్లు శిక్షణ లో భాగంగా ఎన్నికల అధికారులకు అవగాహన కల్పిస్తూ మున్సిపల్ ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, న్యాయంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించబడేందుకు పోలింగ్ ఆఫీసర్ (PO) అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్ (APO)**లు కీలక పాత్ర పోషిస్తారని, పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రంలో మొత్తం ప్రక్రియను సజావుగా నిర్వహించడం PO యొక్క ప్రధాన బాధ్యత అని అన్నారు. ఓటింగ్ ప్రారంభానికి ముందు పోలింగ్ సామగ్రి సక్రమంగా ఉందో లేదో పరిశీలించడం, మాక్ పోలింగ్ నిర్వహించడం, పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్స్‌లు సిద్ధం చేయడం వంటి బాధ్యతలు నిర్వహించాలని, ఓటర్ల గుర్తింపు, ఓటరు జాబితా ప్రకారం ఓటు హక్కు కల్పించడం, ఎన్నికల నిబంధనలను కచ్చితంగా అమలు చేయడం PO APOల సంయుక్త బాధ్యత. ఎన్నికల సమయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడటం, సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వడం కూడా వారి విధుల్లో భాగం అని, అలాగే పోలింగ్ ముగిసిన అనంతరం ఓటింగ్ యంత్రాలను సీల్ చేయడం, అవసరమైన పత్రాలను పూర్తిచేసి భద్రంగా స్ట్రాంగ్ రూమ్‌కు తరలించడం వంటి కీలక బాధ్యతలను కూడా PO/APOలు నిర్వర్తిస్తారన్నారు.ఈ శిక్షణ కార్యక్రమం లో డీఈఓ రాజు, మున్సిపల్ కమిషనర్ రాజేందర్ సంబంధిత ఎన్నికల అధికారులు, PO APO లు పాల్గొన్నారు.

గాంధీ పేరును రూపుమాపాలని బీజేపీ కుట్ర చేస్తోంది

- డీసీసీ అధ్యక్షుడు నగేష్ రెడ్డి



ప్రతిపక్షం బ్యూరో, నిజామాబాద్, జనవరి 30 : మహాత్మా గాంధీ పేరు వింటేనే బీజేపీ భయపడుతూ గాంధీ పేరును మార్చాలనే కుట్రతో ఉపాధి హామీ పని పేరును మారుస్తూ జీ రామ్ జీ అని పెట్టడం జరిగిందని డీసీసీ అధ్యక్షుడు కే నగేష్ రెడ్డి అన్నారు. భారత జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నగేష్ రెడ్డి ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం గాంధీ చౌక్ లోని గాంధీ విగ్రహానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నగేష్ రెడ్డి, నగర కాంగ్రెస్ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా ప్రజలందరూ కలిసి ఉంటేనే దేశం అభివృద్ధి చెందుతుందని నమ్మిన వ్యక్తి గాంధీ అని అన్నారు. ఈ రోజు దేశం అభివృద్ధి చెందింది అంటే అది గాంధీ చూపిన శాంతి మార్గం వల్లనే అన్నారు. దేశ ప్రజలు మతాలకు అతీతంగా కలిసి ఉండి గాంధీ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. 2004లో దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత యూపీఏ చైర్ పర్సన్ గా సోనియా గాంధీ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా రాజశేఖర్ రెడ్డి తెలంగాణలో పర్యటించినప్పుడు చాలామంది వలసలు వెళుతున్నారని వలసలను ఆపడానికి వంద రోజులు ఉపాధి హామీ పనిని ప్రారంభించి, దీనికి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం అని పేరు పెట్టారని అన్నారు. దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఉపాధి హామీ పని 100 రోజుల భారాన్ని కేంద్ర ప్రభుత్వమే భరించింది అని నగేష్ రెడ్డి తెలిపారు. అదేవిధంగా బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ పనిలోని పూర్తి పని దినాల భారాన్ని భరించాలని, గాంధీ పేరును పాత పద్ధతిలోనే యధా విధంగా కొనసాగించాలని, రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీలలో సర్పంచులు, రాష్ట్ర ప్రభుత్వం కూడా తీర్మానం చేశారని తెలిపారు. బీజేపీ తమకు బలం ఉంది అని అనుకుంటున్నారని రాబోయే 2029 ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, రాహుల్ గాంధీ ప్రధానిగా మళ్లీ ఉపాధి హామీ పనిని మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం అని మారుస్తామని ఉపాధి హామీ పని ని కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి రామ్ భూపాల్, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు గణరాజ్, నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేవతి, డిచ్పల్లి సర్పంచ్ ఫోరం అధ్యక్షులు వాసు, నగర ఎస్సీ సెల్ అధ్యక్షుడు వినయ్,నగర మైనారిటీ అధ్యక్షుడు ఎజాస్, మార్కెట్ కమిటీ సభ్యులు ఈసా,స్వప్న,బంటు బలరాం, సలీం, నూర్, అయ్యూబ్ తదితరులు పాల్గొన్నారు.



మహాత్మా గాంధీని అవమానిస్తున్న మోడీ

ప్రతిపక్షం బ్యూరో సిద్దిపేట జనవరి 30: మన దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన జాతిపిత మహాత్మా గాంధీని ప్రధానమంత్రి మోదీ అవమానిస్తున్నరు అని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్దిపేట లో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి సిద్దిపేట పట్టణం కాంగ్రెస్ ఆధ్వర్యంలో పట్టణం కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తు ఇమామ్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో తీసుకువచ్చిన మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని మోదీ ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు కావాలని గాంధీ పేరును తీసివేసింది అని అన్నారు. మహాత్మా గాంధీని మతోన్మాదులు హత్య చేసిన ఈరోజు అని ఆ మతోన్మాద వారసులే ఈ రోజున దేశాన్ని పాలిస్తూ మహాత్మా గాంధీ పేరుతో ఉన్న ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేశారు అని అన్నారు. ఉపాధి హామీ పథకం చట్టం స్థానంలో తీసుకొచ్చిన కొత్త చట్టం వలన కూలీలకు పనులు తక్కువ అవుతాయి అని కూలీలకు ఉపాధి లేక వ్యవసాయ కూలీలు ఆర్థిక ఇబ్బందులు పడాల్సి వస్తుంది అని అన్నారు. వందరోజుల పనిని 120 రోజులుగా కొత్త చట్టంలో తీసుకొచ్చామని చెబుతున్న ప్రభుత్వం దానికి ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయాల్సిన అవసరం ఏముంది అని అన్నారు. ఉపాధి చట్టాన్ని రద్దు చేయటం అంటే ప్రభుత్వం కూలీలకు ఉపాధి లేకుండా చేయడమే అని అన్నారు. మోడీ ప్రభుత్వం తీసుకువస్తున్న వీబీజీరామ్ జీ చట్టం రద్దయ్యే వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తాము అని అన్నారు. రాజ్యాంగాన్ని కూడా బీజేపీకి నచ్చినట్లుగా మార్చుకుంటున్నారు అని అన్నారు. మోడీని ఇలాగే వదిలేస్తే రూపాయి నోట్లపై కూడా గాంధీ ఫోటోలు లేకుండా చేస్తారు అని అన్నారు. రాబోయే ఎన్నికల్లో మోడీ బీజేపీ కి ప్రజలు తగిన గుణాతం చెప్పాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్క సతీష్ గౌడ్ గ్యాదర్ మధు గాయాజుద్దీన్ హర్షద్ విజయ్ దానియల్ తదితరులు పాల్గొన్నారు.



ఎల్ఓసిని అందజేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

ప్రతిపక్షం, సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 30 :

ఆపత్కాలంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. అమీన్పూర్ డివిజన్ కి చెందిన కడాలి రాజేశ్వరి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతోంది. మెరుగైన వైద్య చికిత్స కోసం స్థానిక ఎమ్మెల్యే ద్వారా ఎల్ ఓ సి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన 4 లక్షల రూపాయల విలువైన ఎల్ఓసిని శుక్రవారం సాయంత్రం పటాన్చెరు లోని తన కార్యాలయంలో రాజేశ్వరి కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.



జాతిపితకు ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే

ప్రతిపక్షం, సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 30 :

జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం పటాన్చెరు పట్టణ పరిధిలోని గాంధీ థీమ్ పార్కులో గల గాంధీ మహాత్ముడి కాంస్య విగ్రహానికి పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. భవిష్యత్తు తరాలకు మహాత్మా గాంధీ దేశానికి చేసిన సేవలను అందించాలన్న లక్ష్యంతో నియోజకవర్గ వ్యాప్తంగా సొంత నిధులతో మహాత్ముడి విగ్రహాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, పట్టణ పుర ప్రముఖులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు బుద్ధి చెప్పాలి

- ఎమ్మెల్సీ డా. చిన్న మైల్ అంజిరెడ్డి



ప్రతిపక్షం, సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 30 : మున్సిపాలిటీ ఎన్నికల్లో ఆరు గ్యారంటీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, 10 యేండ్లు ప్రజల సొమ్మును దోచుకున్న బీఆర్ఎస్ పార్టీ లకు బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్సీ డా. చిన్న మైల్ అంజిరెడ్డి అన్నారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గంలోని గుమ్మడిదల, ఇస్నాపూర్, ఇంద్రేశం, జిన్నారం, గడ్డ పోచారం మున్సిపాలిటీ ల్లో బీజేపీ అభ్యర్థుల నామినేషన్ కార్యక్రమాల్లో ఆయన పాల్గొని, మాట్లాడారు. ప్రజలు మార్పు కోసం బీజేపీ కి ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అందించే నిధులతోనే మునిపాలిటీ ల అభివృద్ధి జరుగుతుందన్నారు. కాంగ్రెస్ రెండేళ్లు మునిపాలిటీ ల్లో పైస పని కాలేదన్నారు. జిల్లా లో ఎంపీ, ఎమ్మెల్సీ తాను ఈ ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. ఆయా కార్యక్రమాల్లో బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి , మున్సిపాలిటీ ఇంచార్జి లు, తదితరులు ఉన్నారు.



బీఆర్ఎస్ రాస్తారోకో

- నిలిచిపోయిన వాహనాలు

ప్రతిపక్షం, నంగునూరు, జనవరి 30:

ఫోన్ టాపింగ్ కేసులో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు సిట్ నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సిద్దిపేట హనుమకొండ రహదారిపై శుక్రవారం రాస్తారోకో నిర్వహించారు. రాంపూర్ క్రాసింగ్ వద్ద నిర్వహించిన ఈ రాస్తారోకో వల్ల వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ ఈ రాస్తారోకోలో రాస్తారోకోలో ఉమ్మడి మెదక్ జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ రాగుల సారయ్య, సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వేముల వెంకటరెడ్డి, నంగునూరు మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు జాప శ్రీకాంత్ రెడ్డి, రైతు బంధు సమితి మండల మాజీ అధ్యక్షుడు బద్దిపడగ కిష్టారెడ్డి, నంగునూరు వ్యవసాయ సహకార పరపతి సంఘం మాజీ చైర్మన్ కోల రమేశ్ గౌడ్, మగ్దుంపూర్, ఘనపురం సర్పంచులు పాకాల శ్రీనివాస్, ఘనపురం సాయిలు, బీ ఆర్ ఎస్ నాయకులు వంద్ర మల్లారెడ్డి, కమల్ షరీఫ్, అనగోని పరశు రాములు, చింతల రాంరెడ్డి, నాయిని రవీందర్ రెడ్డి, చెలికాని మల్లేశం, శనిగరం బాబు, అల్లూరి విజయేందర్ రెడ్డి, మహమ్మద్ అజీజ్, బొల్లు తిరుపతి, నరేందర్ రెడ్డి, అప్పిస నరసింహులు, తాటికొండ రాజు, గోనెపల్లి సిద్దేశ్వర గౌడ్, బచ్చన్నపేట బాలకిషన్, అనంతారం రఘుపతి, ఎం.డి.గఫూర్, తప్పెట పరశురాములు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, అభివృద్ధిలో రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపిన కేసీఆర్ కు విచారణ పేరుతో నోటీసులు ఇవ్వడం రాష్ట్ర ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలకు నిదర్శనం అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీలు గాలికి వదిలేసి, రాజకీయ కక్షతో తెలంగాణ తెచ్చిన నాయకుల పై కేసులు పెడుతున్నారని విమర్శించారు. కేసీఆర్ కు నోటీస్ ఇవ్వడం అంటే తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరిచినట్టేనని మండిపడ్డారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. రాజగోపాలపేట పోలీసుల జోక్యంతో రాస్తారోకో ముగిసింది.



కాంగ్రెస్ కార్పొరేషన్ అభ్యర్థులను ప్రకటించిన ఎమ్మెల్యే

ప్రతిపక్షం, మంచిర్యాల, జనవరి 30

మంచిర్యాల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్సాగర్ రావు శుక్రవారం మంచిర్యాల కార్పొరేషన్ లో ఉన్న 60 మంది కార్పొరేటర్ల జాబితాలు విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచిర్యాలలో ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను అన్నింటిని నెరవేర్చడం జరిగిందన్నారు ఎన్నికలలో ఇవ్వని వాగ్దానం సైతం అనేకం అభివృద్ధి పనులను చేయడం జరిగిందన్నారు మంచిర్యాలలో 2000 పడకల ఆసుపత్రికి ఏర్పాటు చేయడం వైద్య విద్య రంగాలలో నియోజకవర్గ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కాకుండా చూడడం జరుగుతుందన్నారు రాష్ట్రంలోనే మంచిర్యాలను అభివృద్ధిలో ముందుండే విధంగా తీర్చిదిస్తానని పేర్కొన్నారు ఇప్పటికే సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కరకట్ట నిర్మాణం సాగునీరు సింగరేణి ఉద్యోగులకు పట్టాల పంపిణీ చేయడం జరిగింది అన్నారు మంచిర్యాలకు ఇప్పటికే సుమారు 45 కోట్ల నిధులను తీసుకువచ్చి రాష్ట్రములో మంచిర్యాలలో అభివృద్ధిలో ముందుండే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు హైదరాబాదు తో సమానమైన చికిత్సలు మంచిర్యాలలో అందే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు చేపల పెంపకం అర్హులైన వారికి నూతనంగా పెన్షన్స్ అందే విధంగా చర్యలు తీసుకొని జరుగుతుందన్నారు అధికారులతో అధికారులతో మీటింగ్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు అభివృద్ధిలో తీర్చి దిద్దుతున్నానని తెలిపారు మంచిర్యాలలో 60 కార్పొరేషన్లకు 60 స్థానాలు గెలిచే విధంగా పార్టీ శ్రేణులు ప్రజలు సహకరించాలని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సురేఖ తాజా మాజీ నాయకులు కార్యకర్తలు ఎన్నికలలో పోటీ చేసే 60 మంది అభ్యర్థులు పాల్గొన్నారు




ఆధునిక వాస్తవిక కల్పన నవల

- గీతం కీలకోపన్యాసంలో పేర్కొన్న జే ఎన్ యూ ఆచార్యుడు ప్రొఫెసర్ ఉదయ కుమార్

ప్రతిపక్షం, సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 30 :



భారతీయ నవల, సామాజిక వాస్తవికత, సామూహిక అనుభవంతో వేళ్లూనుకుందని, ముఖ్యంగా ఆధునిక వాస్తవిక కల్పనగా న్యూఢిల్లీలోని జవహర్ లాల్ నెహ్రూ విశ్వ విద్యాలయం ఆచార్యుడు ప్రొఫెసర్ ఉదయ కుమార్ అభివర్ణించారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ లోని ఆంగ్లం, ఇతర భాషల విభాగం ఆధ్వర్యంలో 'పరివర్తన దశ: భారతదేశంలో సాహిత్య సంస్కృతులు, సామాజికరాజకీయ ఉద్యమాలు' అనే అంశంపై నిర్వహిస్తున్న రెండు రోజుల చర్చాగోష్ఠిలో శుక్రవారం ఆయన కీలకోపన్యాసం చేశారు.సాహిత్యం అనే భావనను ఒక పరిమిత అభ్యాసంగా పేర్కొంటూ, ఇది స్థిర నిర్వచనాలను నిరోధించి, ఉన్నత వర్గాల మధ్య ఉంటుందని అన్నారు. సాహిత్యం గత శతాబ్దంన్నర కాలంలో పరిణామం చెందుతూ, ప్రజాక్షేత్ర విశ్వాసంపై ఆధారపడి, అనామక పాఠకులను ఉద్దేశించిందని చెప్పారు. భౌతిక, సామాజిక, సౌందర్యేతర పరిస్థితుల ద్వారా రూపొందించిన ఆధునిక నిర్మాణంగా ఇది ఉద్భవించిందన్నారు. సాహిత్యం యొక్క ఈ అవగాహన సమకాలీన కాలంలో గణనీయమైన పరివర్తనకు గురవుతోందని స్పష్టీకరించారు. మలయాళ సాహిత్యం పై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ, ముఖ్యంగా సి.అయ్యప్పన్, దళిత రచయిత రచనలను ఆయన ప్రస్తావించారు. 'పగటిపూట', 'రాత్రిపూట' కథనాల మధ్య వ్యత్యాసాన్ని వివరించారు. ఈ రచనలు కేరళలో, ముఖ్యంగా కుట్టనాడ్ వంటి ప్రాంతాలలో కుల అణచివేత, సౌందర్య బానిసత్వం, సామాజిక బాధల చరిత్రలను ఎలా ప్రేరేపిస్తాయో ప్రొఫెసర్ కుమార్ వివరించారు. ఈ కథనాలు సమూహం యొక్క పరిశుభ్రమైన, లేదా జాతిపరమైన ప్రాతినిధ్యాలను ఎలా ప్రతిఘటిస్తాయో, సమ్మిళితత్వం, సామాజిక ఊహ యొక్క ఆధిపత్య భావనలను సవాలు చేసే సంక్లిష్టమైన, మూర్తీభవించిన సామాజిక అనుభవాలను ఎలా ఎలుగెత్తి చాటుతాయో విశ్లేషించారు. తొలుత, డాక్టర్ జోమీ అబ్రహం, అతిథిని పరిచయంతో ప్రారంభమైన ఈ కార్యక్రమం, ఆంగ్ల విభాగాధిపతి డాక్టర్ సయంతన్ మండల్ వివరణతో ముగిసింది. జీఎస్ హెచ్ ఎస్ ఇన్ ఛార్జి డైరెక్టర్ డాక్టర్ శామ్యూల్ ధరు, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. ప్రశ్నించి, తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.



కుప్పాన్ని ప్రయోగశాలగా చూస్తాం. అన్ని రకాల టెక్నాలజీలను ఇక్కడికి తెస్తున్నాం. భవిష్యత్తులో భారతదేశం ఎలా ఉండబోతోందో విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి. ప్రపంచంలో నెలకొంటున్న పరిణామాలను అందిపుచ్చుకోవాలి. విద్యుత్ రంగంలో అనేక మార్పులు వస్తున్నాయి. విద్యుత్ కొనుగోలు ఛార్జీలు తగ్గించాం.

- ఏపీ సీఎం చంద్రబాబు

ప్రాంతీయం



ఎన్నికల ఖర్చులపై పకడ్బందీ నియంత్రణ

- అనుమానాస్పద లావాదేవీలపై గట్టి నిఘా
- జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు రాకేష్

ప్రతిపక్షం ప్రతినిధి, సంగారెడ్డి, జనవరి 30 : జిల్లాలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలను స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ఎన్నికల ప్రచార ఖర్చులపై కఠిన నియంత్రణ చేపట్టాలని జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు రాకేష్ అధికారులను ఆదేశించారు. నగదు, మద్యం, విలువైన వస్తువుల అక్రమ పంపిణీపై గట్టి నిఘా కొనసాగించాలని సూచించారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘనలపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో జానకి రెడ్డి, ఎక్సైజ్ శాఖ అడిషనల్ సూపరింటెండెంట్, డిసిఓ కిరణ్ కుమార్, ఎంసీసీ నోడల్ అధికారి జగదీష్, ఎంసీఎంసీ నోడల్ అధికారి విజయ లక్ష్మి, ఎల్‌డిఎం నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన ఎస్పీ

ప్రతిపక్షం ప్రతినిధి, మెదక్, జనవరి 30

మున్సిపల్ ఎన్నికల నామినేషన్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించడం జరిగిందని మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు శనివారం మెదక్ మున్సిపల్ కార్యాలయంలో జరుగుతున్న నామినేషన్ ప్రక్రియలు ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, మెదక్ జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల పరిధిలో 75 వార్డులకు 150 పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో అందులో 21 సమస్యాత్మక ప్రాంగణాలను గుర్తించినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 4 ఎస్ఎస్‌టీలు, 4 ఎఫ్ఎస్‌టీలు తనిఖీలు చేపడుతున్నాయని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో సుమారు 500 మంది పోలీసు సిబ్బందితో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపడతామని తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలతో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎవరైనా ఎన్నికల సమయంలో కావాలని సమస్యలు సృష్టించేందుకు ప్రయత్నిస్తే, వారిపై నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. అదేవిధంగా రామాయంపేటలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును కూడా పరిశీలించారు. డబ్బు, మద్యం, బహుమతుల ద్వారా ఓటర్లను ప్రభావితం చేయడం చట్టవిరుద్ధమని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. అక్రమంగా మద్యం విక్రయం, పంపిణీ చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు చెప్పడుతామని తెలిపారు. ఎన్నికల సమయంలో అధికారుల లిఖితపూర్వక అనుమతి లేకుండా ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, అలాగే మైక్ సెట్లు లేదా శబ్ద కాలుష్యం కలిగించే పరికరాలు వినియోగించరాదని స్పష్టం చేశారు. రూ.50,000/ కంటే ఎక్కువ నగదు తరలించాలంటే తప్పనిసరిగా సరైన ఆధారాలు చూపించాలని, లేకపోతే నగదు సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. సోషల్ మీడియా వేదికగా తప్పుడు వార్తలు, రెచ్చగొట్టే సందేశాలు, ద్వేషపూరిత వ్యాఖ్యలు ప్రచారం చేస్తే సైబర్ చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో అల్లర్లు సృష్టించే అవకాశం ఉన్నవారు, గతంలో నేర చరిత్ర కలిగిన వ్యక్తులు, రౌడీ షీటర్లను ముందుగానే గుర్తించి, సుమారు 1200 మందిపై ముందస్తుగా బైండోవర్ చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మెదక్ డిఎస్పి ప్రసన్న కుమార్ మెదక్ రూరల్ సిఐ జార్జి పట్టణ సీఐ మహేష్ ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ సందీప్ రెడ్డి, ఎస్ఐలు తదితర సిబ్బంది పాల్గొన్నారు



శాంతియుత పోరాటానికి ప్రతీక గాంధీ

- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు రాగుల రాజిరెడ్డి

ప్రతిపక్షం బ్యూరో సిద్దిపేట, జనవరి 30:

శాంతియుత పోరాటం ద్వారా దేశానికి స్వాతంత్ర్యం సాధించిన మహనీయులు మహాత్మాగాంధీ అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు రాగుల రాజిరెడ్డి అన్నారు. గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ చౌక్‌లోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఈ హెచ్ ఎస్, పీఆర్సీ లపై కార్యవర్గ సమావేశంలో జిల్లా కార్యాలయంలో శుక్రవారం జిల్లా అధ్యక్షులు రాగుల రాజిరెడ్డి అధ్యక్షతన జిల్లా ప్రథమ కార్యవర్గ సమావేశం నిర్వహించి పలు తీర్మానాలు చేశారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి, ఆర్థిక కార్యదర్శి నివేదికలను ఆమోదించి, ఈ హెచ్ ఎస్ అమలు, పీఆర్సీ తక్షణ ప్రకటన, వెల్‌నెస్ సెంటర్లలో మందుల లభ్యత, వివిధ సేవలకు సంబంధించిన ఆసుపత్రుల వివరాలు అందుబాటులో ఉంచాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జైన సత్యం, జిల్లా కార్యవర్గ సభ్యులు కృపాసాగర్, మల్లారెడ్డి, దేవేందర్ రెడ్డి, రాజగోపాల్, దావూద్ అలీ, రాఘవరెడ్డి, గోపాల్, మల్లయ్యతో పాటు మండలాల బాధ్యులు ఇతర సభ్యులు పాల్గొన్నారు.





గాంధీ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు

ప్రతిపక్షం బ్యూరో సిద్దిపేట జనవరి 30:

జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మాత్మ గాంధీ కాంస్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గాంధీ వ్యాపార సంఘం అధ్యక్షుడు కాముని నాగేష్, ఉపాధ్యక్షుడు తిరునాహరి ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి చేకూరి రాజు, కోశాధికారి అంబడిపల్లి భాస్కర్, సంయుక్త కార్యదర్శి నాగరాజు కన్నయ్య వాజిద్, గౌరవ సలహాదారులు పెందోత శ్రీనివాస్ చారి, సభ్యులు కైసర్ నగేష్, ఆంజనేయులు పాల్గొన్నారు. అధ్యక్షుడు కాముని నాగేష్ మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ శాంతియుత మార్గంలో ముందడుగు వేయడం ప్రతి పౌరుడి బాధ్యత అని చెప్పారు.

మెదక్ జిల్లాలో కాంగ్రెస్‌కు బిగ్ షాక్!

- బీఆర్ఎస్ గూటికి సీనియర్ నేత సుప్రభాత్ రావు
- మాజీ మంత్రి హరీష్ రావు బీఆర్ఎస్ లో చేరిక
- జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలపై ఎగిరేది గులాబీ జెండానే

ప్రతిపక్షం ప్రతినిధి, మెదక్ జనవరి 30 :



మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ మెదక్ నియోజకవర్గంలోని రామాయంపేటలో కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సి. సుప్రభాత్ రావు ఆ పార్టీకి గుడ్ బై చెప్పి, బీఆర్ఎస్ లో చేరారు. సుప్రభాత్ రావు గత 25 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో NSUI నుంచి పీసీసీ సెక్రటరీ వరకు వివిధ హోదాల్లో పనిచేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు గారి నివాసంలో ఈ చేరిక కార్యక్రమం జరిగింది. మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, మెదక్ సీనియర్ నాయకులు కంఠరెడ్డి. తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో సుప్రభాత్ రావు తన అనుచరులతో కలిసి బీఆర్ఎస్ లో చేరారు. వారికి హరీష్ రావు గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనపై ప్రజల్లోనే కాదు, ఆ పార్టీ సొంత నాయకుల్లోనూ తీవ్ర అసంతృప్తి నెలకొందని అన్నారు. రేవంత్ రెడ్డి రెండేళ్ల పాలనలో ప్రజలకు చేసింది శూన్యమని, ఇచ్చిన హామీలు నెరవేర్చలేక చేతులెత్తేశారని విమర్శించారు. అందుకే అభివృద్ధిని కాంక్షించే కరుడుగట్టిన కాంగ్రెస్ వాది సుప్రభాత్ రావు లాంటి సీనియర్ నాయకులు కాంగ్రెస్ ను వీడి బీఆర్ఎస్ లో చేరుతున్నారు పేర్కొన్నారు. రామాయంపేటలో సుప్రభాత్ రావు చేరికతో పార్టీ మరింత బలోపేతం అయ్యిందని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో రామాయంపేటలో ఎగిరేది గులాబీ జెండానే అని హరీష్ రావు ధీమా వ్యక్తం చేశారు. పార్టీని నమ్ముకుని వచ్చిన వారికి సముచిత స్థానం, గౌరవం ఉంటాయని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను, బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ హయాంలో పట్టణ ప్రగతితో మన పట్టణాలు, మున్సిపాలిటీలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని గుర్తు చేశారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ కు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను, వైఫల్యాలను గడప గడపకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. సుప్రభాత్ రావు గారి రాకతో రామాయంపేటలో బీఆర్ఎస్ తిరుగులేని శక్తిగా మారిందని, కార్యకర్తలంతా ఐకమత్యంతో పనిచేసి మున్సిపల్ ఎన్నికల్లో ఘన విజయం సాధించి కేసీఆర్ గారికి కానుకగా ఇవ్వాలని కోరారు. పార్టీని నమ్ముకుని వచ్చిన ప్రతి కార్యకర్తకు, నాయకుడికి బీఆర్ఎస్ కుటుంబం అండగా ఉంటుందని, ఎవరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని హరీష్ రావు భరోసా ఇచ్చారు. సుప్రభాత్ రావు మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తలకు, నాయకులకు సరైన గుర్తింపు లేదని, కేవలం గ్రూపు రాజకీయాలకే పరిమితమైందని సుప్రభాత్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. మెదక్ జిల్లా అభివృద్ధి కేవలం బీఆర్ఎస్ తోనే సాధ్యమని, కేసీఆర్ గారు, హరీష్ రావు నాయకత్వంపై నమ్మకంతోనే తాను బీఆర్ఎస్ లో చేరానని స్పష్టం చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో రామాయంపేటలో గులాబీ జెండా ఎగురవేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడాకారుల ప్రోత్సాహమే సీఎం కప్ లక్ష్యం

- ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య
- భూంపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ క్రీడాపోటీల ప్రారంభం

ప్రతిపక్షం అక్బర్‌పేట–భూంపల్లి, జనవరి 30:



గ్రామీణ స్థాయి క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ క్రీడాపోటీలను నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తెలిపారు. శుక్రవారం భూంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి సీఎం కప్ క్రీడాపోటీలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబర్చి రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని క్రీడాకారులకు సూచించారు. గ్రామస్థాయి నుంచి మండల, జిల్లా, రాష్ట్రస్థాయికి క్రీడాకారులు ఎదగాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక అవుతారని తెలిపారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులు విద్యార్థులతో సమన్వయం పాటిస్తూ క్రీడలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. సొంత ఖర్చులతో 30 మంది క్రీడాకారులకు స్పోర్ట్స్ డ్రెస్సులు అందజేసిన భూంపల్లి గ్రామ 2వ వార్డు సభ్యుడు కొండల్‌ను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో సోమిరెడ్డి, తహసీల్దార్ రెహ్మాన్, మండల విద్యాధికారి అంజగౌడ్, అక్బర్‌పేట-భూంపల్లి మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మండల కుమార్, అక్బర్‌పేట-భూంపల్లి మండల ఏఎంసీ చైర్మన్ బొమ్మరి సంయుక్త శ్రీధర్, దుబ్బాక ఏఎంసీ చైర్మన్ రవి, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ బాలకిషన్, వివిధ పాఠశాలల హెడ్‌మాస్టర్లు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రభుత్వ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.



పంచగామ శివారులో రూ.70 లక్షల విలువైన గంజాయి స్వాధీనం

- అంతర పంట గా గంజాయి సాగు చేస్తున్నరైతు అరెస్ట్

ప్రతిపక్షం, సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 30 : నారాయణఖేడ్ మండల పరిధిలోని పంచగామ శివారులో గంజాయి సాగు జరుగుతోందన్న పక్కా సమాచారంతో జిల్లా టాస్క్ ఫోర్స్ సిబ్బంది శుక్రవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. పంచగామకు చెందిన ఆవుటి నాగయ్య తన వ్యవసాయ పొలంలో అంతర పంటగా గంజాయి మొక్కలను సాగు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ దాడుల్లో 600 గంజాయి మొక్కలు, 17.741 కిలోల ఎండు గంజాయి, 0.897 కిలోల విత్తనాలు గంజాయి, రూ.30,000 నగదు మరియు ఒక మొబైల్ ఫోన్ ను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు, తదుపరి న్యాయపరమైన చర్యల కోసం రిమాండ్‌కు తరలించారు.

బీఆర్ఎస్‌లో చేరికల జోష్..

- మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్‌లో భారీ చేరికలు
- మెదక్ బల్దియా పై ఎగిరేది బీఆర్ఎస్ జండానే
- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలి
- మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు పద్మదేవేందర్ రెడ్డి

ప్రతిపక్షం, మెదక్ టౌన్, జనవరి 30



మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మెదక్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీకి గట్టి షాక్ తగిలింది. పట్టణంలోని పలు వార్డులకు చెందిన కాంగ్రెస్ నాయకులు శుక్రవారం మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ లో చేరారు. వార్డ్ నెంబర్ 10 నుండి కాంగ్రెస్ నాయకులు చింతల శ్రీను, కిషన్, మంద శేఖర్ తో పాటు 20 మంది కార్యకర్తలు, మహిళలు కూడ అలాగే వార్డు నెం 27 నుండి పల్లె రాణి బాలరాజ్ లంతోపాటు 20 మంది కార్యకర్తలు, వార్డ్ నెంబర్ 31 ఆర్కే శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు వరాల. రాములు, రణధీర్ , కంచర్ల శ్రీధర్, యాదగిరి, నరేష్ మంగలి మహేష్, ఆకుల రాహుల్ పాటు 30 మంది కార్యకర్తలు పద్మ దేవేందర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు. వీరికి మాజీ డిప్యూటీ స్పీకర్, బిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు యం.పద్మ దేవేందర్ రెడ్డి, మెదక్ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్ గులాభి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. బిఆర్ఎస్ లో చేరిన వారిని అభినందించి పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయమని పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన పథకాలు తప్ప ఈ ప్రభుత్వం ఎన్నో హామీలు ఇచ్చి ఒకటి కూడా నెరవేర్చలేదన్నారు. రానున్న కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రావాలని, మళ్లీ కేసిఆర్ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. పార్టీలో యువకుల చేరికతో భవిష్యత్ రాజకీయాలకు శుభ పరిమాణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల. మల్లికార్జున్ గౌడ్, పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ళ. ఆంజనేయులు, మాజీ కౌన్సిలర్ ఆర్కే. శ్రీనివాస్, నాయకులు లింగా రెడ్డి, కండేల. నర్సింలు, కసాపురం మధు, శ్రీనివాస్ గౌడ్, కృష్ణ, కిరణ్, రవి భువన్, చంద్ పాషా తదితరులు ఉన్నారు.

స్ఫూర్తి ప్రదాత మహాత్మా గాంధీజీ!

ప్రతిపక్షం, తొగుట, జనవరి 30:



గాంధీజీ అహింస, సత్యం, త్యాగం అనే మార్గాలతో భారత స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించి స్ఫూర్తిగా నిలిచారని మండలం లోని వెంకట్రావుపేట సర్పంచ్ బండారు కవిత స్వామి గౌడ్ పేర్కొన్నారు.. మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా వెంకట్రావుపేట లోని గ్రామ పంచాయతీ లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ఆయుధాలు లేకుండా పోరాడి విజయం సాధించిన మహానుభావుడు గాంధీగారని, . ఆయన జీవితం మనకు నైతిక విలువలు, సహనం, శాంతి ఎంత ముఖ్యమో నేర్పుతుందన్నారు. గాంధీజీ ఆశయాలను ఆచరించడం ద్వారానే ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్లవుతుందన్నారు. అనంతరం జరిగిన గ్రామ సభలో గ్రామ సమస్యలు గురుంచి చర్చించారు. విడతల వారీగా సమస్యలను పరిష్కరిస్తానని సర్పంచ్ తెలిపారు. కార్యక్రమం లో ఏఇఓ సాయి కుమార్, యూపిఎస్ హెచ్ ఎం వెంకటయ్య, ఉప సర్పంచ్ లచోళ్ల లింగం, కార్యదర్శి రవీందర్, వార్డు సభ్యులు కొక్కొండ సాహిత్య, వడ్డే లలిత, జహంగీర్, కత్తుల రాణి, పులిగారి శ్యామల ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

లోహిత్ సాయి హాస్పిటల్‌లో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం

ప్రతిపక్షం బ్యూరో సిద్దిపేట జనవరి 30:

లోహిత్ సాయి సూపర్ స్పెషాలటి హాస్పటిల్ చైర్మన్ డాక్టర్ భాస్కర్ అమిరిశెట్టి , మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం లోహిత్ సాయి హాస్పటల్ ఆవరణలో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని సిద్ధిపేట మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు, వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు ప్రారంభించారు. ఈ శిబిరంలో మల్లారెడ్డి నారాయణ హాస్పటల్ వైద్యులు డాక్టర్లు శ్రీవల్లి, మహేష్ కుమార్, మేఘన, వినయ్ కుమార్ లు సుమారు 500లకు పైగా రోగులను పరీక్షించారు. అందులో 160 మందికి యుఎస్జీ స్కాన్స్, 30 మందికి మమోగ్రఫి, 10 మందికి పాప్స్మియార్ , 120 2డి ఎ కోస్ మందికి ఇతర పరీక్షలు చేశారు. ఈ శిబిరంలో హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ శైలజ భాస్కర్, మేనేజర్లు చంద్ర శేఖర్, శ్రీధర్, శ్వేత సంతోష్, రమేశ్, మల్లారెడ్డి నారాయణ మేనేజర్ మల్లారెడ్డి, పీఆర్వో లు, సిబ్బంది పాల్గొన్నారు.





20 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో అస్సాం జనాభాలో సమూల మార్పులు వచ్చాయి. 7 జిల్లాల్లోకి దాదాపు 64 లక్షల మంది చొరబడ్డారు. ఈ అక్రమ వలసలను సామాన్యులే ఆపాలి. అందుకు తుపాకులు పట్టుకొని బార్డర్‌కు వెళ్లాల్సిన అవసరం లేదు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి బీజేపీకి ఓటు వేస్తే సరిపోతుంది.
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా



ప్రాంతీయం

దారి దోపిడి కేసును ఛేదించిన జహీరాబాద్ పోలీసులు

- సుమారు 4.70 లక్షల విలువ గల దొంగ సొత్తు స్వాధీనం, నిందితుల రిమాండ్.
- కేసు చేదనలో కీలకంగా వ్యవహరించిన అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ
- పరితోష్ పంకజ్



ప్రతిపక్షం, సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 30 :

జనవరి 22 వ తేది రోజు సాయంత్రం సుమారు 7:30 గంటల సమయంలో ఆదర్శనగర్ కాలనీలో నివాసముండే ఓ మహిళా తన ఇంటికి వెళ్తుండగా పల్సర్ బైక్ పైన వచ్చిన ఇద్దరు వ్యక్తులు కత్తితో బెదిరించే ఆమె మెడలో ఉన్న రెండున్నర తులాల పుస్తెలతాడును దొంగిలించుకుని వెళ్లారని జహీరాబాద్ పట్టణ పోలీస్ స్టేషన్ నందు దరఖాస్తు చేయగా కేసు నమోదు చేయడం జరిగింది. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఆదేశానుసారం జహీరాబాద్ డిఎస్పి సైదా నాయక్ ఆధ్వర్యంలో ఇన్స్పెక్టర్ శివలింగం, టౌన్ ఎస్ఐ వినయ్ కుమార్, ఐడి పార్టీ సిబ్బందితో కూడిన బృందాలను ఏర్పాటు చేసి కేసు చేదించడానికి ముమ్మర తనిఖీలు నిర్వహించడం జరిగిందని, ఈ తనిఖీలలో భాగంగా శుక్రవారం రోజు ఉదయం అందాజ 7 గంటల సమయంలో జహీరాబాద్ పట్టణంలో అల్గోల్ చౌరస్తా వద్ద గల మెహెఫిల్ హోటల్ వద్ద ఎస్ఐ వినయ్ కుమార్, ఐడి పార్టీ సిబ్బందితో వాహన తనిఖీ నిర్వహిస్తుండగా ఇద్దరు వ్యక్తులు పల్సర్ బైక్ పైన సంగారెడ్డి వైపు నుండి వస్తూ పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించగా వారిని పట్టుకొని విచారించగా ఆదర్శనగర్ కాలనీలో జరిగిన దారి దోపిడీ కి పాల్పడినది తామేనాని అంగీకరించారు. నిందితుల నుండి 2.5 తులాల పూస్తేల తాడు, 2కత్తులు, 1పల్సర్ బైక్ స్వాదినం చేసుకొని జుడీషియల్ రిమాండుకు తరలించామని మీడియా సమావేశం లో పోలీసులు తెలిపారు. నిందితులు ఆయాజ్ (24) డ్రైవర్ గా పనిచేస్తూ గౌతం నగర్, పటాన్ చెరు., మహ్మద్ నిజాం (31) కూలి పని చేస్తూ వేంకటేశ్వర కాలనీ పటాన్ చెరు లో నివాసం వుంటున్నారు.ఇరువురు కర్ణాటక రాష్ట్రానికి చెందినవారుగా గుర్తించామని పోలీస్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ డిఎస్పీ సైదా నాయక్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశానుసారం స్పెషల్ టీం లను ఏర్పాటు చేసి, సాంకేతిక పరిజ్ఞానం, సిసి టీవీల ఆదారంగా నిందితులను ఛేదించడం జరిగిందని అన్నారు. జిల్లా ప్రజలు సిసి టీవీల ప్రాధాన్యతను గుర్తించి, సిసిటీవి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఈ కేసు చేదనలో కీలకంగా వ్యవహరించిన ఇన్స్పెక్టర్ శివలింగం, ఎస్ఐ వినయ్ కుమార్, ఐడి పార్టీ సిబ్బందిని అభినందించి, రివార్డ్ లకు ప్రపోజల్ పంపించడం జరుగుతుంది అన్నారు.



మున్సిపల్ పోరులో తల్లి, కొడుకు నామినేషన్లు

ప్రతిపక్షం ప్రతినిధి మెదక్ జనవరి 30:

మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల చివరి రోజున మెదక్ లో ఒక ఆసక్తికర దృశ్యం చోటు చేసుకుంది. 14, 15 వార్డుల నుంచి తల్లి, కొడుకులు అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేశారు. ఒకే కుటుంబం నుంచి ఇద్దరు బరిలో నిలవడంతో స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. తాజా మాజీ కౌన్సిలర్ దొంతి లక్ష్మి ముత్యం గౌడ్. పోటీలో నిలువగా వారి కుమారుడ నరేష్ గౌడ్ ప్రస్తుతం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడుగా పని చేస్తూ ఎన్నికలలో పోటీ చేస్తున్నాడు చివరి రోజు కావడంతో నామినేషన్ల కేంద్రం అభ్యర్థులు, వారి మద్దతు దారుల సందడితో కిక్కిరిసిపోయింది. గెలుపే లక్ష్యంగా తల్లి, కొడుకులు ప్రచారంలోకి దూసుకెళ్తున్నారు.



అగ్నివీర్‌తో నాయకత్వ లక్షణాలు

- ఆసక్తి గల విద్యార్థులు దరఖాస్తు చేయాలి
- ఆర్మీ రిక్రూట్మెంట్ మెడికల్ ఆఫీసర్ ప్రకాష్ చంద్ర రాయ్

ప్రతిపక్షం బ్యూరో సిద్దిపేట జనవరి 30:

భారత సైన్యంలో చేరాలనుకునే యువతకు అగ్నివీర్ ఒక చక్కని అవకాశం అని ఆర్మీ రిక్రూట్మెంట్ మెడికల్ ఆఫీసర్ మేజర్ ప్రకాష్ చంద్రరాయ్ అన్నారు. సిద్దిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల (కో ఎడ్యుకేషన్) లో శుక్రవారం విద్యార్థులకు అగ్ని రిక్రూట్మెంట్ పై అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 1 నుంచి ఏప్రిల్ 15 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎలాంటి మోసపూరిత మధ్య వర్తులను నమ్మవద్దని సూచించారు. అగ్ని వీరుగా సేవ చేయడం ద్వారా క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయన్నారు. భవిష్యత్తులో ఇతర ఉపాధి అవకాశాలకు దోహదపడుతుందని చెప్పారు. అగ్నిపథ్ పథకం కింద అగ్నివీర్ గా ఎంపికయ్యే విధానం, దరఖాస్తు ప్రక్రియ, అర్హతలు, శారీరక దృఢత్వ ప్రమాణాలు, వైద్య పరీక్షలు, శిక్షణాకాలం, విధులు, బాధ్యతలు గూర్చి వివరించారు. బీమా నాలుగు సంవత్సరాల సేవా కాలం పూర్తయ్యాక అందించే సేవనిధి ప్యాకేజీ తదితర అంశాలను స్పష్టంగా వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ అర్హత ఆసక్తి గల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలపై కళాశాల విద్యార్థులు ఇర్ఫాన్ (సిఇసి), సునీల్ (ఓ ఏ) ద్వితీయ సంవత్సరం విద్యార్థులు రూపొందించిన ఉత్తమ షార్ట్ ఫిలింకు ట్రాఫిక్ అధికారులు అందించిన సర్టిఫికెట్లను ఆయన చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో ఆర్మీ సుబేదార్ యాకూబ్ ఖాన్, కళాశాల స్టాఫ్ సెక్రటరీ సుధాకర్ రెడ్డి, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, స్పోర్ట్స్ ఇన్చార్జి అశోక్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి దరిపల్లి నగేష్, స్టూడెంట్ కౌన్సిలర్ ఫాతిమా ఆధ్యాపకులు రఘురాజ్, వెంకటరమణ, గంగాధర్, రాజ్యలక్ష్మి నరేందర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, శ్రీకాంత్, సత్యనారాయణ, విజయభాస్కర్ ,చక్రవర్తి, రవి, రాజశేఖర్, బేతి శ్రీనివాస్,పీ. శ్రీకాంత్, అఖిల్, కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ పోరు నామినేషన్ల చివరి రోజు

- పోటా పోటీగా ర్యాలీలు-నామినేషన్లు

ప్రతిపక్షం ప్రతినిధి మెదక్ జనవరి 30

మెదక్ మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ నామినేషన్ ప్రక్రియ చివరి రోజు వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు ఇండిపెండెంట్ అభ్యర్థులతో మున్సిపల్ కార్యాలయం కిటికీటలాడింది రాజకీయ పార్టీ అభ్యర్థులు పోటాపోటీగా భారీ ర్యాలీలతో డప్పు చప్పులతో నామినేషన్ వేయడానికి తరలివచ్చారు చివరి రోజు కావడంతో భారీ సంఖ్యలో నామినేషన్లు వేయడం జరిగింది. నామినేషన్ ప్రక్రియను మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు పరిశీలించారు కట్టదిట్టమైన భద్రత నడుమ నామినేషన్ వేయడం జరుగుతుందని భద్రపరంగా అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. మెదక్ మున్సిపాలిటీలలో 32 వార్డులలో అభ్యర్థులు ఎవరైనా ఓటర్లను మభ్య పెట్టడానికి చూస్తే మద్యం డబ్బులు పంపిణీ చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. మైనంపల్లి సమక్షంలో టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరిన నాయకులు భారత రాష్ట్ర సమితి పార్టీ సీనియర్ నాయకులు 10 వ వార్డ్ మాజీ కౌన్సిలర్ కండెల సాయిలు. సుంకయ్య ఆధ్వర్యంలో సుమారు 200 మంది కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని కట్టుబడి పనిచేస్తుందని సంక్షేమం పనులను ఇంటింటికి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ గెలిపించే విధంగా చేస్తామని మెదక్ మున్సిపల్ పై నా కాంగ్రెస్ జెండా ఎగురుతుందని వారు తెలిపారు

సిద్దిపేటలో జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ కార్యదర్శితో జిల్లా కలెక్టర్ మర్యాదపూర్వక భేటీ

ప్రతిపక్షం బ్యూరో, సిద్దిపేట, జనవరి 30:



సిద్దిపేటలో జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ కార్యదర్శితో జిల్లా కలెక్టర్ మర్యాదపూర్వక భేటీ అయ్యారు.శుక్రవారం సిద్దిపేట పట్టణంలోని హరిత మినర్వా హోటల్‌లో జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ కార్యదర్శి గుడె శ్రీనివాస్ ను జిల్లా కలెక్టర్ కె. హైమావతి మర్యాదపూర్వకంగా కలుసుకుని మొక్కను అందజేశారు.హైదరాబాద్ నుండి కరీంనగర్ జిల్లాలో నిర్వహించనున్న పలు సమావేశాలకు హాజరయ్యేందుకు వెళ్తున్న క్రమంలో మార్గమధ్యంలో విశ్రాంతి కోసం సిద్దిపేట హరిత మినర్వా హోటల్‌కు వచ్చిన కమిషన్ కార్యదర్శిని జిల్లా కలెక్టర్ కలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల ప్రస్తుత పరిస్థితి, వాటి పరిష్కారానికి జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న చర్యలపై కాసేపు చర్చించారు.ఈ కార్యక్రమంలో జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ డైరెక్టర్ సునీల్ కుమార్ బాబు, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి అబ్దుల్ హమీద్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

డబ్బు సంచులతో వచ్చిన వ్యక్తులకే బీఆర్ఎస్‌లో ప్రాధాన్యత

- ఇన్చార్జి ముసుగులో చుట్టూ కోటరీ నిర్మించుకొని అసలైన కార్యకర్తలను మోసం చేస్తున్నారు
- బీసీ బిడ్డను నమ్మించి గొంతు కోసిన దుబ్బాక ఎమ్మెల్యే
- బీఆర్ఎస్ పార్టీకి మున్సిపల్ అధ్యక్షుడు పల్లె వంశీకృష్ణ గౌడ్ పార్టీకి రాజీనామా



ప్రతిపక్షం, దుబ్బాక, జనవరి 30:

దుబ్బాక మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది . ఆ పార్టీకి చెందిన దుబ్బాక బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు ఆ పార్టీ కి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీని నమ్మవద్దంటూ హాట్ కామెంట్స్ చేశాడు. పార్టీ కోసం పని చేసే కార్యకర్తలకు కాకుండా డబ్బు సంచులకు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రాధాన్యత ఇస్తున్నారని ఆ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు పల్లె వంశీకృష్ణ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కొంతమంది స్వార్థం కోసం పనిచేసే నాయకుల మాటలు నమ్మి ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కార్యకర్తల గొంతు కోస్తున్నారని విమర్శించారు. అవినీతి, అక్రమాలకు పాల్పడిన బిఆర్ఎస్ నాయకుల అనుచరులకు మున్సిపల్ ఎన్నికల్లో ఓటు వేయవద్దని సూచించారు. ఓటర్లను చులకన చేసి మాట్లాడే నాయకులకు మున్సిపల్ ఎన్నికల్లో బుద్ధి చెప్పేలా చేస్తామన్నారు. ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి స్వగ్రామంలోనే కాంగ్రెస్ సర్పంచ్ ను ఏకగ్రీవం చేయడం ఆయన ఆయన అవివేకానికి నిదర్శనం అన్నారు. స్వార్థం కోసం పని చేస్తున్న బిఆర్ఎస్ పార్టీకి తాను రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు. దుబ్బాక మున్సిపాలిటీలోని ప్రజలు, సేవ చేసే కౌన్సిలర్లకు ఓటు వేసి ఎన్నుకోవాలి తప్ప, బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను ఓడించి తగిన గుణపాఠం చెప్పాలని సూచించారు..



సిద్దిపేటలో మున్సిపల్ ఎన్నికల అధికారుల మొదటి విడత ర్యాండమైజేషన్

ప్రతిపక్షం బ్యూరో, సిద్దిపేట జనవరి 30:

సిద్దిపేట జిల్లా లో 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలు-2026 ప్రక్రియలో భాగంగా శుక్రవారం ఐడీఓసీ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో గజ్వేల్, చేర్యాల, దుబ్బాక, హుస్నాబాద్ మున్సిపాలిటీలకు సంబంధించిన ప్రిసైడింగ్ మరియు అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారుల మొదటి విడత ర్యాండమైజేషన్‌ను జిల్లా కలెక్టర్ కె. హైమావతి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు అధికారుల కేటాయింపు చేపట్టినట్లు తెలిపారు. కేటాయింపులు పొందిన అధికారులకు ఎన్నికల విధులపై మాస్టర్ ట్రైనర్ల ద్వారా శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఈడీఎం ఆనంద్, కలెక్టరేట్ ఏఓ రాజ్‌కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.



తొగుటలో మహాత్మ గాంధీ వర్ధంతి!

ప్రతిపక్షం,తొగుట,జనవరి30

మండల కేంద్రంలోని మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి మాట్లాడుతూ స్వాతంత్రం కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు.. స్వాతంత్ర పోరాట ఉద్యమానికి ఆయన ఎంచుకున్న ఆయుధాలు శాంతి, అహింశ అని గుర్తుచేసుకున్నారు..కార్యక్రమంలో AMC మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్),గౌరవ సర్పంచ్లు పాగాల శోభా కొండల్ రెడ్డి,లాచోళ్ళ రవీందర్,గొడుగు జయమ్మ నర్సింలు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొంగరీ నర్సింలు,ఉపసర్పంచ్లు ఫోరం అధ్యక్షులు అమర్, ఉపాధ్యక్షులు తోయేటి శ్రీనివాస్, స్వామి,ఆత్మ కమిటీ డైరెక్టర్లు భూపాల్ రెడ్డి,బాలు మల్లు,ప్రవీణ్,మాజీ వైస్ ఎంపీపీ మహిపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్లు లీలాదేవి వెంకటేశం, సిలివేరి రాంరెడ్డి,కుంభం బాల్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు భారత్ తేజ,వార్డ్ సభ్యులు స్వామి,సీనియర్ నాయకులు భూపాల్ రెడ్డి,పంది రాజు,బండారు రమేష్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు......



నాణ్యతలేని ఆహారంపై కలెక్టర్ ఆగ్రహం

- హుస్నాబాద్ బీసీ బాలుర వసతి గృహం ఆకస్మిక తనిఖీ

ప్రతిపక్షం. హుస్నాబాద్. జనవరి 30: హుస్నాబాద్ పట్టణంలోని వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖకు చెందిన బాలుర వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మెనూ పాటించకుండా నాణ్యతలేని ఆహారం అందిస్తున్నారంటూ విద్యార్థులు గురువారం ధర్నా నిర్వహించిన నేపథ్యంలో కలెక్టర్ స్పందించి, సమస్యలపై క్షేత్రస్థాయిలో ఆరా తీశారు.విధి నిర్వహణలో సిబ్బంది నిర్లక్ష్యం వహించరాదని హెచ్చరించిన కలెక్టర్, ధర్నాకు గల కారణాలపై విద్యార్థుల ద్వారా విచారణ చేపట్టి నివేదిక సమర్పించాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా వసతి గృహాన్ని తరచుగా తనిఖీ చేయాలని రెవెన్యూ అధికారులకు సూచించారు.విద్యార్థులకు భోజనం, వసతి విషయంలో ఎలాంటి లోటుపాట్లు ఉండకూడదని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.



విద్యార్థుల సంక్షేమానికి ఎనలేని ప్రాధాన్యత ఇవ్వాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

ప్రతిపక్షం బ్యూరో,నిజామాబాద్, జనవరి 30 :

ప్రభుత్వ గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల భద్రత, సంక్షేమానికి ఎనలేని ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలు, హాస్టళ్ల ప్రాంతీయ సమన్వయకర్తలు (ఆర్.సీ.ఓ)లు, నిర్వాహకులతో కలెక్టర్ సమీక్ష జరిపారు. ఇటీవల కామారెడ్డి జిల్లాలో చోటుచేసుకున్న సంఘటనలను ఉటంకిస్తూ, ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ తరహా ఉదంతాలు చోటుచేసుకోకుండా పిల్లల సంక్షేమంపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అధికారులను ఆదేశించారు. ప్రత్యేకించి బాలికల వసతి గృహాలు, గురుకులాల నిర్వహణ విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. బాలికల హాస్టళ్లలో ఇతరులు ఎవరూ ప్రవేశించకుండా కట్టడి చేయాలని, తల్లిదండ్రులు వస్తేనే వారి వెంట ఇంటికి పంపాలని సూచించారు. సీ.సీ కెమెరాలు తప్పనిసరిగా పని చేయాలని అన్నారు. వసతి గృహాల ప్రాంగణాలు, పరిసరాలలో ఎక్కడైనా గుంతలు వంటివి ఉంటే తక్షణమే పూడ్చి వేయించాలని అన్నారు. పరిసరాల పరిశుభ్రత, శుభ్రమైన నీటి సరఫరా, ఆహార పరిశుభ్రత, పౌష్టిక ఆహారం అందించడానికి కావలసినటువంటి ఏర్పాట్లను అనునిత్యం పర్యవేక్షించాలన్నారు. గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలోని పరిసర ప్రాంతాలలో పిచ్చిమొక్కలు, గడ్డి వంటివి పెరగకుండా చూడాలని, పాముకాటు వంటి ప్రమాదాల నివారణకు తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. క్రమం తప్పకుండా ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలన్నారు. మెనూ ప్రకారం శుభ్రమైన ఆహార పదార్థాలను అందించడానికి వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటించడానికి, కలుషిత ఆహారం ద్వారా వ్యాధులు సోకకుండా ఫుడ్ పాయిజన్ సమస్యను నివారించడానికి శానిటేషన్ సిబ్బందికి, వంటగదిలో పని చేసే సిబ్బందికి తగిన సూచనలు చేయాలన్నారు. వంట పాత్రలు శుభ్రంగా కడిగేలా పర్యవేక్షణ జరపాలని, నిల్వ ఉంచిన నాన్ వెజ్ ను అందించకూడదని ఆదేశించారు. విద్యార్థులతో ఆప్యాయంగా వ్యవహరిస్తూ, తమ సొంత బిడ్డలుగా వారి సంక్షేమానికి కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థుల భద్రత విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిని ఎంతమాత్రం ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, ఆర్.సీ.ఓలు, హాస్టళ్ల నిర్వాహకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

- ఎంపీడీవో గణేష్ రెడ్డి

ప్రతిపక్షం మిడిదొడ్డి జనవరి 30




విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడానికి క్రీడలు ఎంతో ప్రాముఖ్యతమని ఎంపీడీవో గణేష్ రెడ్డి ఎంఈఓ ప్రవీణ్ బాబులు అన్నారు. శుక్రవారం మీరు దొడ్డి మంfeదల కేంద్రంలో సీఎం కప్ లో భాగంగా మిరుదొడ్డి మండల కేంద్రంలో మండలస్థాయి క్రీడా పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వారి నైపుణ్యాన్ని వెలుగు తీయడానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. క్రీడల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలన్నారు. మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు విద్యార్థులు క్రీడల్లో వారి ప్రతిఫలం చూపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మహేశ్వరి దేవరాజు తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి,ఎంపీఓ ఫైన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భూపాల్ గౌడ్, మాజీ ఎంపిటిసి బైరయ్య, ఉపాధ్యాయులు రామచంద్రము, ఉపసర్పంచ్ కరుణాకర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు,



ట్రంప్, పుతిన్‌ను కలిసేందుకు నేను రెడీ. శాంతి చర్చల కోసం రష్యా తప్ప ఏ దేశానికైనా చర్చలకు వెళ్తా. నేనే పుతిన్‌ను కీవ్‌కు ఆహ్వానిస్తున్నా. ఆయన్ను రానివ్వండి.. అదీ ధైర్యం చేయగలిగితే. తాము యుద్ధాన్ని ముగించాలని అనుకుంటున్నాం. ఉద్రిక్తతలను తగ్గించే చర్యలకు సిద్ధంగా ఉన్నాం.

- ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ





సిఎం కప్‌లో సత్తాచాటిన వెంకట్రావుపేట విద్యార్థులు!

ప్రతిపక్షం,తొగుట, జనవరి 30

తొగుట మండల కేంద్రంలో జరుగుతున్న సిఎం కప్ మండల స్థాయి టోర్నమెంట్ లో వెంకట్రావుపేట పాఠశాల విద్యార్థులు ప్రతిభను చాటారు. అండర్ 18 లో బాలికల మొత్తం మూడు విభాగాల్లో ఖోఖో,కబడ్డీ, వాలీబాల్ లో మొదటి బహుమతి, అండర్ 18 బాలుర విభాగంలో ఖోఖో, వాలీబాల్ లో మొదటి బహుమతి అందుకున్నారు. మొత్తం 6 విభాగాల్లో బాలుర మరియు బాలికలకు 5 బహుమతులు రావడం సంతోషంగా వుందని తెలిపారు.. విద్యార్థులు చదువుతో పాటు క్రీడాలలో కూడా ఉత్తమ ప్రతిభను కనబరిచినందుకు గ్రామస్తులు పిల్లలను అభినందించారు..విద్యార్థులకు ఇంత ప్రోత్సాహం అందించిన వెంకట్రావుపేట్ స్కూల్ పి ఈ టి కనకయ్యను అభినందించారు..



పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియకు ఏర్పాట్లు పూర్తి

- కరీంనగర్ మున్సిపల్ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్

ప్రతిపక్షం బ్యూరో, కరీంనగర్,

నగరపాలక సంస్థ పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా కరీంనగర్ నగరంలో శుక్రవారం ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను అధికారులతో కలిసి సందర్శంచారు. 13 వ తేదిన జరగబోయే ఎన్నికల మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్, కౌంటింగ్, బ్యాలెట్ బాక్సుల బద్రపరిచే గతికి సంబంధించి ఏర్పాట్లను తనిఖీ చేసి పరిశీలించారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ పై అధికారులకు పలు సలహాలు సూచనలు చేస్తూ.... ఆదేశాలు జారీ చేశారు. మరో వైపు ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో భాగంగా ఏర్పాటు చేసిన చింతకుంట, దుర్షెడ్, ఎస్ టీ చెక్ పోస్టు పాయింట్ ను సందర్శించి పరిశీలించారు. అనంతరం చెక్ పోస్టు తనిఖీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ... పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో పోలింగ్ కు కావల్సిన అన్ని వసతి సౌకర్యాలు కల్పించాలన్నారు. పోలింగ్ సామాగ్రి, బ్యాలెట్ బాక్సులతో తో పాటు కావల్సిన ఫర్నిచర్ సిద్ధం చేయాలన్నారు. అంతే కాకుండా బ్యాలెట్ బాక్సుల బద్రపరిచే స్ట్రాంగ్ రూంలో లైటింగ్, ర్యాకులు ఏర్పాటు చేయాలన్నారు. కౌంటింగ్ హాల్ కూడ కావల్సి సదుపాయలు త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ దిలీప్ కుమార్, ఎస్ఈ రాజ్ కుమార్, ఈఈ సంజీవ్ కుమార్, డీసిపి బషిరొద్దిన్ ఏసిపి వేణు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలి

ప్రతిపక్షం, దుబ్బాక, జనవరి 30:

మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేలా చూడటంలో భాగంగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ శుక్రవారం దుబ్బాక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా భద్రతా ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించి, ఎన్నికల అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా నామినేషన్ల కేంద్రం వద్ద మున్సిపల్ కార్యాలయ పరిసరాల్లో ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తును కమిషనర్ తనిఖీ చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రజలు, రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని తెలియజేశారు .ఈ పర్యటనలో మున్సిపల్ కమిషనర్ కళ్యాణం రమేష్ కుమార్,సిద్దిపేట ఏసీపీ రవీందర్ , దుబ్బాక సీఐ రాజేష్, దుబ్బాక ఎస్సై కీర్తి రాజు , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





హామీల అమలులో కేసీఆర్ విఫలం

- కేంద్ర నిధులతో పట్టణాల అభివృద్ధి
- మెదక్ ఎంపీ రఘునందన్ రావు

ప్రతిపక్షం, గజ్వేల్, జనవరి 30:

గజ్వేల్ నియోజకవర్గం నుండి ప్రాతినిథ్యం వహిస్తూ రెండుసార్లు ముఖ్యమంత్రిగా, ప్రస్తుతం ఎమ్మెల్యేగా కొనసాగుతున్న కెసిఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలలో విఫలం చెందినట్లు మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు విమర్శించారు. శుక్రవారం గజ్వేల్ మున్సిపల్ లో పట్టణ పార్టీ అధ్యక్షులు మనోహర్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పేరిట నిధులు దుర్వినియోగం కాగా, నిర్మించిన డబల్ బెడ్ రూం ఇండ్లు పేదలకు పంపిణీ చేయలేక పోయినట్లు ఆరోపించారు. మొదటి సభలో 5వేల ఇండ్లు నిర్మించి ఇస్తానని కెసిఆర్ ఇచ్చిన హామీ ఏమైందని నిలదీశారు. అంతేకాకుండా గజ్వేల్ ప్రజల సమస్యల పరిష్కారంలో చొరవ చూపకపోగా, ఆయన దర్శన భాగ్యమే కరువైనట్లు ఎద్దేవా చేశారు. ఇక్కడి ప్రజలు ఆయనపై ఎంతో ఆశతో గెలిపించగా, నిరాశే మిగిల్చడంతోపాటు ప్రశ్నించిన వారిపై ఆ పార్టీ నేతలు అక్రమ కేసులు బనాయించినట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కై బిజెపిని అడ్డుకునే ప్రయత్నం చేస్తుండగా, ఇక్కడి కార్యకర్తల కృషితో 20 వార్డుల్లో సత్తా చాటుతామని స్పష్టం చేశారు. ముఖ్యంగా పట్టణాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ నిధులు పెద్ద ఎత్తున కేటాయిస్తుండగా, ఇక్కడి సమస్యల పరిష్కారంలో తన వంతు భాగస్వామ్యం తప్పకుండా ఉంటుందని తెలిపారు. గజ్వేల్ పట్టణంలో గతంలో ఎన్నడూ లేని విధంగా పార్టీ శ్రేణులు కష్టపడి పని చేస్తుండగా, మున్సిపల్ లో బిజెపి జండా ఎగరవేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి గాడిపల్లి కళ్యాణి, బిజెపి అభ్యర్థులు ఉప్పల మధుసూదన్ గుప్త, పల్పనూరి కల్పన రవీందర్ రెడ్డి, మామిండ్ల రేణుక నాగు ముదిరాజ్, సందీప్ కుమార్, రొట్టెల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచార ఖర్చులపై పకడ్బందీ నియంత్రణ

- అనుమానాస్పద లావాదేవీలపై గట్టి నిఘా
- జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు

ప్రతిపక్షం బ్యూరో, నిజామాబాద్, జనవరి 30 :



జిల్లాలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ఎన్నికల ప్రచార ఖర్చులపై పకడ్బందీగా నియంత్రణ చర్యలు చేపట్టాలని జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు కిషన్ పమర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఎన్నికలు పూర్తయ్యే వరకు ఏఈఓల బృందాలు అన్నివేళలా అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. శుక్రవారం కలెక్టరేట్ లో ఏం.సి.సి., ఎం.సి.ఎం.సి. నోడల్ అధికారులు, ఏఈఓలు తదితరులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎన్నికల వ్యయ నియంత్రణలో అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్లు (AEO)లు కీలక పాత్ర పోషించాలన్నారు. ఎన్నికల ప్రచార ఖర్చులు ప్రతి అభ్యర్థి ఖాతాలో ఖచ్చితంగా నమోదు చేయాలని, ఎన్నికలను ప్రభావితం చేసే ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ముఖ్యంగా డబ్బు, మద్యం, విలువైన వస్తువులు తదితరాలను అక్రమంగా పంపిణీ చేయకుండా గట్టి నిఘా ఉంచాలన్నారు. అనుమానాస్పద లావాదేవీలు, బల్క్‌గా సరఫరా అవుతున్న వస్తువులు, నగదు కదలికలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. వ్యయ నియంత్రణలో భాగంగా ఆయా బృందాలు పరస్పర సమన్వయంతో పని చేయాలన్నారు.ఎన్నికల ఫిర్యాదులు అందిన వెంటనే స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను పకడ్బందీగా అమలు చేయాలని, ఏ చిన్న ఉల్లంఘనకైనా చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయా అధికారులు సమిష్టిగా పని చేసినప్పుడే ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా సాగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో నోడల్ ఆఫీసర్ ఫర్ ఎక్స్ పెండిచర్ ఆనంద్ కుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



పని ఒత్తిడి పెరిగి బ్యాంకు ఉద్యోగి ఆత్మహత్య

- క్యాండిల్ ర్యాలీ నిర్వహించి నివాళులర్పించిన బ్యాంకు సిబ్బంది

ప్రతిపక్షం,సిద్దిపేట టౌన్ జనవరి 30:

పని ఒత్తిడి తట్టుకోలేక ఖమ్మం జిల్లా లోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఉద్యోగి వేణుగోపాల్ రావు మృతి చెందడం బాధ కరమని సిద్దిపేట తెలంగాణ గ్రామీణ బ్యాంకు అసోసియేషన్ రిజనల్ సెక్రటరీ అభినయ్ రెడ్డి, ట్రెజరర్ చంద్ర శేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో అసోసియెషన్ ఆధ్వర్యంలో కాండిల్ ర్యాలీ నిర్వహించి, నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ బ్యాంకు లో లోన్ విభాగం లో పని చేస్తున్న వేణుగోపాల్ రావు పని ఒత్తిడిని తట్టుకోలేక ఉరివేసుకొని ఆత్మహత్య కు పాల్పడడం తమని కలిచి వేసిందని అన్నారు. బ్యాంకు ఉద్యోగులు ఏంత ఒత్తిడిలో ఉంటున్నారో ఈ సంఘటన కండ్లకు కదుతుందాన్నారు. వేణుగోపాల్ రావు కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నామినేషన్ల గడువు ముగిసింది

ప్రతిపక్షం, గజ్వేల్, జనవరి 30:

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల దాఖలుకు గడువు ముగిసింది. చివరి రోజు తమ తమ మద్దతుదారులతో ర్యాలీ నిర్వహించి పెద్ద సంఖ్యలో నామినేషన్లను దాఖలయ్యాయి. శనివారం అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన జరగనుంది. ఉపసంహరణకు ఫిబ్రవరి 3 వరకు గడువు ఉండగా, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 20 వార్డులకు గాను. 186 నామినేషన్లు దాఖలు చేయగా,ఇక కొద్ది రోజుల్లో స్క్రూటినీ లో పోయేవారు, విత్ డ్రా చేసేవారు ఎవరు? ఆయా పార్టీలలో రెబల్ గా పోటీ లో ఉండేవారు ఎవరు? స్వతంత్రులు ఎవరు మూడు రోజుల్లోగా తేలనుంది.

కాంగ్రెస్‌కు అండగా నిలిస్తేనే గజ్వేల్ అభివృద్ధి సాధ్యం

- మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

ప్రతిపక్షం, గజ్వేల్, డిసెంబర్ 30:

పేద ప్రజల సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యపడనుండగా, ప్రజల సొమ్మును అప్పనంగా మేస్తున్న ఇక్కడి ఎమ్మెల్యే కెసిఆర్ ను నిలదీయాలని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు "బీ" ఫాంలు అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. జీతభత్యాల కోసమే కెసిఆర్ ఎమ్మెల్యే పదవిని పట్టుకొని వేలాడుతుండగా, ప్రచారానికి వచ్చే ఆ పార్టీ నేతలను నిలదీయాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అండగా నిలిచి ఆశీర్వదించాలని, తద్వారా అభివృద్ధి సాధ్యపడుతుందని స్పష్టం చేశారు. అందుకు భిన్నంగా కెసిఆర్ కు ఓటు వేస్తే సిద్దిపేట అభివృద్ధి జరుగుతుందని, ఈ ప్రాంత నేతలపై నమ్మకం లేకనే ప్రాంతేతరుల పెత్తనం సాగుతుండగా, ప్రాజెక్టుల నిర్మాణం పేరుతో భూములు కోల్పోయిన నిర్వాసితుల ఉసురు తగులుతుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం అడిగినన్ని నిధులు కేటాయిస్తుండగా, ముంపు బాధితుల సమస్యల పరిష్కారం కాంగ్రెస్ తోనే సాధ్యపడుతుందని తెలిపారు. మున్సిపల్ పరిధిలో రోడ్లు అధ్వాన్నంగా మారగా, అడిగిన వెంటనే రేవంత్ రెడ్డి నిధులు మంజూరీ చేసినట్లు పేర్కొన్నారు. అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు మంజూరి చేస్తుండగా, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 500 కే వంట గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ సరఫరా తదితర మంచి పనులు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దీవించి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. గజ్వేల్ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సేవలందిస్తుండగా, పేదల అభ్యున్నతికి తన వంతు పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు.



తెలంగాణలో మున్సిపల్ ఎన్నికలు వినూత్నంగా జనసేన అభ్యర్థి నామినేషన్

ప్రతిపక్షం, జగిత్యాల, జనవరి 30:

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పురపాలక పరిధిలోనీ 17వ వార్డు నుంచి జనసేన పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థి మారుతి తనదైన శైలిలో నామినేషన్ పత్రాలను సమర్పించారు. వినూత్న రీతిలో గబ్బర్ సింగ్ అనే బోర్డును మెడలో వేసుకొని, ముఖానికి పవన్ కళ్యాణ్ మాస్కు పెట్టుకుని నామినేషన్ వేసేందుకు పురపాలక ఆఫీసుకు వచ్చారు. దీంతో అక్కడున్న వారంతా ఒక్కసారిగా షాక్ అయ్యారు. మారుతిని కొంత సేపు ఆసక్తిగా చూశారు. అందరికీ నమస్కారం పెడుతూ నామినేషన్ కేంద్రానికి వెళ్లి జనసేన పార్టీ అభ్యర్థిగా మారుతి తన నామినేషన్ దాఖలు చేశారు.

మెట్‌పల్లిలోని పురపాలక నామినేషన్ కేంద్రం వద్ద ఉదయం 9 గంటల ముందు నుంచే ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు బారులు తీరారు. మున్సిపల్ ఎన్నికల్లో నామినేషన్ వేసేందుకు వెళ్లే అభ్యర్థులను అధికారులు సమయం కాగానే మున్సిపల్ కార్యాలయంలోకి పంపించారు. నామినేషన్లకు నేడే చివరి రోజు కావడంతో పలు పార్టీల అభ్యర్థులు పెద్ద ఎత్తున కార్యకర్తలతో పాటు బైకు ర్యాలీలు, ఊరేగింపులతో వచ్చి నామినేషన్లు వేస్తున్నారు.

ప్రజల మద్దతుతో పెద్ద ఎత్తున ర్యాలీలు : ఎవరికి నచ్చిన రీతిలో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ కేంద్రాలకు తరలి వచ్చారు. అభ్యర్థులకు మద్దతుగా కాలనీలోని ప్రజలు పెద్ద ఎత్తున కలిసి రావడంతో నామినేషన్ కేంద్ర ప్రాంతమంతా పట్టణ ప్రజలతో కిక్కిరిసిపోయింది. నామినేషన్ సెంటర్ లో నామపత్రాలను సమర్పించేందుకు వెళ్లిన అభ్యర్థులతో గదులు నిండిపోవడంతో బయటే నిలబడి ఉన్నారు. అధికారులు వారి వద్దకే వెళ్లి నామపత్రాలను స్వీకరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పోలీసులు పటిష్ట భద్రతా కల్పించారు.

టికెట్లు కేటాయించని కాంగ్రెస్ పార్టీ : ఈరోజు మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల సందడి నెలకొంది. నేడే నామినేషన్ల దాఖలు చివరి రోజు కావటంతో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ తోపాటు స్వతంత్ర అభ్యర్థులు సైతం నామినేషన్లు వేస్తున్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో మున్సిపల్ కార్యాలయంతో పాటు మెప్మా కేంద్రంలో ఏర్పాటు చేసిన రెండు నామినేషన్ల కేంద్రాల వద్ద అభ్యర్థులతో కోలాహలం నెలకొంది. మాజీ మంత్రి టి. జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ వర్గీయులు తమకే టికెట్ వస్తుందనే ఆశతో పెద్ద ఎత్తున నామినేషన్లు దాఖలు చేస్తున్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ తరఫున ఇంకా టికెట్ల కేటాయింపు జరగకపోవటంతో ఆశావహుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. మున్సిపాలిటీల్లో అత్యధికంగా సూర్యాపేటలో 243 నామపత్రాలు దాఖలు కాగా, కార్పొరేషన్లలో అత్యధికంగా కరీంనగర్‌లో 415 దాఖలు అయ్యారు. సాయంత్రం 5 గంటలకు నామినేషన్ల గడువు ముగియనుంది. రేపు అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన ఉండనుంది.



మంత్రులతో స్క్రీనింగ్ కమిటీ : రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల కోసం అధికార కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు నియోజక వర్గాల వారీగా స్క్రీనింగ్ కమిటీలను ఏర్పాటు చేస్తూ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. స్క్రీనింగ్ కమిటీల ఛైర్మన్లుగా ఆదిలాబాద్ పి.సుదర్శన్ రెడ్డి ప్రభుత్వ సలహదారు, పెద్దపల్లి మంత్రి జూపల్లి కృష్ణారావు, కరీంనగర్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నిజామాబాద్ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, జహీరాబాద్ మంత్రి మహ్మద్ అజారుద్దీన్, మెదక్ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, మల్కాజిగిరి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, చేవెళ్ల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మహబూబ్ నగర్ మంత్రి దామోదర్ రాజనర్సింహ, నాగర్ కర్నూల్ మంత్రి వి. శ్రీహరి, నల్గొండ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, భువనగిరి మంత్రి సీతక్క, వరంగల్ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, మహబూబాబాద్ మంత్రి పొన్నం ప్రభాకర్, ఖమ్మం మంత్రి కొండా సురేఖలను నియమితులయ్యారు.



నేను కాంగ్రెస్‌లోనే ఉంటా. ఎక్కడికీ వెళ్లడం లేదు. కేరళ ఎన్నికల్లో యూడీఎఫ్ ను గెలిపించేందుకు పనిచేస్తా. పార్టీతో విభేదాలు లేవు. నేను చేసిన వ్యాఖ్యలు బీజేపీకి అనుకూలమని కొందరు భావించొచ్చు. కానీ అవి భారత్‌కు అనుకూలం. రాహుల్ నిజాయతీ కల నేత.

- కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్

నటుడు జయరామ్‌ను విచారించిన సిట్..!

శబరిమల ఆలయంలో బంగారం తాపడాల అదృశ్యం కేసులో ఓ కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కుంభకోణానికి సంబంధించి ప్రముఖ నటుడు జయరామ్ ను సిట్ విచారించినట్లు తెలుస్తోంది. చెన్నైలోని ఆయన నివాసంలో ఈ విచారణ జరిగినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి .ఈ కేసులో ఉన్నికృష్ణన్ పొట్టి ప్రధాన నిందితుడిగా ఉన్న సంగతి తెలిసిందే. బంగారం పూత కోసం ఆలయం నుంచి తీసుకొచ్చిన తాపడాలతో 2019లో చెన్నైలో ఉన్నికృష్ణన్ నిర్వహించిన పూజల్లో జయరామ్ పాల్గొన్న వీడియోలు ఇటీవలే బయటికి వచ్చాయి. దీనికి సంబంధించి సిట్ ఆరా తీసినట్లు సమాచారం. ఉన్నికృష్ణన్‌తో కలిసి ఎన్నిసార్లు పూజల్లో పాల్గొన్నారని సిట్ బృందం నటుడిని ప్రశ్నించిందని అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. వీరి మధ్య ఏవైనా ఆర్థికలావాదేవీలు జరిగాయా అనే కోణంలో కూడా విచారించిందని వెల్లడించాయి. కేరళ లోని శబరిమల ఆలయంలో ద్వారపాలకుల విగ్రహాలు, గర్భగుడి తలుపుల నుంచి బంగారం అదృశ్యం కావడంపై సిట్ దర్యాప్తు చేస్తోంది. ఈ కేసుకు సంబంధించి 12 మందిని సిట్ అరెస్టు చేసింది. నటుడు జయరామ్ 'అల వైకుంఠపురములో', 'హాయ్ నాన్న', 'గుంటూరు కారం', 'మిరాయ్', 'కాంతార: చాప్టర్ 1' వంటి పలు సినిమాల్లో కీలకపాత్రల్లో కనిపించారు.



విశ్వ వీక్షణం





పరిష్కార మార్గాలు, నిపుణుల సూచనలు ఇవే


పరిశ్రమల నుంచి వెలువడే ఉద్గారాల నిబంధనలను మరింత కఠినతరం చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. ప్రస్తుతం ఉద్గారాల పరిమితి 100-500 mg/Nm^3ఉండగా, ఇతర దేశాల తరహాలో దీనిని 30 mg/Nm^3కంటే తక్కువకు తీసుకురావాలని రిపోర్టు స్పష్టం చేసింది.పైప్డ్ నేచురల్ గ్యాస్ (PNG) వాడకాన్ని పెంచాలని, కాలుష్య కారక పరిశ్రమలను జనావాసాలకు దూరంగా తరలించాలని ఐఐటి కాన్పూర్ రిపోర్టు సిఫార్సు చేసింది. పెరిగిపోతున్న వాహనాల సంఖ్య, భవన నిర్మాణ కార్యకలాపాలు గాలి నాణ్యతను మరింత దెబ్బతీస్తున్నాయని, ప్రజలు కూడా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని అధికారులు కోరారు.

డేంజర్ జోన్‌లో హైదరాబాద్..

వాయు కాలుష్యం విషయంలో మన రాష్ట్ర రాజధాని హైదరాబాద్, దేశ రాజధాని ఢిల్లీతో పోటీ పడుతున్నట్లు సంకేతాలు కనిపిస్తున్నాయి. వాయు కాలుష్యం గురించి టాపిక్ వస్తే అంతా ఢిల్లీ గురించి మాట్లాడుకుంటారు..కానీ, అతి త్వరలోనే హైదరాబాద్ ఆ ప్లేస్‌కు చేరుకునేలా ఉంది. ఎందుకంటే నగరంలో ఎయిర్ క్వాలిటీ రోజు రోజుకు పడిపోతుంది. 2026 కొత్త ఏడాది తొలిరోజున పలు ప్రాంతాల్లో ఏక్యూఐ 300 వరకు చేరుకున్నట్లు కొన్ని థర్డ్ పార్టీ, గూగుల్ యాప్‌లు, పరికరాల ద్వారా నమోదవుతున్న సూచీలు వెల్లడించాయి. కానీ సీపీసీబీ ఏర్పాటు చేసిన సూచీలలో కొత్త ఏడాది గరిష్ఠంగా 170 వరకే నమోదుకావడం గమనార్హం.అయితే సీపీసీబీ సూచించే కొలతల్లో కచ్చితత్వం లేదని కొందరు నిపుణులు ఆరోపిస్తున్నారు. నగరంలోని 14 ప్రాంతాల్లో కాలుష్య నియంత్రణ మండలి ఏక్యూఐ పరికరాలను ఏర్పాటు చేసింది. వీటి ద్వారా గరిష్ఠ, కనిష్ఠ సూచీలను వెల్లడిస్తోంది. ఏక్యూఐ 100 దాటితే ముప్పు పొంచి ఉన్నట్లే. డిసెంబరులో హైదరాబాద్‌లో గరిష్ఠంగా పీసీబీ లెక్కల ప్రకారం ఏక్యూఐ 132 మాత్రమే. థర్డ్ పార్టీ యాప్‌లలో నమోదైన ఏక్యూఐ 270 వరకు ఉంది. అయితే ఇంత వ్యత్యాసం ఉండకూడదని శాస్త్రవేత్తలు అంటున్నారు. ఎయిర్ క్వాలిటీని యురోపియన్ ప్రమాణాల మేరకు కొలిచే యంత్రాల ధర ఒక్కొక్కటి రూ.30 లక్షల వరకు ఉంటుందని, పీసీబీ వాడుతున్న పరికరాలు అంత ఖరీదైనవి కాదని తెలుస్తోంది.ఎయిర్ పొల్యూషన్‌ని బయో, ఫిజికల్, కెమికల్ రియాక్టివ్‌లని మూడు కేటగిరిలుగా లెక్కిస్తారు. గాలిలో తేమ, బ్యాక్టీరియా, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ వ్యర్థాల వాసనలన్నీ మొదటి కేటగిరిలోకి వస్తాయి. సూక్ష్మ ధూళి కణాలను రెండో కేటగిరిలోకి వస్తాయి. రసాయన ప్రభావం కల్గించే కార్బన్ డయాక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్, సల్ఫర్, మిథనాల్, బెంజిన్ తదితరాలను మూడో కేటగిరి అయిన కెమికల్ రియాక్టివ్‌లో తీసుకుంటారు. ఇవన్నీ ప్రమాణాలను దాటితే ప్రజలకు ఊపిరితిత్తుల వ్యాధులు, క్యాన్సర్ వంటివి వస్తాయి. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 100 దాటితేనే ప్రమాదకరం. ఒకవేళ 300లకు చేరితే.. ఆ గాలి పీల్చిన వారికి పలురకాల వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. అలాంటి గాలిని పీలిస్తే రోజుకు 3035 సిగరెట్లు కాల్చిన దానితో సమానమని నిపుణులు అంటున్నారు.తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో వాయు కాలుష్యం ఆందోళనకర స్థాయికి చేరుకుంది. దక్షిణాదిలోని ప్రముఖ మెట్రో నగరాలైన బెంగళూరు, చెన్నైలను అధిగమించి హైదరాబాద్ అత్యంత కలుషిత నగరంగా మారింది. హైదరాబాద్‌లోని ఎంసీఆర్ హెచ్‌ఆర్డీ ఇన్‌స్టిట్యూట్‌లో జరిగిన 'ఎయిర్ పొల్యూషన్ ఇండెక్స్ అండ్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్' సదస్సులో రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఈ షాకింగ్ నిజాలను వెల్లడించింది. గత ఏడాదితో పోలిస్తే కాలుష్యం స్వల్పంగా తగ్గినట్లు కనిపిస్తున్నా, ప్రపంచ ఆరోగ్య సంస్థ కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి నిర్దేశించిన ప్రమాణాల కంటే చాలా ఎక్కువగా ఉండటం గమనార్హం.హైదరాబాద్ లో ప్రమాదకర స్థాయిలో పీఎం10 నిష్పత్తి కాలుష్య నియంత్రణ మండలి గణాంకాల ప్రకారం, జనవరి నెలలో హైదరాబాద్ లో పీఎం10 స్థాయిలు కనిష్ఠంగా 80 మైక్రోగ్రాముల నుంచి గరిష్ఠంగా 105 మైక్రోగ్రాముల వరకు నమోదయ్యాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిబంధనల ప్రకారం, గాలిలో ఘనరూప కణాలు ఒక క్యూబిక్ మీటరుకు 40 మైక్రోగ్రాముల కంటే తక్కువగా ఉండాలి. కానీ హైదరాబాద్‌లో ఇది 82 నుంచి 88 మైక్రోగ్రాముల మధ్య ఉంది, అంటే దాదాపు రెట్టింపు అన్నమాట. సిపిసిబి నిబంధనలైన 60 మైక్రోగ్రాములతో పోల్చినా హైదరాబాద్‌లో కాలుష్యం 35 శాతం ఎక్కువగా ఉంది. దురదృష్టవశాత్తు గత ఏడాది కాలంలో నగరంలో ఒక్క రోజు కూడా క్లీన్ ఎయిర్ నమోదవ్వలేదని అధికారులు తెలిపారు.

హైదరాబాద్ గాలిలో పెరిగిన సల్ఫర్ డయాక్సైడ్..

ఐఐటి కాన్పూర్ సహకారంతో పీసీబీ నిర్వహించిన అధ్యయనంలో సల్ఫర్ డయాక్సైడ్ ఉద్గారాలపై కీలక విషయాలు బయటపడ్డాయి. ఔటర్ రింగ్ రోడ్ (ORR) పరిధిలో రోజుకు 18,101 కిలోల సల్ఫర్ డయాక్సైడ్ విడుదలవుతుండగా, జీహెచ్‌ఎంసీ పరిధిలో 10,701 కిలోలు నమోదవుతోంది.జీహెచ్‌ఎంసీ పరిధిలో వాహనాల వల్ల 91 శాతం సల్ఫర్ డయాక్సైడ్ విడుదలవుతుంటే, ఓఆర్‌ఆర్ పరిధిలో పరిశ్రమల వల్ల 92 శాతం కాలుష్యం పుడుతోంది. సల్ఫర్ డయాక్సైడ్ గాలిలోని తేమతో కలిసినప్పుడు ఆమ్ల వర్షాలకు దారితీస్తుందని, ఇది శ్వాసకోశ వ్యాధులకు, ఊపిరితిత్తుల సమస్యలకు ప్రధాన కారణమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. హైదరాబాద్ నగరంలో ఏడు కాలుష్య హాట్‌స్పాట్‌లు హైదరాబాద్ లో కాలుష్యం అత్యధికంగా ఉన్న ఏడు ప్రధాన ప్రాంతాలను పీసీబీ గుర్తించింది. ఇవన్నీప్రధానంగా ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండే కారిడార్లు కావడం గమనార్హం. ఖైరతాబాద్ కోటి.జీడిమెట్ల.బీహెచ్‌ఈఎల్ అమీర్‌పేట్నాం పల్లి చార్మినార్మెహదీపట్నం హైటెక్ సిటీ కూకట్‌పల్లిసికింద్రాబాద్ సైనిక్‌పురి ఎల్బీ నగర్ కోటి ఈ ప్రాంతాల్లో వాహన ఉద్గారాలను తగ్గించేందుకు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ధూళి నియంత్రణ చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు.



అజిత్ పవార్ స్థానంపై ఎన్‌సీపీ కసరత్తు

మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ గత బుధవారంనాడు విమాన ప్రమాదంలో మరణించడంతో ఆయన చేతిలోని పదవుల విషయమై నేషనల్ కాంగ్రెస్ పార్టీ నేతలు ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్‌ను ఆయన నివాసమైన 'వర్ష' బంగ్లాలో శుక్రవారంనాడు కలుసుకున్నారు. మహాయుతి కూటమి ప్రభుత్వంలోని ఎన్‌సీపీ కోటాలో భాగంగా అజిత్ చేతిలో కీలకమైన ఆర్థిక, రాష్ట్ర ఎక్సైజ్, క్రీడా శాఖలు కూడా ఉన్నాయి. ఆ పదవులను తమ పార్టీకే కేటాయించాలని కోరుతూ ఎన్‌సీపీ నేతలు సీఎంకు లాంఛనంగా ఒక విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు.సీఎంతో సమావేశానంతరం ప్రఫుల్ పటేల్ మాట్లాడుతూ, తాము మహాయుతి కూటమిలో భాగస్వాములుగా ఉన్నందున అజిత్ పవార్ నిర్వహించిన శాఖలు సాధ్యమైనంత త్వరగా భర్తీ కావాలని కోరుకుంటున్నామని చెప్పారు. ఏ నిర్ణయం తీసుకున్నప్పటికీ ప్రజల సెంటిమెంట్లను పరిగణనలోకి తీసుకుంటామని చెప్పారు. అజిత్ పవార్‌ను కోల్పోయిన దుఃఖంలో కుటుంబ సభ్యులు ఉన్నారని, వారు కోలుకోవడానికి కొంత సమయం పడుతుందని, పార్టీ భవిష్యత్ ప్రణాళికపై సునేత్ర పవార్, ఆయన కుటుంబ సభ్యులను త్వరలోనే సంప్రదిస్తామని తెలిపారు.అజిత్ పవార్ ఆకస్మిత మృతితో ఎన్‌సీపీలో పలు ప్రశ్నలు తలెత్తాయి. శరద్ పవార్ సారథ్యంలోని ఎన్‌సీపీ (ఎస్పీ)తో తిరిగి ఎన్‌సీపీ విలీనం అవుతుందనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. పార్టీ భవిష్యత్ నాయకత్వ పగ్గాలు ఎవరు చేపడతారనే దానిపై కూడా అనిశ్చితి ఉంది.



మోదీ సర్కార్‌పై ఖర్గే ఫైర్

ఎంజీనరేగా'ను చంపేశారు. ఇప్పుడు ఆర్‌టీఐ వంతు వచ్చిందా?' అంటూ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మోదీ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఆర్థిక సర్వే నివేదికలో ఆర్‌టీఐ చట్టాన్ని పునఃపరిశీలించాలని సూచించిన నేపథ్యంలో ఆయన ఎక్స్ వేదికగా ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఆర్‌టీఐ చట్టాన్ని బలహీనపరుస్తోందని ఖర్గే ఆరోపించారు. నిజాన్ని బయటపెట్టే వారికి భయాందోళనను కలిగించే పరిస్థితులను తీసుకొచ్చిందని విమర్శించారు. నిజాన్వేషకులను శిక్షించే విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని మండిపడ్డారు. 2014 నుంచి ఇప్పటి వరకు 100 మందికి పైగా ఆర్‌టీఐ కార్యకర్తలు హత్యకు గురయ్యారని ఆయన ఆరోపించారు. మరోవైపు, ఆర్థిక సర్వే నివేదికలో ఆర్‌టీఐ చట్టాన్ని 'రీఎగ్జామినేషన్' చేయాలని సూచించడంపై ఖర్గే తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలు, సర్వీస్ రికార్డులు, సిబ్బంది నివేదికలను ప్రజల పరిశీలన నుంచి తప్పించాలని ప్రభుత్వం యోచిస్తోందని ఆరోపించారు. అన్నింటి కంటే ముఖ్యంగా సమాచారాన్ని నిలిపివేయడానికి మంత్రులకు ప్రత్యేక అధికారం (వీటో) కల్పించే ప్రతిపాదనను ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. ఇది పారదర్శకతను దెబ్బతీస్తుందని అన్నారు.



సరిహద్దుల్లో పాక్ డ్రోన్లు..

జమ్మూకశ్మీర్‌లోని కేరన్ సెక్టార్ జోధా మకాన్‌బీరండోరి ప్రాంతంలోని నియంత్రణ రేఖ వెంబడి శుక్రవారం 15 డ్రోన్లు సంచరించినట్టు గుర్తించారు. ఆర్మీ బలగాలు వెంటనే స్పందించినట్టు అధికారులు తెలిపారు.ఎల్‌ఓసీ వెంబడి గగనతలంలో పాక్ డ్రోన్‌లు కనిపించడంతో ఇండియన్ ఆర్మీ 06 రాష్ట్రీయ రైఫిల్స్ సిబ్బంది వెంటనే వార్నింగ్ షాట్స్ పేల్చారు. దీంతో డ్రోన్‌లన్నీ వెనక్కి వెళ్లిపోయినట్టు చెప్పారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం కానీ, ఆస్తినష్టం కానీ జరగలేదని తెలిపారు. పరిస్థితి అదుపులోనే ఉందని, పాక్ డ్రోన్ల కదలికల నేపథ్యంలో హైఅలర్ట్ ప్రకటించి నిఘాను మరింతం తీవ్రం చేశామని అధికారులు వివరించారు.రక్షణ వర్గాల సమాచారం ప్రకారం, కేరన్ సెక్టార్‌లో గురువారం రాత్రి కొన్ని తక్కువ భూమి కక్ష (ఎల్ ఈఓ) ఉపగ్రహాలు కనిపించాయి. రొటీన్ క్రమంలో సాయుధ బలగాలు ఓవరాల్ ఎయిర్‌స్పేర్ నిఘా కొనసాగిస్తున్నాయి. కాగా, ఈనెల మొదట్లో పూంచ్, సాంబాలోని ఇండోపాక్ సరిహద్దు వెంబడి పాక్ డ్రోన్‌లు కనిపించారు. దీంతో భద్రతా బలగాలు వెంటనే స్పందించాయి. రామ్‌గఢ్ సెక్టార్‌లోని అంతర్జాతీయ సరిహద్దు వెంబడి కూడా ఒక డ్రోన్ కనపించిందని చెబుతున్నారు. దీంతో పాకిస్థాన్‌తో సరిహద్దు వెంబడి రక్షణ బలగాలు హైఅలర్ట్ కొనసాగిస్తున్నాయి.





తిలక్ వచ్చేస్తున్నాడు!

టీ20 ప్రపంచకప్2026కు టీమిండియాకు గుడ్ న్యూస్. గాయం కారణంగా న్యూజిలాండ్‌తో టీ20 సిరీస్‌కు దూరమైన స్టార్ బ్యాటర్, హైదరాబాదీ తిలక్ వర్మ.. ఇప్పుడు పూర్తి ఫిట్‌నెస్ సాధించినట్లు తెలుస్తోంది. అబ్డోమినల్ సర్జరీ తర్వాత తిలక్ బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో శిక్షణ పొందుతున్నాడు.అయితే శుక్రవారం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో జరిగే సిమ్యులేషన్ మ్యాచ్‌లో తిలక్ పాల్గొనున్నాడు. ఈ మ్యాచ్‌లో తిలక్ వర్మ తన ఫిట్‌నెస్‌ను నిరూపించుకుంటే బోర్డు నుంచి క్లియరెన్స్ లభిస్తుంది. ఒకవేళ బోర్డు నుంచి క్లియరెన్స్ లభిస్తే తిలక్.. ఫిబ్రవరి 3న భారత జట్టుతో కలిసే అవకాశముందని బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి.కాగా న్యూజిలాండ్‌తో జరుగుతున్న ఐదు టీ20 సిరీస్‌లో ఆఖరి రెండు మ్యాచ్‌లకు తిలక్ అందుబాటులో ఉంటాడని వార్తలు వచ్చాయి. కానీ పూర్తిగా కోలుకుండా అతడి ఆడించి రిస్క్ తీసుకోకూడదని బీసీసీఐ భావించింది. ఈ క్రమంలోనే తిలక్ స్థానంలో జట్టులోకి వచ్చిన శ్రేయస్ అయ్యర్‌ను ఆఖరి రెండు టీ20లకు కొనసాగించారు. తిలక్ తిరిగి రీఎంట్రీ ఇస్తే జట్టు మిడిల్ ఆర్డర్ మరింత బలోపేతం కానుంది.మరోవైపు వెన్ను నొప్పి కారణంగా దాదాపు ఏడాది కాలంగా ఆటకు దూరంగా ఉన్న ఢిల్లీ పేస్ సంచలనం మయాంక్ యాదవ్ కూడా పూర్తి ఫిట్‌నెస్ సాధించాడు. వరల్డ్ కప్ సన్నాహకాల్లో భాగంగా జరిగే వార్మప్ మ్యాచ్‌లో ఇండియా-ఎ తరఫున మయాంక్ బరిలోకి దిగనున్నాడు. అదేవిధంగా కుడి భుజం గాయం నుంచి కోలుకున్న అస్సాం ఆటగాడు రియాన్ పరాగ్ యోయో టెస్టు పాస్ అయ్యాడు.అతడు కూడా తిలక్‌తో కలిసి సిమ్యులేషన్ మ్యాచ్‌లో భాగం కానున్నాడు.



ముంబైపై గుజరాత్ తొలి విజయం

ప్లే ఆఫ్స్ బెర్తును నిర్ణయించే పోరులో గుజరాత్ జెయింట్స్ ఉత్కంఠ విజయంతో కల సాకారం చేసుకుంది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(82 నాటౌట్) విధ్వంసంతో కంగారెత్తిపోయిన గుజరాత్ సంచలన ప్రదర్శనతో ముంబైకి చెక్ పెట్టింది. బౌండరీల మోతతో గుజరాత్ బౌలర్లను వణికించిన హర్మన్‌ప్రీత్ ఆఖరి ఓవర్లో 26 పరుగులు అవసరమవ్వగా.. తొలి బంతికి సిక్సర్.. మూడో బంతిని ఆఫ్ సైడ్‌లో సిక్సర్‌గా మలిచింది. అయితే.. నాలుగో బంతికి సింగిల్ రావడంతో హర్మన్‌ప్రీత్ నాన్‌స్ట్రయిక్‌కు పరిమితవ్వగా.. డబ్ల్యూపీఎల్ చరిత్రలో ముంబైపై తొలి విజయం నమోదు చేసింది గుజరాత్. మహిళల ప్రీమియర్ లీగ్ చరిత్రలో గుజరాత్ జెయింట్స్ కొత్త అధ్యాయం లిఖించింది. చావోరేవో పోరులో ముంబై ఇండియన్స్‌కు షాకిచ్చి ఎలిమినేటర్‌కు దూసుకెళ్లింది. 168 పరుగుల ఛేదనలో ముంబైని అద్భుతంగా కట్టడి చేసిన గుజరాత్ 11 పరుగుల తేడాతో జయభేరి మోగించింది. ఈ లీగ్‌లో ముంబైని తొలిసారి ఓడించడమే కాకుండా నాకౌట్ దశకు అర్హత సాధించింది.భారీ ఛేదనలో ముంబైకి సోఫీ డెవినే ఆరంభంలోనే షాకిస్తూ ఓపెనర్ హేలీ మాథ్యూస్(6) బౌల్డ్ చేసింది. ఆ తర్వాత కష్వీ గౌతమ్ ఓవర్లో పెద్ద షాట్ ఆడాలనుకున్న సంజీవన్ సంజన(26)ను భారతి పెవిలియన్ పంపింది. ఆ తర్వాత నాట్ సీవర్ బ్రంట్ (2) సైతం బిగ్ షాట్ ఆడి బౌండరీ లైన్ వద్ద అనుష్క చేతికి చిక్కింది. దాంతో.. 82కే నాలుగు వికెట్లు కోల్పోయిన ముంబైని కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(82 నాటౌట్), అమేలియా కేర్(20) ఆదుకున్నారు. ప్రమాదకరంగా మారిన ఈ ద్వయాన్ని జార్జియా వరేహం విడదీసింది. 45 పరుగుల భాగస్వామ్యాన్ని విడదీసింది. రాజేశ్వరీ ఓవర్లో అమన్‌జోత్ కౌర్(13) స్టంపౌట్ కావడంతో గుజరాత్ ఊపిరిపీల్చుకుంది.కానీ, క్రీజులో హర్మన్‌ప్రీత్ ఉండడతో ముంబై ధీమాతో ఉంది. 19వ ఓవర్లో రెండు ఫోర్లతో రన్స్ రాబట్టింది కౌర్. చివరి ఓవర్లో విజయానికి 26 పరుగులు అవసరమవ్వగా.. తొలి బంతిని స్టాండ్స్‌లోకి పంపింది. రెండో బంతికి పరుగు తీయలేదు. మూడో బంతిని ఆఫ్‌సైడ్‌లో సిక్సర్‌గా మలిచింది. అయితే.. నాలుగో బంతికి సింగిల్ రావడంతో.. ఖేమ్నర్ ఔటయ్యింది. 11 పరుగుల తేడాతో గెలుపొందిన గుజరాత్ ఎలిమినేటర్‌కు క్వాలిఫై అయింది.తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్ జెయింట్స్ ప్రత్యర్థి ముంబై ఇండియన్స్‌కు భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది . పవర్ ప్లేలో ముంబై బౌలర్ల జోరుతో తడబడిన గుజరాత్‌ను కెప్టెన్ అష్లీ గార్డ్‌నర్(46), జార్జియా వరేహం(44 నాటౌట్)లు ఆదుకున్నారు. 71కే 3 వికెట్లు పడిన వేళ వీరిద్దరూ తమ విధ్వంసక ఆటతో చెలరేగారు. బౌండరీల మోతతో ముంబై బౌలర్లను బెంబేలిత్తించారు. దాంతో, గుజరాత్ నిర్ణీత ఓవర్లలో నాలుగు వికెట్లే కోల్పోయి 167 పరుగులు చేసింది.



క్వార్టర్స్‌లోనే నిష్క్రమించిన తరుణ్


భారత యువ షట్లర్ దేవిక షగ్ థాయ్‌లాండ్ మాస్టర్స్ సూపర్ 300 టోర్నమెంట్ లో సెమీస్‌కు ప్రవేశించింది. శుక్రవారం ఇక్కడ జరిగిన మహిళల సింగిల్స్ క్వార్టర్స్‌లో అన్‌సీడెడ్ దేవిక.. 2119, 2118తో లోకల్ ఫేవరేట్ ,ప్రపంచ 16వ ర్యాంకర్ సుపనిద కేట్‌థాంగ్‌కు షాకిచ్చింది. 40 నిమిషాల్లో ముగిసిన పోరులో 20 ఏండ్ల భారత అమ్మాయి.. పూర్తి నియంత్రణతో కూడిన ఆటతో లాస్ట్ 4కు చేరింది.మరో క్వార్టర్స్‌లో ఇషారాణి.. 2118, 1621, 1321తో మలేషియాకు చెందిన వాంగ్ లింగ్ చింగ్ చేతిలో ఓడిపోయింది. ఇక పురుషుల విభాగంలో భారత పతక ఆశలు మోసిన తరుణ్ మన్నెపల్లి.. 1121, 1721తో ఝు జువాన్ చెన్ (చైనా)కు తలవంచాడు.

సత్తా చాటిన కేఎల్ రాహుల్




టీమిండియా మోస్ట్ ప్రామిసింగ్ బ్యాటర్ కేఎల్ రాహుల్ దేశవాలీ క్రికెట్‌లోనూ సత్తా చాటుతున్నాడు. జాతీయ విధులకు దూరంగా ఉండటంతో రంజీ బాట బట్టిన ఈ కర్ణాటక వికెట్‌కీపర్ బ్యాటర్.. పంజాబ్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో బాధ్యతాయుతమైన అర్ధ సెంచరీతో (87 బంతుల్లో 59; 9 ఫోర్లు) మెరిశాడు. క్వార్టర్ ఫైనల్‌కు చేరాలంటే కర్ణాటక ఈ మ్యాచ్‌లో తప్పనిసరిగా గెలవాలి.కీలకమైన ఈ మ్యాచ్‌లో ఓపెనర్‌గా బరిలోకి దిగిన రాహుల్.. మరో ఓపెనర్ మయాంక్ అగర్వాల్‌తో కలిసి తొలి వికెట్‌కు 102 పరుగుల భాగస్వామ్యం నమోదు చేశాడు. రాహుల్, మయాంక్ రాణించినా, ఈ మ్యాచ్‌లో కర్ణాటక ఎదురీదుతోంది. రెండో రోజు టీ విరామం సమయానికి సగం వికెట్ల నష్టానికి 199 పరుగులు మాత్రమే చేయగలిగింది. పంజాబ్ తొలి ఇన్నింగ్స్ స్కోర్‌కు చేరుకోవాలంటే ఇంకా 110 పరుగులు చేయాల్సి ఉంది.శ్రేయస్ గోపాల్ (17), కృతిక్ కృష్ణ (20) కర్ణాటకను గట్టెక్కించే ప్రయత్నం చేస్తున్నారు. రాహుల్ ఔటయ్యాక కర్ణాటక స్వల్ప వ్యవధిలో మూడు వికెట్లు కోల్పోయింది. ఈ మ్యాచ్‌తో కెప్టెన్‌గా అరంగేట్రం చేసిన దేవదత్ పడిక్కల్, స్మరణ్ రవిచంద్రన్ తలో 9 పరుగులు మాత్రమే చేసి ఔటయ్యారు. వన్‌డౌన్‌లో వచ్చిన కేవీ అనీశ్ (32) క్రీజ్‌లో కుదురుకున్న సమయంలో ఔటయ్యాడు. హర్‌ప్రీత్ బ్రార్ 4 వికెట్లు తీసి కర్ణాటకను దారుణంగా దెబ్బకొట్టాడు. ఎమన్‌జోత్ సింగ్ చహల్ కీలకమైన మయాంక్ అగర్వాల్ వికెట్ తీశాడు.అంతకుముందు పంజాబ్ తొలి ఇన్నింగ్స్‌లో 309 పరుగులకు ఆలౌటైంది. ఓపెనర్ అభిజీత్ గార్గ్ (81), ఎమన్‌జోత్ సింగ్ చహల్ (83) అర్ధ సెంచరీలతో రాణించారు. కెప్టెన్ ఉదయ్ సహారన్ (44) ఓ మోస్తరుగా రాణించగా.. అన్మోల్ మల్హోత్రా (25), ఆయుశ్ గోయల్ (23), సుఖ్‌దీప్ బజ్వా (20) రెండంకెల స్కోర్లు చేశారు. కర్ణాటక బౌలర్లలో విద్యాధర్ పాటిల్ 4, శ్రేయస్ గోపాల్ 3, మొహిసిన్ ఖాన్ 2, ప్రసిద్ధ్ కృష్ణ ఓ వికెట్ తీశారు.

ఇండస్ట్రీని వదిలేయాలనుకున్నా..



క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా చేస్తూ హీరోగా ఎదిగారు నవీన్ పొలిశెట్టి . ఆయన కథానాయకుడిగా తెరకెక్కిన ఎంటర్‌టైనర్ 'అనగనగా ఒక రాజు' సంక్రాంతికి విడుదలైన సంగతి తెలిసిందే. సక్సెస్ ఈవెంట్‌ను శుక్రవారం) నిర్వహించారు. ఈ వేడుకలో నవీన్ తన కెరీర్ ప్రారంభ రోజులను గుర్తుచేసుకున్నారు. నవీన్ మాట్లాడుతూ.. ''అటు ఏడు తరాలు.. ఇటు ఏడు తరాలు గుర్తుండిపోయే సంక్రాంతి ఇది. చాలా సినిమాలు పండగకు రావడంతో 'అనగనగా ఒక రాజు' కనపడుతుందా? అని చాలామంది సందేహించారు. పోటీ ఉన్నా విడుదలై, విజయం అందుకుంది. ఇదంతా మన ప్రేక్షకుల ఆశీర్వాదమే. మీరు (ఆడియన్స్) లేకపోతే నేను లేను. నేను ఏ సినిమా కథ వింటున్నా.. నిర్మాత, డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లు, ప్రేక్షకుల గురించి ఆలోచిస్తా. వాళ్లు నా వల్ల నష్టపోకూడదని కోరుకుంటా. ఏడాదికి రెండు/మూడు సినిమాలు చేయడం పెద్ద విషయమేమీ కాదు. కానీ, అవి అందరికీ కనెక్ట్ అయ్యేలా చేయడమే నా బాధ్యత. ముంబయిలో ఆడిషన్స్ కోసం తిరుగుతున్న సమయంలో ఇండస్ట్రీని వదిలేయాలనుకున్నా. హీరో కావడం చాలా కష్టం. ఆ ప్రయాణం చేస్తే నేగానీ దాని గురించి అర్థం కాదు. అదే కాదు.. 'యూట్యూబర్ నుంచి హీరో అయిన వారు ఎవరున్నారు?' అంటూ నన్ను నిరుత్సాహపరిచారు. కట్‌చేస్తే, తెలుగు ప్రేక్షకులు నాకు వరుసగా నాలుగు విజయాలు అందించారు'' అంటూ వారికి థాంక్స్ చెప్పారు.

విజయ్‌కు మెమొరబుల్ ఇయర్ ?



టాలీవుడ్ టాలెంటెడ్ హీరో విజయ్ దేవరకొండ ప్రస్తుతం చెప్పుకోదగ్గ ఫామ్ లో లేరు. అయినప్పటికీ తెలుగు చిత్ర పరిశ్రమలో తన డిమాండ్ ఏ మాత్రం తగ్గలేదు. కెరీర్ స్టార్టింగ్ లో చిన్న చిన్న క్యారెక్టర్లు చేసిన విజయ్ ఇప్పుడు పాన్ ఇండియా హీరోగా మారారు. పెళ్లి చూపులు మూవీతో మంచి హిట్ ను అందుకున్న విజయ్, ఆ తర్వాత అర్జున్ రెడ్డితో తిరుగులేని సక్సెస్‌ను ఖాతాలో వేసుకున్నారు.ఫలితంతో సంబంధం లేకుండా.. ఆ తర్వాత నుంచి విజయ్ హిట్టూ, ఫ్లాపులతో సంబంధం లేకుండా వరుస పెట్టి సినిమాలు చేసుకుంటూ వెళ్తున్నారు. అయితే విజయ్ సినిమాలైతే చేస్తున్నారు కానీ తాను అనుకుంటున్న ఫలితాల్ని మాత్రం ఆ సినిమాలతో అందుకోలేకపోతున్నారు. అందం, టాలెంట్, కష్టపడే తత్వం అన్నీ ఉన్నప్పటికీ విజయ్ కు సరైన సక్సెస్ దక్కడం లేదు. ఎప్పటికప్పుడు కష్టపడి సినిమాలు చేయడం, ఈ సినిమాతో అయినా సక్సెస్ అవుతామని ఆశ పడటం, రిలీజ్ తర్వాత ఆ ఆశ నిరాశగా మారడం.. గత కొన్ని సినిమాలుగా విజయ్ కు ఇదే జరుగుతూ వస్తుంది. విజయ్ నుంచి ఆఖరిగా వచ్చిన కింగ్‌డమ్ సినిమా వర్కవుట్ అయుంటే మాత్రం అతని స్థాయి అమాంతం ఎక్కడికో వెళ్లిపోయేది. కానీ ఆ సినిమా కూడా అతనికి నిరాశనే మిగిల్చింది. అయినప్పటికీ విజయ్ డల్ అయిపోలేదు. వరుస సినిమాలను లైన్ లో పెట్టి వాటితో బిజీగా ఉన్నారు. 2026లో విజయ్ నుంచి రెండు ప్రిస్టీజియస్ ప్రాజెక్టులు ఈ ఇయర్ విజయ్ నుంచి రెండు ప్రామిసింగ్ ప్రాజెక్టులు రాబోతున్నాయి. అవే రౌడీ జనార్థన, రణబాలి సినిమాలు. ఈ రెండు సినిమాలూ ఇప్పటికే ఆడియన్స్ లో మంచి అంచనాలను పెంచాయి. పైగా ఈ రెండు సినిమాలూ పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్నాయి. రెండింటిలో ఏ ఒక్క సినిమా హిట్ అయినా విజయ్ దేవరకొండ కెరీర్ గ్రాఫ్ పెరగడం ఖాయం. వీటిలో రౌడీ జనార్ధన సినిమాకు రవికిరణ్ కోలా దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే ఈ టీజర్ పాన్ ఇండియా స్థాయిలో ఆడియన్స్ ను ఎట్రాక్ట్ చేసింది. భిన్నమైన కథతో తెరకెక్కుతున్న రౌడీ జనార్ధన కచ్చితంగా బ్లాక్ బస్టర్ అవుతుందని మేకర్స్ చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నారు. ఇక రణబాలి సినిమాను ట్యాక్సీవాలా ఫేమ్ రాహుల్ సాంకృత్యన్ దర్శకత్వం వహిస్తుండగా,రీసెంట్ గా రిలీజైన టీజర్ కు ఆడియన్స్ నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. చూస్తుంటే 2026 విజయ్ కు మోస్ట్ మెమొరబుల్ ఇయర్ గా మారేలా అనిపిస్తుంది.

కృతికి ఈసారైనా కలిసొస్తుందా?




కృతి శెట్టి. తెలుగు ఆడియన్స్ కు ఈ పేరు తెలియని వారుండరు. ఉప్పెన సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన కృతి శెట్టి మొదటి సినిమాతోనే బ్లాక్ బస్టర్ ను అందుకున్నారు. ఉప్పెన హిట్ తో కృతికి మంచి క్రేజ్ ఏర్పడింది. ఆ క్రేజ్ తోనే అమ్మడికి మంచి అవకాశాలు కూడా వచ్చాయి. ఉప్పెన తర్వాత శ్యామ్ సింగరాయ్, బంగార్రాజు సినిమాలు మంచి ఫలితాల్నే ఇచ్చాయి.కానీ ఆ తర్వాత కృతి చేసిన సినిమాలన్నీ వరుసగా నిరాశ పరుస్తూ వచ్చాయి. మాచర్ల నియోజకవర్గం, ఆ అమ్మాయి గురించి మీకు చెప్పాలి, ది వారియర్, కస్టడీ, మనమే ఇలా ఆమె చేసిన సినిమాలన్నీ ఒకదాన్ని మించి ఒకటి ఫ్లాపులుగా నిలవడంతో క్రమంగా కృతికి తెలుగులో అవకాశాలు కూడా తగ్గుముఖం పట్టాయి. శర్వానంద్ తో చేసిన మనమే సినిమానే కృతి తెలుగులో చేసిన ఆఖరి సినిమా.తెలుగులో అవకాశాలు తగ్గడంతో కృతి వేరే భాషలపై ఫోకస్ చేసింది. అందులో భాగంగానే తమిళంలో ఓ రెండు సినిమాలకు సైన్ చేసింది. అనుకున్నట్టే తమిళంలో కృతికి మంచి అవకాశాలే వచ్చాయి. కార్తీ హీరోగా వా వాతియార్ చేయగా, ఎన్నో వాయిదాల తర్వాత రీసెంట్ గా పొంగల్ కు ఆ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చి మిక్స్డ్ రెస్పాన్స్ ను తెచ్చుకుంది. లవ్ ఇన్సూరెన్స్ కంపెనీలో హీరోయిన్ గా ఛాన్స్ వా వాతియార్ కాకుండా కృతి చేతిలో లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ అనే సినిమా కూడా ఉంది. కోలీవుడ్ యూత్ స్టార్ ప్రదీప్ రంగనాథ్ హీరోగా విఘ్నేష్ శివన్ దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతుంది. ప్రదీప్ సినిమాలకు యూత్ లో మంచి ఫాలోయింగ్ ఉంది. పైగా అతను చేసే సినిమాల్లో నటించే హీరోయిన్లకు కూడా మంచి క్రేజ్ ఏర్పడుతుంది. లవ్ టుడేతో ఇవానా మంచి క్రేజ్ అందుకోగా, డ్రాగన్ తర్వాత కయదు లోహర్ కు కూడా మంచి ఫాలోయింగ్ ఏర్పడింది.ఇప్పుడు లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ తర్వాత తనకు కూడా అదే తరహా ఫాలోయింగ్, క్రేజ్ వస్తాయని కృతి ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. వాస్తవానికి ఈ మూవీ ఎప్పుడో రిలీజవాల్సింది కానీ కొన్ని కారణాల వల్ల పలుమార్లు వాయిదా పడిన ఈ సినిమా ఇప్పుడు రిలీజ్ కు రెడీ అవుతుంది. లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు రానున్నట్టు తెలుస్తోంది. కృతి ఇప్పుడు తన ఆశలన్నింటినీ ఈ మూవీపైనే పెట్టుకున్నారు. కృతి తమిళ డెబ్యూ సినిమా వా వాతియార్ బాక్సాఫీస్ వద్ద ఫెయిలైన నేపథ్యంలో ఈ సినిమా అయినా అమ్మడి ఆశను నెరవేరుస్తుందా లేదా అనేది చూడాలి.



ఓటీటీలోకి రాజాసాబ్

ప్రభాస్ కు కేవలం టాలీవుడ్ లోనే కాదు, పాన్ ఇండియా స్థాయిలో అతనికి విపరీతమైన క్రేజ్ ఉంది. బాహుబలి ఫ్రాంచైజ్ సినిమాల తర్వాత డార్లింగ్ ఫేమ్ బాగా పెరిగిపోయింది. బాహుబలి సిరీస్ సినిమాల తర్వాత నుంచి ప్రభాస్ చేసిన జానర్ లో సినిమాలు చేయకుండా ఆడియన్స్ ను అలరిస్తూ వస్తున్నారు. అన్ని రకాల కథలను చేసుకుంటూ కెరీర్లో దూసుకెళ్తూ దేశవ్యాప్తంగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు.ఇప్పటికే ఎన్నో ప్రయోగాలు చేసిన ప్రభాస్, అందులో భాగంగానే రీసెంట్ గా మారుతి దర్శకత్వంలో ది రాజాసాబ్ అనే సినిమా చేశారు. సంక్రాంతి కానుకగా రాజా సాబ్ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. జనవరి 9న రిలీజైన ఈ మూవీకి ఆడియన్స్ నుంచి మిక్స్డ్ రెస్పాన్స్ వచ్చింది. సినిమాలో ప్రభాస్ ను వింటేజ్ లుక్ లో చూపించారని మారుతిని ప్రశంసించినప్పటికీ, కథ, స్క్రీన్ ప్లే విషయంలో అతను చాలానే విమర్శలు ఎదుర్కొన్నారు.రాజా సాబ్ లో మారుతి మార్క్ కామెడీ మిస్ అయిందని కొందరు, సినిమా కథకు కనెక్ట్ కాలేదని మరికొందరు, హారర్ థ్రిల్లర్ గా తెరకెక్కిన ఈ సినిమాలో హారర్ ఎలిమెంట్స్ ఆశించిన విధంగా లేవని ఇంకొందరు విమర్శించారు. అయినప్పటికీ ప్రభాస్ క్రేజ్, సంక్రాంతి సెలవుల వల్ల ది రాజా సాబ్ బాక్సాఫీస్ వద్ద డీసెంట్ గానే కలెక్ట్ చేసింది.ది రాజా సాబ్ మూవీ ఓ వర్గం ఆడియన్స్ ను అలరించినప్పటికీ, సోషల్ మీడియాలో మాత్రం ఈ మూవీపై బాగా నెగిటివిటీ నెలకొంది. ఇదిలా ఉంటే ది రాజా సాబ్ ఇప్పటికే థియేటర్ రన్ ను ముగించుకుంది. దీంతో ఈ మూవీ ఎప్పుడెప్పుడు ఓటీటీలోకి వస్తుందా అని ఎదురుచూసే వారి కోసం ప్రముఖ ఓటీటీ సంస్థ జియో హాట్‌స్టార్ ఆ అప్డేట్ ను ఇచ్చేసింది. ఫిబ్రవరి 6 నుంచి ఓటీటీలోకి రాజా సాబ్ రాజా సాబ్ మూవీ ఫిబ్రవరి 6 నుంచి జియో హాట్‌స్టార్ లో స్ట్రీమింగ్ కు రానున్నట్టు అఫీషియల్ గా వెల్లడించింది. సినిమా రిలీజైన నెల రోజుల్లోపే ఓ స్టార్ హీరో సినిమా, అది కూడా ప్రభాస్ సినిమా ఓటీటీలోకి రావడం విశేషమనే చెప్పాలి. తెలుగుతో పాటూ తమిళ, హిందీ భాషల్లో కూడా రాజాసాబ్ ఓటీటీలో అందుబాటులోకి రానుంది. రీసెంట్ గా కొన్ని సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఫ్లాపైనా ఓటీటీలోకి వచ్చాక మంచి వ్యూస్ తో పాజిటివ్ రెస్పాన్స్ ను అందుకుంటున్న నేపథ్యంలో రాజా సాబ్ కూడా ఆ లిస్ట్ లోకి చేరుతుందేమో అని ప్రభాస్ ఫ్యాన్స్ ఆశగా ఉన్నారు. సంజయ్ దత్ విలన్ గా నటించిన ఈ సినిమాలో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ హీరోయిన్లుగా నటించగా, తమన్ సంగీతం అందించారు.

డైలమాలో 'కాంత' బ్యూటీ..



'మిస్టర్ బచ్చన్' చిత్రంతో టాలీవుడ్ ప్రేక్షకులకు చేరువైన భాగ్యశ్రీ బోర్సే అతి తక్కువ సమయంలోనే తన గ్లామర్ మరియు నటనతో ఇండస్ట్రీలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. కేవలం అందానికే పరిమితం కాకుండా 'ఆంధ్ర కింగ్ తాలుకా', 'కాంత', 'కింగ్డమ్' వంటి చిత్రాల్లో వైవిధ్యమైన పాత్రలు పోషించి నటిగా మంచి మార్కులు కొట్టేసింది. బాలీవుడ్‌లో 'యారియాన్ 2'తో అరంగేట్రం చేసి 'చందు ఛాంపియన్' వంటి భారీ చిత్రాల్లో భాగమైన ఈమె, ప్రస్తుతం అక్కినేని అఖిల్ సరసన 'లెనిన్' చిత్రంలో నటిస్తూ బిజీగా ఉంది.ముఖ్యంగా 'కాంత' సినిమా ఫలితం ఎలా ఉన్నా, అందులో ఆమె నటనకు వచ్చిన ప్రశంసలు భాగ్యశ్రీకి కొండంత బలాన్నిచ్చాయి. తన పర్ఫార్మెన్స్‌కు లభించిన పాజిటివ్ రెస్పాన్స్ గురించి స్పందిస్తూ.. "ఒక కొత్త నటిగా ఇంత త్వరగా నా ప్రతిభను నిరూపించుకోవడానికి ఇంతటి గొప్ప వేదిక దక్కడం నా అదృష్టం. ఈ గుర్తింపు నా కలల వైపు మరింత కష్టపడి పనిచేసేలా నన్ను ప్రేరేపిస్తోంది. నిజం చెప్పాలంటే నా ప్రయాణం ఇప్పుడే మొదలైందనిపిస్తోంది" అని ఆమె తన సంతోషాన్ని పంచుకుంది.ఇక అక్కినేని అఖిల్ సరసన పూర్తి రూరల్ డ్రామాగా తెరకెక్కుతున్న 'లెనిన్' సినిమాపై ఆమె బోలెడన్ని ఆశలు పెట్టుకుంది. ఈ సినిమా తన కెరీర్‌కు బూస్ట్ ఇవ్వాలని ఆమె కోరుకుంటోంది.

Printed, Published and Owned by MOHAMMED AZIZ UR RAHAMAN, Printed at KRK PRINTERS, H.No. 2-3-703/7, Thirumalanagar Colony, Amberpet, Hyderabad, Telangana - 500013.
Published at h.no. 8-1-284/OU/521/7/9, OU Colony, Tolichowki, Golconda, Hyderabad, Telangana - 500008. Editor: FAZUL RAHAMAN MOHAMMED. 040-4390 2732, email: editor@prathipaksham.in, RNI No. APTEL/2007/19200